PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 277 | విజయవాడ, బుధవారం 10 మే 2023 | 8 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Wednesday 10 May 2023 | Rs

ఏడుకొండల భద్రత గాలికి

- అడుగడుగునా నిర్వహణ లోపం
- టిటిడిలో పని చేయని నిఘా నేత్రాలు

లోపలి పేజీలో..



అమెరికాలో వాషింగ్టన్‌లోని రష్యా దౌత్య కార్యాలయం వద్ద విక్టరీ డే కార్యక్రమం

రక్తపాతం, కుట్రలు ఆధిపత్యవాదుల పనే!

- రెడ్ స్క్వేర్‌లో విక్టరీ డే పరేడ్‌లో పుతిన్

7

అమిత్ షా వ్యాఖ్యలపై

సుప్రీం ఆగ్రహం

ముస్లిం కోటా అంశంపై రాజకీయాలేంటంటూ నిలదీత



ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కర్ణాటకలో ముస్లిం రిజర్వేషన్లపై వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై సుప్రీంకోర్టు మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ అంశంపై విచారణ జరుగుతున్న సమయంలో దీనిని రాజకీయం చేయడం తగదని హితవు పలికింది. గౌరవ, మర్యాదలను పాటించాలని స్పష్టం చేసింది. ముస్లింలకు కల్పిస్తున్న నాలుగు శాతం రిజర్వేషన్లను రద్దు చేసి, లింగాయత్, వొక్కళిగ సామాజిక వర్గాలకు చెరొక రెండు శాతం చొప్పున కేటాయిస్తూ కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న సంగతి తెలిసిందే. తదుపరి విచారణ జూలై 25న జరుగుతుంది. ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో ప్రవేశాల్లో ముస్లింలకు కల్పిస్తున్న నాలుగు శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తూ, లింగాయత్, వొక్కళిగ సామాజిక తరగతులకు చెరొక రెండు శాతం చొప్పున కేటాయిస్తూ కర్ణాటక ప్రభుత్వం మార్చిలో నిర్ణయం తీసుకుంది. కర్ణాటక ప్రభుత్వ చర్యను ఎల్ గులాం రసూల్ తదితరులు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్లపై విచారణ ప్రారంభించిన సుప్రీంకోర్టు ప్రభుత్వ నిర్ణయం అమలును తాత్కాలికంగా నిలిపేసింది. ఈ పిటిషన్లపై జస్టిస్ కెఎం జోసఫ్, జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లా ధర్మాసనం విచారణ జరుపుతోంది.

పిటిషనర్ల తరపున సీనియర్ అడ్వకేట్ దుష్యంత్ దవే వాదనలు వినిపిస్తూ, ముస్లిం రిజర్వేషన్ల అంశం కోర్టు విచారణలో ఉండగా, ఈ రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమంటూ కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పేర్కొనడాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.. దీనిపై న్యాయమూర్తులు స్పందిస్తూ, ఈ అంశం కోర్టు విచారణలో ఉందని, అందువల్ల రాజకీయ ప్రకటనలను అనుమతించేది లేదని అన్నారు. కర్ణాటక ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ, మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారో, లేదో తనకు తెలియదన్నారు. అయితే ఎన్నికల ప్రణాళికలో అటువంటి హామీ ఇవ్వవచ్చునని అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ, దీనిపై బహిరంగ ప్రకటనలు చేయరాదని, తమకు రాజకీయాలతో సంబంధం లేదని పేర్కొంది. అమిత్ షా వ్యాఖ్యలను ఆధారాలతో సహా కోర్టు ముందు ఉంచుతానని సీనియర్ అడ్వకేట్ దవే చెప్పారు. ముస్లింల రిజర్వేషన్ల రద్దుపై తదుపరి చర్యలు తీసుకోబోమని కర్ణాటక ప్రభుత్వ తరపున సొలిసిటర్ జనరల్ చెప్పిన విషయాన్ని కోర్టు పరిగణనలోకి తీసుకుంది. ముస్లింలు సాంఘికంగా, విద్యాపరంగా వెనుకబడిన స్థితిలో ఉన్నట్లు ఓ కేసులో సుప్రీంకోర్టు అంగీకరించిందని పిటిషనర్లు ధర్మాసనానికి గుర్తు చేశారు. ఆర్థిక బలహీన వర్గాల కేటగిరీ కింద ముస్లింలను కలపడం అన్యాయమన్నారు.



'జగనన్నకు చెబుదాం' టోల్ ఫ్రీ నెంబరును ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

మెరుగైన సేవలు అందిస్తాం

సంతృప్త స్థాయిలో సమస్యల పరిష్కారానికే 'జగనన్నకు చెబుదాం'

ప్రారంభించిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో


రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. అందులో భాగంగానే సంతృప్త స్థాయిలో సమస్యల పరిష్కారానికి 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని సిఎం మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో తన 3,648 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్రలో ప్రజలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలను ప్రత్యక్షంగా చూశానని తెలిపారు. వీటి పరిష్కారానికి ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో స్పందన కార్యక్రమాన్ని చేపట్టిందని చెప్పారు. ప్రజలకు ఎలాంటి సమస్య వుండరాదనే ఎంతో కాలంగా పరిష్కారం కాని ప్రభుత్వ పరమైన, వ్యక్తిగత సమస్యలను పరిష్కరించడం కోసమే జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఎంత తక్కువ సమస్యలు వస్తే ప్రభుత్వం అంత సమర్థవంతంగా పనిచేస్తున్నట్లు లెక్క అని, ఆ మేరకు అధికారులు ప్రజల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేయాలని చెప్పారు.

'జగనన్నకు చెబుదాం'లో భాగంగా 1902 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేస్తే.. ఫిర్యాదు నమోదు చేసుకుని ఆ సమస్యకు పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కార్యాలయమే నేరుగా పర్యవేక్షిస్తుందని వెల్లడించారు. మారుమూల గ్రామాల నుంచి జిల్లా, సచివాలయం, సిఎంఒ వరకు అన్ని స్థాయిల్లో అధికారులను భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. అర్హత వుండి సంక్షేమ పథకాలు రాని పరిస్థితులు వుంటే వెంటనే 1902 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయొచ్చని అన్నారు. పరిపాలనలో వివక్ష, లంచాలకు చోటులేని వ్యవస్థను తీసుకొచ్చేలా విప్లవాత్మక అడుగులు వేస్తూ వస్తున్నామని అన్నారు. అందులో భాగంగానే స్పందన కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. దీని ద్వారా గ్రామ సచివాలయం నుంచి కలెక్టర్ల వరకూ.. వచ్చే సమస్యలను తీర్చేలా ఇప్పటికే ఏర్పాట్లు చేశామన్నారు. స్పందనకు ఇంకా మెరుగులు దిద్దుతూ 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. ప్రజలకు సేవలు మరింత మెరుగ్గా అందుబాటులోకి రావాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మండల, జిల్లా, సచివాలయం, సిఎంఒ కార్యాలయాల్లో ఈ ప్రాజెక్టు పర్యవేక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ 'జగనన్నకు చెబుదాం'ను సిఎంఒ, సిఎస్, డిజిపి ముగ్గురూ సమన్వయం చేసుకుని ప్రజా సమస్యలకు పరిష్కారం చూపుతారని అన్నారు. ఈ కార్యక్రమం మానిటరింగ్ కోసం జిల్లాలకు సీనియర్ అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించినట్లు తెలిపారు. వీరు క్రమం తప్పకుండా జిల్లాలకు వచ్చి కలెక్టర్లతో మమేకమై కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేలా చూస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి, డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి, వీడియో కాన్ఫరెన్సులో జిల్లాల నుంచి కలెక్టర్లు, ఎస్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటకలో నేడు పోలింగ్

- 224 స్థానాల్లో 2,615 మంది పోటీ
- ఉదయం 7 గంటల నుంచి 6 గంటల వరకూ ఓటింగ్

బెంగళూరు : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ బుధవారం జరగనుంది. మొత్తం 224 నియోజ కవర్గాల్లో 5,31,33,054 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ జరిగే ఓటింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 58,545 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్, జెడి(ఎస్) ప్రధాన పార్టీలుగా పోటీ చేస్తున్నాయి. సిపిఎం నాలుగు స్థానాల్లో బరిలో ఉంది. మొత్తంగా 2,615 మంది అభ్యర్థులు ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఓటర్లల్లో 2,67,28,053 మంది పురుషులు కాగా, 2,64,00,074 మంది మహిళలు, 4,927 మంది ఇతరులు.



2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 72.44 శాతం ఓటింగ్ నమోదయింది. రాజధాని బెంగళూరులో కేవలం 55 శాతం మాత్రమే నమోదయింది. దీంతో ఈసారి ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడానికి అధికారులు కృషి చేస్తున్నారు. ఓటర్లను ఆకర్షించడానికి బృహత్ బెంగళూరు మహనగర పాలిక (బిబిఎంపి)లో 264 థీమ్ బేస్డ్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. ఆరోగ్యం, యువజన, సాంస్కృతికం, పింక్, ట్రాన్స్‌జెండర్, చిరుధాన్యాలు, గో గ్రీన్, వికలాంగులు, పర్యావరణం, శాస్త్ర-సాంకేతికత, క్రీడలు, సైన్యం వంటి థీమ్స్‌తో వీటిని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొనాలని రాష్ట్ర చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. దేశంలో తొలిసారిగానే ఈ ఎన్నికల్లో ప్రవేశపెట్టిన 'ఓట్ ఫ్రమ్ హోం' అనే ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది.

సహకార ఎన్నికలు ఎప్పుడు?

- పదేళ్లయినా దాటవేతే • ప్యాక్స్ ప్రైవేటీకరణ తర్వాతేనా? • జిల్లాల వర్గీకరణా సమస్యే

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి



రాష్ట్రంలో సహకార ఎన్నికలు నిర్వహించి పదేళ్లు దాటింది. ప్రతి ఐదేళ్లకోసారి ఎన్నికలు జరగాల్సి ఉండగా గత టిడిపి, ప్రస్తుత వైసిపి ప్రభుత్వాలు కోఆపరేటివ్ ఎలక్షన్లను దాట వేశాయి. ఎన్నికల్లేకుండా అనధికారిక వ్యక్తులతో కమిటీలను నియమించి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాయి. అధికార పార్టీలలోని రాజకీయ నిరుద్యోగులకు సహకార సంస్థలను అడ్డాలుగా మార్చేయడం ఒక ఎత్తు కాగా, చట్టాల్లో, బైలాస్‌లో తమకు అనుకూల మార్పులు, సవరణలకు ఈ కమిటీలను వాడుకుంటున్నాయి. ఈ వ్యవహారం సహకార స్ఫూర్తికి విరుద్ధమని సహకార ఉద్యమ కారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి రాష్ట్రంలోనే...

సహకార ఎన్నికలు చివరిసారిగా ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో 2013 జనవరిలో జరిగాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నికలు లేవు. రాష్ట్ర విభజన తర్వాత 2018 జనవరితో సంస్థల పాలకవర్గాలకు గడువు ముగిసింది. అప్పటి టిడిపి సర్కారు ఉనికిలో ఉన్న పాలక బోర్డులను ఆర్నెల్ల చొప్పున రెండు సార్లు గడువు పొడిగించింది. వైసిపి సర్కారు వచ్చాక ముగ్గురు చొప్పున అనధికారిక వ్యక్తులతో కమిటీలు వేసి, వారిలో ఒకరిని ఛైర్మన్‌గా నియమిస్తోంది. ఆ విధంగా నాలుగేళ్లుగా కమిటీలు వేస్తోంది. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (ప్యాక్స్) ఎన్నికలతో డిసిసిబిలు, ఆప్కాబ్‌తో సంబంధం ఉంటుంది. డిసిఎంఎస్‌లు, మార్క్‌ఫెడ్ పాలక వర్గాలు ఏర్పడాల్సింది ప్యాక్స్‌లతోనే. ఎంసిలలోనూ వాటి పాత్ర ఉంటుంది. రైతుల అజమాయిషీలో నడిచే ఇంత ముఖ్యమైన సొసైటీలకు క్రమం తప్పకుండా ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఎన్నికలు నిర్వహించకపోవడంతో సహకార వ్యవస్థ నిర్వీర్యానికి ప్రభుత్వమే కారణమవుతోంది.

ఈ టర్మ్‌లో లేనట్లేనా?

ప్యాక్స్ ప్రక్షాళన పూర్తయ్యాకనే ఎన్నికలు పెడతామని తొలుత ప్రభుత్వం చెప్పింది. ప్యాక్స్‌లో 50 శాతం ప్రైవేటు పెట్టుబడులకు ఆహ్వానించింది. ప్రొఫెషనల్స్‌కు ఓటింగ్ హక్కు, పదవులు ఇచ్చేందుకు నిబంధనలు మార్చింది. ఆర్‌బికెలను ప్యాక్స్‌లో కలిపింది. సిబ్బందికి వేతన పాలసీ అంటోంది. ప్రభుత్వ విధానంపై ఉద్యోగులు ఉద్యమిస్తున్నారు. ఇదిలా ఉండగా జిల్లాల విభజన సహకార ఎన్నికలకు ప్రతిబంధకంగా మారింది. డిసిసిబిలు, డిసిఎంఎస్‌ల పరిధులు మారాయి. ఇప్పటి వరకు కొత్త జిల్లాలకు డిసిసిబిల అంశం ఆర్‌బిఐ వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ సమస్యలను చూపించి సహకార ఎన్నికలు ఈ టర్మ్‌లో నిర్వహించడం సాధ్యం కాదన్నది ప్రభుత్వ ఆలోచనగా కనిపిస్తోంది. కాగా రాష్ట్రంలో 2,046 ప్యాక్స్ ఉన్నాయి. వాటిలో 46 లక్షల మంది ఓటర్లు, 25 లక్షల మంది వరకు వివిధ రకాల సర్వీసులు పొందేవారు ఉన్నారు. కేంద్రం ప్యాక్స్‌ను కామన్ సర్వీస్ సెంటర్లుగా మారుస్తామని ప్రైవేటుకు ద్వారాలు తెరిచింది. రాష్ట్ర ప్రభుత్వం అందుకు వంత పాడుతోంది. మల్టీపర్పస్ ఫెసిలిటేషన్ సెంటర్లంటోంది.



నేడు 28 మండలాల్లో వడగాడ్పులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం 28 మండలాల్లో వడగాడ్పులకు అవకాశమున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. వేడిగాలులు వీచే మండలాల్లో అడ్డతీగల, గంగవరం 2, రాజవొమ్మంగి, గోలుగొండ, మరకవారపాలెం, నర్సీపట్నం, నాతవరం, రోలుగుంట, గోకవరం, కోరుకొండ, మంగళగిరి, తాడేపల్లి, తాడికొండ, తుళ్లూరు, గండేపల్లి, జగ్గంపేట, కిర్లంపూడి, కోటనందూరు, పెద్దాపురం, పత్తిపాడు-1, రౌతులపూడి, శంకవరం, ఏలేశ్వరం, ఇబ్రహీంపట్నం 2, అమరావతి, భీమిలి ఉన్నాయి. వీటిలో అడ్డతీగల మండలంలో 43.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశమున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. కోరుకొండ 43.3 డిగ్రీలు, గోలుగొండ 42, అమరావతి 40, పెద్దాపురం 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశమున్నట్లు తెలిపింది. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా పలు మండలాల్లో సరాసరి 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నయోదయ్యాయి.

రాజధానిలో పేదల ఇళ్లస్థలాలకు

మరో 268 ఎకరాలు

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని గ్రామాల్లో గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన పేదల ఇళ్ల స్థలాల కోసం మరో 268 ఎకరాలు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. మాస్టర్ ప్లాన్‌లోని ఎస్-3 జోన్‌లో పరిధిలోని బోరుపాలెం, పిచ్చుకల పాలెం, అనంతరం, నెక్కలు గ్రామాలలో పేదలకు ఇళ్ల స్థలాల నిమిత్తం ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లా కలెక్టర్ల విజ్ఞప్తి మేరకు ఈ భూమిని కేటాయించారు. ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన 6,055మంది లబ్ధిదారులకు 168 ఎకరాలు, గుంటూరు జిల్లాకు చెందిన 3417 మంది లబ్ధిదారులకు 100 ఎకరాల భూమి అవసరమని ప్రతిపాదించారు. ఇప్పటి వరకు గృహవసరాల కోసం రిజర్వు చేసిన భూమిని కాకుండా టెక్నాలజీ సిటీకి కేటాయించిన గ్రామాల్లోని భూములు ప్రభుత్వం ఇళ్ల స్థలాలకు కేటాయించారని రాజధాని రైతులు అభ్యంతరం వ్యక్తం చేసిన నేపథ్యంలో ఈ ప్రాంతానికి చెందిన 268 ఎకరాల భూమిని తీసుకోవడం విశేషం. ఎన్‌టిఆర్ జిల్లాలో మొత్తం 26,637 మందికి, గుంటూరు జిల్లాలో 23,235 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. మొదటి దశలో ఆర్-5 జోన్‌లో 40 వేల మందికి అవకాశం ఇచ్చారు.రెండో దశలో ఎస్-3 జోన్‌లో మరో 9472 మందికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు.

ఉద్యోగులను భయపెట్టేందుకే డేటా సేకరణ

- ఎపి జెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

2


6 సభలు.. రూ.151 కోట్లు

- అధికారిక కార్యక్రమాలలో బిజెపికి ప్రధాని పరోక్ష ప్రచారం
- ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలే టార్గెట్

లోపలి పేజీలో..

లక్ష్యం చేరని 'ఉజ్వల'

- చుక్కల్లో సిలిండర్ ధర....తగ్గిన సబ్సిడీ
- ఇప్పటికీ కొందరికి కట్టెలు, పిడకలే ఆధారం
- అనారోగ్యానికి గురవుతున్న మహిళలు



ఇమ్రాన్‌ను అరెస్టు చేస్తున్న మిలటరీ రేంజర్లు

ఇమ్రాన్ ఖాన్ అరెస్టు

- కోర్టు వెలుపల అదుపులోకి తీసుకున్న రేంజర్లు
- మద్దతుదారుల ఆందోళనలు
- ఆర్మీ ప్రధానకార్యాలయంపై దాడి

ఇస్లామాబాద్ : పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. . గతేడాది పదవీచ్యుతుడైనప్పటి నుండి ఆయనపై పెండింగ్‌లో వున్న అనేక కేసుల్లో ఒక కేసు విచారణ సందర్భంగా కోర్టుకు హాజరైన సమయంలో ఆయనను కోర్టు వెలుపల మిలటరీ రేంజర్లు అరెస్టు చేశారు. ఖాదిర్ ట్రస్టు అవినీతి కేసులో అయనను అరెస్టు చేసినట్లు ఇస్లామాబాద్ పోలీసులు ట్వీట్ చేశారు. ఇమ్రాన్ ఖాన్ అరెస్టుతో పిటిఐ కార్యకర్తలు, ఆయన మద్దతుదారులు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగారు. ఇమ్రాన్‌ఖాన్‌ను విడుదల చేయాలంటూ నినాదాలు చేశారు రావల్పిండిలోని పాకిస్థాన్ సైన్యం హెడ్‌క్వార్టర్స్‌పై దాడికి దిగారు. లాహోర్‌లోని కోర్ కమాండర్ నివాసంలోకి దూసుకెళ్లారు. దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతుండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇస్లామాబాద్‌లో 144 సెక్షన్ విధించారు.

కాగా, ఖాన్‌పై నమోదైన కుట్ర కేసులో ఈ నెల 3 వరకు తొలుత సుప్రీం కోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. సీనియర్ ఆర్మీ అధికారిపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారంటూ ఖాన్‌పై సైన్యం విమర్శలు చేసిన

మిగతా 2లో

మధ్య ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

- బస్సు నదిలో పడి 22 మంది మృతి



మధ్యప్రదేశ్‌లోని డోంగర్గాన్ గ్రామం వద్ద నదిలో పడిన బస్సు

రాయ్‌పూర్ : మధ్యప్రదేశ్‌లో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రాష్ట్రంలోని ఖర్గోన్ జిల్లాలో ఒక వంతెనపై నుంచి నీళ్లు లేని నదిలో ఒక ప్రైవేట్ బస్సు పడిపోవడంతో 22 మంది మరణించారు. మరో 31 మంది తీవ్రంగా గాయపడ్డారు. బస్సు ఇండోర్ నుంచి ఖర్గోన్ పట్టణం సమీపంలోని శ్రీఖంది గ్రామానికి వెళుతుండగా, డోంగర్గాన్ గ్రామం వద్ద ఉదయం 8:40 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం సమయంలో బస్సులో 50 మందికిపై ప్రయాణీకులు ఉన్నారు. ముందుగా వంతెన రెయిలింగ్‌ను ఢీకొట్టి బస్సు తరువాత నదిలో పడిపోయింది. ప్రమాద వార్త తెలుసుకున్న వెంటనే సంఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు ప్రారంభించారు. క్షతగాత్రులను ఖర్గోన్‌లోని జిల్లా ఆసుపత్రికి తరలించారు.

ప్రమాదంపై పోలీసులు విచారణ చేస్తున్నారు. మృతుల్లో బస్సు డ్రైవర్, క్లీనర్‌గా ఉన్నారు. బస్సు ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందినదని, పరిమితికి మించిన ప్రయాణీకుల సంఖ్య కారణంగానే బస్సు ప్రమాదానికి గురై ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించిన మధ్యప్రదేశ్ ప్రభుత్వం, పిఎంఒ

ఈ ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ. 4 లక్షల పరిహారాన్ని మధ్యప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. తీవ్రంగా గాయపడిన వారికి రూ. 50 వేలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ. 25 వేల పరిహారాన్ని ప్రకటించింది. అలాగే ప్రధానమంత్రి కార్యాలయం (పిఎంఒ) కూడా ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ప్రమాదంలో మరణించిన ప్రతీ వ్యక్తీ కుటుంబానికి ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి రూ 2 లక్షల పరిహారాన్ని ప్రకటించింది. అలాగే గాయపడిన వారికి రూ.50 వేల పరిహారాన్ని ప్రకటించింది.

యువత ప్రాణాలు తీస్తోన్న గంజాయి

చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గంజాయి యువత ప్రాణాలు తీస్తోందని, వారిని హంతకులనూ కూడా చేస్తోందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ట్వీట్ చేశారు. గంజాయిపై ప్రభుత్వ ఉదాసీనత మన బిడ్డల వరకూ తెస్తోందని, రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడంతోపాటు ప్రాణాలనూ తీస్తోందన్నారు. విజయవాడ సమీపంలో గంజాయి మత్తులో జరిగిన చిన్న గొడవ ఏకంగా అజయ్‌సాయి అనే యువకుడి ప్రాణాలు తీసిందని, ఐదుగురిని హంతకులను చేసిన నేపథ్యంలో ప్రభుత్వం ప్రజలకు ఏం సమాధానం చెబుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వం పక్కా ప్రణాళికతో గంజాయి సరఫరాపై ఉక్కుపాదం మోపాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

నేడు రాజమండ్రికి పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జనసేన అధినేత పవన్‌కల్యాణ్ బుధవారం ఉదయం 10 గంటలకు రాజమండ్రికి చేరుకుంటారు. 11:30 గంటలకు కడియం ఆవలో పంటచేల పరిశీలన చేయడంతోపాటు కడియం గ్రామ రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1:30 గంటలకు కొత్తపేట నియోజకవర్గం అవిడి గ్రామంలో రైతులతో ముఖాముఖి, 3 గంటలకు పి గన్నవరం నియోజకవర్గం రాజుపాలెంలో వరి, మొక్కజొన్నల పంటలను పరిశీలిస్తారు. రాత్రికి రాజమండ్రి షెల్టన్ హోటల్‌లో బస చేయనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు
పంపవచ్చు.

ఉన్నతాధికారుల శిక్ష అమలు నిలిపివేత

ప్రజాశక్తి-అమరావతి

కోర్టు ధిక్కార కేసులో ఇద్దరు ఉన్నతాధికారులకు సింగిల్ జడ్జి గతంలో విధించిన జైలుశిక్ష అమలును నిలిపివేస్తూ డివిజన్ బెంచ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రవాణాశాఖ ముఖ్య కార్యదర్శిగా చేసిన (ప్రస్తుత వైద్యారోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి) ఎమ్‌టి కృష్ణబాబు, ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు, ఆర్‌టిసి ఇతర అధికారులకు నెలరోజుల జైలు శిక్ష, రూ.వెయ్యి చొప్పున జరిమానా విధిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పు అమలును నిలిపివేస్తూ జస్టిస్ ఎవి శేషసాయి, జస్టిస్ డి వెంకటరమణతో కూడిన డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. సర్వీస్ క్రమబద్ధీకరణ చేయాలని ఆర్‌టిసిలో ఫీల్డ్‌మెన్‌గా పనిచేసే బి సురేంద్ర సహా నలుగురు 2020లో రిట్ దాఖలు చేస్తే, జూనియర్లతో సమానంగా వారి సర్వీస్ క్రమబద్ధీకరించాలని 2022లో హైకోర్టు ఆదేశించింది. ఈ ఉత్తర్వులు అమలు చేయలేదంటూ దాఖలైన కోర్టు ధిక్కార కేసులో సింగిల్ జడ్జి పలువురు అధికారులకు జైలుశిక్ష విధించారు. దీంతో వారు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. దీనిపై వాదనల అనంతరం జెలు శిక్ష, జరిమానా విధింపు తీర్పు అమలును నిలుపుదల చేస్తూ డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది.

అదొక పొలిటికల్ స్టంట్

- 'జగనన్నకు చెబుదాం'పై యనమల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జగనన్నకు చెబుదాం కార్యక్రమం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పొలిటికల్ స్టంట్ అని, రాష్ట్రానికే పెద్ద సమస్యగా మారిన జగన్‌కు చెప్పుకోవడం వల్ల ప్రజలకు ఒరిగేదేమిటి? చేకూరే అదనపు ప్రయోజనమేంటి? అని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జగన్ సర్కస్ ఫీట్లు టిడిపి విజయాన్ని, వైసిపి ఓటమిని ఆపలేవని అన్నారు. మూడు రాజధానుల పేరుతో అమరావతిని చంపేశారని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేశారని, పోలవరాన్ని ప్రశ్నార్థకం చేశారని పేర్కొన్నారు. స్పందన కార్యక్రమం చేపట్టి నాలుగేళ్లయినా ఒక్క సమస్యనైనా పరిష్కరించలేదన్నారు. ప్రత్యేక హోదాను అటకెక్కించారని, రైల్వేజోన్ ఊసే ఎత్తడం లేదని, వెనకబడిన జిల్లాలకు నిధులు రాకపోయినా ఉలుకూ పలుకూ లేదని, ఇన్ని సమస్యలకు కారణమైన జగన్‌కు ప్రజలు ఏం చెప్పుకోవాలన్నారు. 1902 పేరుతో ప్రకటించిన హెల్ప్‌లైన్ పెద్ద బోగస్ అని విమర్శించారు.

క్వింటాకు ఆరు కిలోలు తరుగు

- తేమ, తాలుతో పేరుతో దగా
- దండుకుంటున్న రైస్‌మిల్లర్లు



ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఆరుగాలం కష్టించి పండించిన పంట అకాల వర్షంతో తుడిచిపెట్టుకుపోతుంటే అన్నదాత కంట కన్నీరు ఆగడం లేదు. తడిచిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటనలు చేయడంతో ఉన్న పంటనైనా రక్షించుకునేందుకు కష్టించి ఒడ్డుకు చేర్చారు. ధాన్యాన్ని అమ్ముకుందామని ఆర్‌బికెల ద్వారా మిల్లర్లులకు తరలిస్తే తాలు, తేమ పేరుతో అన్నదాతను నిలువునా దోచేస్తున్నారు. క్వింటాకు ఆరు కిలోల చొప్పున తరుగు తీస్తుండటంతో రైతు గుండె తరక్కుపోతుంది. కష్టపడి పండించిన పంటను కాపాడుకునేందుకు..అకాల వర్షాలను ఎదుర్కొని మిల్లులకు తరలిస్తే దక్కే ప్రయోజనం ఇదా అని రైతులు చెమ్మగిల్లుతున్నారు. ప్యాడీ క్లీనర్లను లేకపోవడం, ఉన్న వాటికి మరమ్మతులు అధికారులు చేయకపోవడంతో మిల్లర్లు యదేచ్ఛగా దోచుకుంటున్నారు.

తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా 1.50 లక్షల ఎకరాల్లో రబీ సాగు చేశారు. 87వేల ఎకరాల్లో ఆర్‌ఎన్‌ఆర్ రకం, 53 వేల ఎకరాల్లో బొండాలు, ఇతర రకాల పంటలు సాగు చేశారు. 330 ఆర్‌బికెల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలో 140 రైస్ మిల్లులు ఉండగా వాటిలో 40 రైస్ మిల్లుల్లో మాత్రమే డ్రయర్‌లు, ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉన్నాయి. మిగిలిన ప్రాంతాల్లో తాలు తీయకుండానే మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన మిల్లర్లు తాలు పేరిట క్వింటాకు ఆరు కేజీలు తగ్గిస్తున్నారు. ఇదిలా ఉండగా ఆర్‌బికెల వద్ద కొలిచిన ధాన్యం రైస్ మిల్లుకు చేరుకునే సరికి వ్యత్యాసం కన్పిస్తుంది. ఇదేంటని ప్రశ్నిస్తే తేమను సాకుగా చూపుతున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

అధికారులతో మిల్లర్లు కుమ్మక్కు

ఆర్‌బికెల్లో ప్యాడీ క్లీనర్లను అందుబాటులో ఉంచకుండా, పాడైన వాటికి మరమ్మతులు చేయకుండా అధికారులతో మిల్లర్లు లోపాయికారి ఒప్పందం చేసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని కొనుగోలు కేంద్రాల వద్ద ప్యాడీ క్లీనర్లను ఏర్పాటు చేయాలని, దళారులు, మిల్లర్ల ఆగడాలను అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

తేమ, తాలుపేరుతో తరుగు

ఈ ఏడాది 10 ఎకరాల్లో వరి సాగు చేశాను. 48 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చింది. తాడేపల్లి గూడెంలోని ఓ రైస్ మిల్లుకు మ్యాపింగ్ ఇచ్చారు. మ్యాపింగ్ ఇచ్చిన ఐదు రోజులకు బండి వచ్చింది. ధాన్యంలో తేమ శాతం అధికంగా ఉందని, తాలు ఉందని క్వింటాకు ఆరు కేజీల చొప్పున తరుగు తీశారు. గతి లేని పరిస్థితుల్లో అంగీకరించాను. రవాణా ఛార్జీలు కలిపి అక్షరాలా రూ.22వేలు చెల్లించిన తర్వాతే రైస్ మిల్లు యాజమాన్యం ధాన్యం దిగుబడి చేసుకుంది. మిల్లు పట్టేందుకు సమయం పడుతుందని, నూక శాతం ఉంటే మళ్లీ తరుగు తీస్తామని చెప్పారు.

- పాతూరు సత్యనారాయణ, అచ్చెన్నపాలెం, నల్లజర్ల మండలం

ప్యాడీ క్లీనర్లు, డ్రయర్లు సమకూర్చాలి

స్థానిక ఆర్‌బికె ద్వారా కొంత ధాన్యాన్ని అనపర్తి మండలం పెడపర్తిలో రైస్ మిల్లుకు ధాన్యం తరలించాను. తేమ, తాలు, నూక శాతం ఎక్కువగా ఉందని క్వింటాకు ఆరు కేజీల చొప్పున తరుగు తీసుకున్నారు. సుమారుగా ఒక టన్ను ధాన్యం నష్టపోయాను. డ్రయర్‌లు, ప్యాడీ క్లీనర్లు అందుబాటులోకి తీసుకురావాలి.

- గిద్దారాయుడు కౌలు రైతు దుళ్ల గ్రామం, కడియం మండలం



డిఎస్‌సి-98లో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌తో
అర్హులందరికీ ఉద్యోగాలివ్వాలి

- నేటి నుంచి రిలేనిరహార దీక్షలు
- ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డిఎస్‌సి-1998లో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటిస్తూ అర్హులైన వారందరికీ ఉద్యోగాలివ్వాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. డిఎస్‌సి 98 నిరుద్యోగులు తమ న్యాయమైన డిమాండ్‌లతో ఈ నెల 10, 11, 12 తేదీల్లో విజయవాడలోని ధర్నా చౌక్‌లో జరిగే రిలే నిరాహార దీక్షలకు పిడిఎఫ్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. మంగళవారం విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మల్యాద్రి, 1998 డిఎస్‌సి క్వాలిఫైడ్ పోస్టుల సాధన పోరాట కమిటీ నాయకులు బి శ్రీనివాసరావు, బి రమేష్, వి వెంకటేశ్వర్లు, మేరీ సుహాసిని, విశ్వం, కామేశ్వరరావు, రమణ, సారిక, ఆషా, రత్నం తదితరులతో కలిసి కెఎస్ లక్ష్మణరావు మాట్లాడారు. రాష్ట్రంలో 1998 డిఎస్‌సిలో క్వాలిఫై అయిన నిరుద్యోగులు 25 ఏళ్లుగా పోరాడుతున్నా.. వారికి న్యాయం జరగడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 1998 డిఎస్‌సి ఉద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి కొంతమందికి మాత్రమే రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటించకుండా పోస్టులను ఇవ్వడం సరైందికాదన్నారు.

5,887 మందికి ఉద్యోగావకాశం కల్పిస్తామని 6,852 మందికి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేసి 4,072 మందికి మాత్రమే పోస్టింగులు ఇచ్చారని అన్నారు. పోస్టింగ్ ఇచ్చిన 4,072 పోస్టులలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు రిజర్వేషన్‌లను పాటించకుండా ఇవ్వడం తగదన్నారు. ఈ మేరకు రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని కోరారు.

ఆరోగ్యశ్రీకి రూ.3,336 కోట్లు

- మంత్రి విడదల రజినీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆరోగ్యశ్రీ కోసం ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరానికి ప్రస్తుతం రూ.3,336 కోట్లు కేటాయించిందని, గత ప్రభుత్వంలో కేవలం 1059 ప్రొసీజర్లకు మాత్రమే ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యసేవలందాయని వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజినీ పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ సేవల విషయంలో ఆస్పత్రుల తీరు అభినందనీయమన్నారు. మంగళగిరిలోని ఎపిఐఐసి టవర్స్‌లోని వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో ఆరోగ్యశ్రీ పథకం అమలు తీరు, 104, 108 వాహనాలు, ఆరోగ్య ఆసరాలపై మంత్రి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 2,061 ఆస్పత్రులు, తెలంగాణలో 132, కర్ణాటకలో 49, తమిళనాడులో 22 ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నాయన్నారు. ఫిర్యాదుల కోసం 104 కాల్‌సెంటర్‌ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కాల్ సెంటర్ ద్వారా వస్తున్న ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని, అవసరమైతే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి ఇహెచ్‌ఎస్ విషయంలో ఆరోగ్యశ్రీ ట్రస్టు సత్వరమే స్పందిస్తుందన్నారు. 108 వాహనానికి ఎవరైనా ఫోన్ చేస్తే ఆ వాహనం లొకేషన్‌తో సహా ఫోన్ నెంబరుకు లింక్ వచ్చేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వైఎస్‌ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్టు సిఇఒ ఎంఎన్ హరీంద్రప్రసాద్, అడిషనల్ సిఇఒ మధుసూదన్‌రెడ్డి, ఆరోగ్యశ్రీ విభాగం అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగులను భయపెట్టేందుకే డేటా సేకరణ

- ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ఉద్యోగులను భయపెట్టేందుకే వారిపై ఉన్న కేసులు, శాఖాపరమైన చర్యల వివరాలను ప్రభుత్వం సేకరిస్తోందని ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. శ్రీకాకుళంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల ప్రాంతీయ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉద్యోగులను ఉద్యమాల నుంచి దృష్టి మళ్లించడానికి ఎసిబితో దాడులు చేయించాలని చూస్తోందన్నారు. ప్రభుత్వం మొద్దునిద్ర వీడి సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే మరోసారి చలో విజయవాడకు పిలుపునివ్వాల్సి ఉంటుందని హెచ్చరించారు. గతంలో చలో విజయవాడ చేపట్టిన తర్వాతే కొంతవరకైనా పిఆర్‌సిని కాపాడుకోగలిగామని తెలిపారు. ఉద్యోగులు, నాయకుల మధ్య దూరం పెంచేందుకు వైసిపి కార్యకర్తలతో సోషల్ మీడియాలో సందేశాలు పంపి ప్రభుత్వం కుట్ర చేసిందన్నారు. ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉద్యోగుల సహనాన్ని, ఓర్పును ప్రభుత్వం పరీక్షిస్తోందన్నారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలపై ఎపి జెఎసి అమరావతి రాబోయే రోజుల్లో నిరంతరం పోరాడుతుందని భరోసానిచ్చారు. ఉద్యోగుల సమస్యలపై సిఐటియు, ఎఐటియుసి సహకారంతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఉద్యోగులను చైతన్యపరిచేందుకు ఈ నెల 17న అనంతపురం, 27న ఏలూరు, జూన్ 8న గుంటూరులో ప్రాంతీయ సదస్సులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, ఎఐటియుసి రాష్ట్ర నాయకులు ఎస్.వెంకట సుబ్బయ్య సంఘీభావం తెలిపారు.



మాట్లాడుతున్న ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు



ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగుతున్న లోకేష్

నియోజకవర్గాల్లో నీరా కేఫ్‌లు

- యువగళంలో నారా లోకేష్ హామీ

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

తాము అధికారంలోకి రాగానే అన్ని నియోజకవర్గాల్లో నీరా కేఫ్‌లు ఏర్పాటు చేస్తామని, మద్యం షాపుల్లో గీత కార్మికులకు రిజర్వేషన్ అమలు చేస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఆయన చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారం కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలో సాగింది. కర్నూలు శివారు పుల్లయ్యకాలేజీ విడిదికేంద్రం నుంచి ప్రారంభమైన యాత్ర వెంకాయపల్లె, మిలిటరీకాలనీ మీదుగా గార్గేయపురం వరకూ సాగింది. నూతిమడుగు, పూడూరు, గార్గేయపురం, బి.తాండ్రపాడు గ్రామాల ప్రజలు లోకేష్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. వెంకాయపల్లె దళితులు తమ సమస్యలను వివరించారు. వైసిపి రద్దు చేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. తమ సమస్యలు పరిష్కరించాలని నందనపల్లి గ్రామానికి చెందిన ఈడిగ సామాజిక తరగతుల వారు వినతిపత్రం అందజేశారు. ఐదు ఉపకులాలకు ఒకే కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, గీత కార్మికుల కార్పొరేషన్‌కు రూ.వంద కోట్లు కేటాయించాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని కోరారు. టిడిపి అధికారంలోకి రాగానే అన్ని నియోజకవర్గాల్లో నీరా కేఫ్‌లు ఏర్పాటు చేస్తామని, మద్యం షాపుల్లో గీత కార్మికులకు రిజర్వేషన్ అమలు చేస్తామని హామీనిచ్చారు. పాదయాత్రలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, టిడిపి సీనియర్ నాయకులు డి.విష్ణువర్ధన్‌రెడ్డి, యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి పాల్గొన్నారు. బుధవారం యువగళం పాదయాత్ర నందికొట్కూరు నియోజకవర్గంలో కొనసాగనుంది.

లక్ష్యం చేరని 'ఉజ్వల'

న్యూఢిల్లీ : మహిళలకు కాలుష్యానికి తావులేని స్వచ్ఛమైన వంట గ్యాస్‌ను, తద్వారా ఆరోగ్యాన్ని అందించేందుకు తాము ప్రారంభించిన ప్రధానమంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై) పథకం కుటుంబ వ్యయాన్ని గణనీయంగా తగ్గిస్తుందని ప్రధాని మోడీ గొప్పగా చెప్పుకొచ్చారు. అయితే ఈ పథకం అమలవుతున్న తీరు, ప్రభుత్వ విధానాలను గమనిస్తే లక్ష్యానికి ఆమడ దూరంలో ఉన్నట్లు అర్థమవుతోంది. గ్రామీణ కుటుంబాలు, వెనుకబడిన తరగతుల వారికి ఇప్పటికీ వంట గ్యాస్ సరిగా అందుబాటులో లేదని 2019లో జాతీయ గణాంక కార్యాలయం (ఎన్‌ఎస్‌ఓ) విడుదల చేసిన సమాచారం స్పష్టం చేస్తోంది. మరో ఆశ్చర్యకరమైన విషయమేమంటే 47 శాతం కుటుంబాలు కట్టెలు, పిడకల పైనే వంట చేస్తున్నాయి. పట్టణ ప్రాంతాలలో 86 శాతం మంది గ్యాస్‌ను వాడుతుంటే కేవలం 7 శాతం మంది మాత్రమే కట్టెలు, పిడకలు ఉపయోగిస్తున్నారు.

2019 మార్చి 31 నాటికి దేశంలో ఉజ్వల పథకం కింద 7.19 కోట్ల కనెక్షన్లు ఇచ్చారు. దీంతో దేశంలో ఎల్‌పీజీ వినియోగం 94.3 శాతానికి పెరిగింది. కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి 2021 ఫిబ్రవరిలో రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానం ఇస్తూ దేశంలో 99.5 శాతం మంది ఎల్‌పీజీ వాడుతున్నారని తెలిపారు. ఎన్‌ఎస్‌ఓ సర్వే మాత్రం ఇందుకు భిన్నమైన సమాచారం అందించింది. కుటుంబాలు ముఖ్యంగా గ్రామీణ కుటుంబాలు ఇప్పటికీ వంట కోసం ఎల్‌పీజీని తక్కువగానే వినియోగిస్తున్నారని ఆ సర్వే కుండబద్దలు కొట్టింది. కాగ్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేసింది. దేశంలో సుమారు 8 కోట్ల లబ్దిదారులు ఉంటే వారిలో రెండు కోట్ల మంది ఖాళీ సిలిండర్లను పక్కన పెడుతున్నారు. లేదా కేవలం ఒకసారి మాత్రమే నింపుకుంటున్నారు. సిలిండర్ల ధరలు ఆకాశాన్ని అంటుతుండడమే దీనికి కారణంగా చెప్పవచ్చు. 2016 మార్చిలో ఢిల్లీలో సబ్సిడీ సిలిండర్ ధర రూ.513.50 ఉంది. 2020 మేలో సబ్సిడీని నిలిపేశారు. దీంతో వినియోగదారులు వెయ్యి రూపాయలకు పైగా వెచ్చించి మార్కెట్ రేటుకు కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఉజ్వల వినియోగదారులకు మాత్రమే సబ్సిడీ ఇస్తామని గత సంవత్సరం ప్రభుత్వం ప్రకటించినప్పటికీ సిలిండర్లను నిర్ణీత ధరకు కాకుండా ప్రతి సిలిండర్ పైన రూ.200 సబ్సిడీ ఇస్తోంది. దీంతో పేదలపై పెను భారం పడుతోంది. వాస్తవ పరిస్థితులను గమనిస్తే చివరికి ఉజ్వల పథకం కూడా ఇతర ప్రభుత్వ గిమ్మిక్కుల జాబితాలో చేరిపోయినట్లే కన్పిస్తోంది.



దీక్షల్లో కూర్చున్న స్టీల్‌ప్లాంట్ కార్మికుల కుటుంబాలు

'ఉక్కు' దీక్షల్లో కార్మిక కుటుంబాలు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకునేందుకు అన్ని తరగతుల ప్రజలూ కదిలివస్తున్నారు. ఈ క్రమంలోనే వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 817 రోజులుగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షల్లో మంగళవారం విశాఖ ఉక్కు కర్మాగారం ఆర్‌ఎంహెచ్‌పి విభాగానికి చెందిన ఉద్యోగుల కుటుంబాలు కూర్చున్నాయి 'సేవ్ వైజాగ్ స్టీల్' అంటూ పెద్దపెట్టున నినదించారు. దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నాయకులు డిసిహెచ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకునేందుకు ప్రతి కుటుంబం కలిసి రావాలన్నారు. కర్మాగారం ప్రజలందరి సొత్తు అని తెలిపారు. సోషల్ మీడియాలోనూ ఉక్కు ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. మోడీ సర్కారు దిగివచ్చే వరకూ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. దీక్షల్లో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో - కన్వీనర్ జె.అయోధ్యరామ్, చైర్మన్ డి.ఆదినారాయణ, నాయకులు వైటి.దాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంపు సరికాదు

- సింగిల్ జడ్జి తీర్పును కొట్టేసిన డివిజన్ బెంచ్

ప్రజాశక్తి-అమరావతి

ప్రభుత్వ రంగ సంస్థలు, సొసైటీలు, కార్పొరేషన్లలో పనిచేసే ఉద్యోగుల పదవీ విమరణ వయసును ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా 60 నుంచి 62 ఏళ్లకు పెంచాలని గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును ద్విసభ్య ధర్మాసనం రద్దు చేసింది. వీళ్ల సర్వీస్ రూల్స్ రాజ్యాంగంలోని 309 అధికరణం కింద రూపొందించలేదని జస్టిస్ డివిఎస్‌ఎస్ సోమయాజులు, జస్టిస్ యు శ్రీనివాస్‌తో కూడిన డివిజన్ బెంచ్ తీర్పు చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి తమ రిటైర్మెంటు వయసు విషయంపై ఎపి విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ఎమ్‌డి ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ ఆ సంస్థ ఉద్యోగులు కె జనార్ధన్‌రెడ్డి ఇతరులు దాఖలు చేసిన కేసులో సింగిల్ జడ్జి వారి పదవీ విరమణ వయసు 60 నుంచి 62 ఏళ్లకు పెంచాలని తీర్పు చెప్పారు. దీనిని రద్దు చేయాలని ఆ సంస్థ ఎమ్‌డి, పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి వేర్వేరుగా సవాల్ చేసిన అప్పీళ్లను డివిజన్ బెంచ్ విచారించి తీర్పు చెప్పింది. వీరంతా జీతాలను ఆయా కార్పొరేషన్ల నుంచి తీసుకుంటారని, వీళ్లందరికీ విడిగా సర్వీస్ రూల్స్ ఉన్నాయని గుర్తు చేసింది. సంచితనిధి నుంచి జీతాలు పొందే వాళ్లకు మాత్రమే పబ్లిక్ ఎంప్లాయిమెంటు యాక్ట్-1984 వర్తిస్తుందని తెలిపింది. ప్రభుత్వ రంగ సంస్థలు, సొసైటీలు, కార్పొరేషన్లలో పనిచేసే ఉద్యోగులకు ఆ చట్టం అమలుకాదని తేల్చి చెప్పింది. ప్రభుత్వ అనుమతి లేకుండా కొన్ని కార్పొరేషన్లు రిటైర్మెంట్ వయసును పెంచుకున్నట్లు ప్రభుత్వం చెప్పిన విషయాన్ని గుర్తు చేసింది. ప్రభుత్వ వాదనతో ఏకీభవించిన డివిజన్ బెంచ్ సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.

హంతకులను కఠినంగా శిక్షించాలి

- ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు మత్స్యకార్మిక సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కృష్ణా జిల్లా కృత్తివేన్ను మండలం పెద్ద ఇంతేరు గ్రామంలో మత్స్యకార్మికురాలు భాగ్యలక్ష్మిపై అత్యాచారానికి పాల్పడి హత్యచేసిన కానూరు శ్రీనివాసరావును తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు మత్స్యకార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేశారు. పెద్ద ఇంతేరుకు చెందిన చెక్క ఏసుబాబు, ఆయన భార్య భాగ్యలక్ష్మికి చేపలవేట జీవనాధారం అని పేర్కొన్నారు. చేపల వేట వరకట్టులోకి వెళ్లిన భాగ్యలక్ష్మిపై కానూరు శ్రీనివాసరావు అత్యాచారయత్నానికి పాల్పడ్డాడని, ఆమె ఒప్పుకోకపోవడంతో ఆమెను చంపి ఉరేసుకుని చనిపోయినట్టు చిత్రీకరించాడని తెలిపారు. ఈ ఘటనపై స్థానిక గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారని తక్షణమే కానూరు శ్రీనివాసరావుపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

'ది కేరళ స్టోరీ' సినిమాను నిషేధించాలి : సిపిఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దేశంలో అత్యధిక అక్షరాస్యత కలిగిన కేరళ రాష్ట్రంలోని ఆడపిల్లల ఆత్మగౌరవానికి భంగం కలిగించడంతోపాటు మతఘర్షణలను ప్రేరేపించేలే వున్న ది కేరళ స్టోరీ సినిమాను రాష్ట్రంలో నిషేధించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి లేఖ రాశారు. అవాస్తవాలు, అభూత కల్పనలతో వున్న ఈ సినిమా ప్రజల మధ్య విద్వేషాలు పెంచేలా వుందని తెలిపారు. ఇప్పటికే పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలు ఈ సినిమా ప్రదర్శనను నిలిపేశాయని, అదే తరహాలో రాష్ట్రంలో కూడా ఈ సినిమా ప్రదర్శనను నిలిపేయాలని కోరారు. ఇలాంటి విద్వేష పూరిత సినిమాలను రాష్ట్రంలోకి అనుమతించకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

ఆర్‌టిసిలో లైంగిక వేధింపుల నిరోధక కమిటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిఎస్‌ఆర్‌టిసిలోని మహిళా ఉద్యోగులపై పని ప్రదేశాల్లో జరిగే లైంగిక వేధింపులను నిరోధించేందుకు కమిటీ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు ఎ కోటేశ్వరరావు మంగళవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఆర్‌టిసిలో రీజనల్ స్థాయిలో ముగ్గురు మహిళా సభ్యులతో కమిటీ ఏర్పాటు చేస్తారు. మహిళా డిపో మేనేజరు లేదా సూపర్‌వైజరు స్థాయి అధికారి కన్వీనరుగా వుండే ఈ కమిటీలో ఒక మహిళా కండక్టరు, మహిళా ఎన్‌జిఒ సభ్యులుగా వుంటారు. మహిళలపై వచ్చే లైంగిక ఆరోపణలను వీరు విచారణ జరిపి జోనల్ మహిళా డైరెక్టరుకు నివేదించేలా ఉత్తర్వులు జారీ చేశారు.

ఇమ్రాన్ ఖాన్ అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

మరుసటి రోజే ఈ అరెస్టు చోటు చేసుకుంది. తనను చంపేసేందుకు సైన్యం కుట్ర పన్నుతోందంటూ ఇమ్రాన్ ఆరోపణలు చేశారు.

ఇమ్రాన్ ఖాన్‌ను వేధిస్తున్నారని ఆయన పార్టీ ఆరోపించింది కానీ ఆ ఆరోపణలు వాస్తవమా కాదా అనేది వెల్లడి కాలేదు. అరెస్టు గురించి తెలియగానే వందలాదిమంది పార్టీ కార్యకర్తలు ఇస్లామాబాద్ వ్యాప్తంగా నిరసనలు నిర్వహించారు. అల్లర్ల తరహా పరిస్థితులను సృష్టించారు. అయితే ఎక్కడా హింసాత్మక ఘటనలు జరగలేదని పోలీసులు చెప్పారు. లాహోర్‌లో కూడా నిరసనలు చోటు చేసుకున్నాయి.

లాహోర్ నుండి ఇస్లామాబాద్‌కు వచ్చిన ఇమ్రాన్ ఖాన్ కోర్టు వెలుపల బయోమెట్రిక్ హాజరు నమోదు చేస్తుండగా, గ్లాస్ విండోను ఛేదించుకుని వచ్చిన రేంజర్లు తొలుత ఖాన్ భద్రతా సిబ్బందిపై, లాయర్లపై చేయి చేసుకున్నారు. అనంతరం ఆయనను అరెస్టు చేశారని పార్టీ సీనియర్ నేత షిరీన్ మజారి తెలిపారు. రియల్ ఎస్టేట్ నుండి కోట్లాది రూపాయిలను ఇమ్రాన్ ఆయన భార్య ముడుపులుగా తీసుకున్న కేసులో ఈ అరెస్టు జరిగినట్లు పోలీసులు ఒక ప్రకటన విడుదల చేశారు.

120కి పైగా కేసులు


పాక్ మాజీ ప్రధానిపై దేశవ్యాప్తంగా 121 కేసులు వున్నాయి. దేశద్రోహం, దైవ దూషణ, హింసకు, తీవ్రవాదానికి పాల్పడడం, రెచ్చగొట్టడానికి సంబంధించిన కేసులే ఇవన్నీ. రాజధానిలో 31కేసులు నమోదవగా, లాహోర్‌లో 30 కేసులు, కాల్ అప్ నోటీసులు జారీ అయ్యాయని ఇటీవల ఇస్లామాబాద్ హైకోర్టుకు అందచేసిన జాబితా పేర్కొంది. తీవ్రవాదానికి సంబంధించిన కేసుల్లో 12 కేసులు లాహోర్‌లో, 14 కేసులు ఫైసలాబాద్‌లో నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా పలు చోట్ల మరో 22 కేసులు వున్నాయి.

ఏడుకొండల భద్రత గాలికి

• అడుగడుగునా నిర్వహణ లోపం • టిటిడిలో పని చేయని నిఘా నేత్రాలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల పుణ్యక్షేత్రంలో భద్రత గాలిలో దీపంలా ఉంది. తిరుమల పుణ్యక్షేత్రానికి ముష్కరుల నుంచి ముప్పు పొంచి ఉందని, కేంద్ర నిఘా సంస్థలు పలుమార్లు హెచ్చరిస్తున్నా అడుగడుగునా నిర్వహణ లోపం కనిపిస్తోంది. తాజాగా గత నెల 30న ఉగ్రవాదుల నుంచి ముప్పు ఉందని, సులభ కార్మికుల రూపంలో తిరుమల పుణ్య క్షేత్రంలో ఉగ్రవాదులు ప్రవేశించారని తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డికి మెయిల్ రావడంతో జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. తిరుమల కొండతోపాటుగా తిరుపతి, అలిపిరి ప్రాంతాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఫేక్ ఈ మెయిల్ అని తెలియడంతో పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు. ఫేక్ మెయిల్ పంపిన వారి కోసం పోలీసులు కనిపెట్టే పనిలో పడ్డారు. నాలుగంచెల భద్రత కలిగి, అనుక్షణం సిసి కెమెరాల నిఘా నేత్రంలో ఉండే తిరుమల పుణ్యక్షేత్రంలో ఓ భక్తుడు సెల్ ఫోన్‌తో ఆలయంలోకి ప్రవేశించి ఆనంద నిలయాన్ని చిత్రీకరించిన వీడియో తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో మరోసారి ఏడు కొండలపై భద్రత సిబ్బంది వైఫల్యం బహిర్గతమైందని స్పష్టంగా తెలుస్తోంది. ఆక్టోపస్ బలగాలతోపాటుగా టిటిడి భద్రతా వ్యవస్థ, లా అండ్ ఆర్డర్, ఎస్‌పిఎఫ్, అర్మడ్ రిజర్వ్‌డ్ పోలీసులు, హోంగార్డ్సు, ప్రయివేట్ సెక్యూరిటీ పర్యవేక్షణలో తిరుమల ఉంటుంది. వివిధ భద్రత విభాగాలకు చెందిన దాదాపు 2 వేల మంది సిబ్బంది నిరంతరం తిరుమలలో పహారా కాస్తుంటారు. వీరికి తోడుగా తిరుమల మొత్తం సిసి కెమెరాల నిఘాలో



ఉంటుంది. తిరుమల మహాద్వారంగా పిలుచుకునే అలిపిరి మొదలుకొని తిరుమల మొత్తం దాదాపుగా 2 వేలకు పైగా సిసి కెమెరాలను టిటిడి ఏర్పాటు చేసింది. ఈ సిసి కెమెరాలను అనునిత్యం పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమాండ్ కంట్రోల్ రూంలో ఉన్న సిబ్బంది రౌండ్ ది క్లాక్ నిఘా నేత్రంలో ఉన్న తిరుమల కొండ భద్రతను పర్యవేక్షిస్తుంటుంది. ఎక్కడైనాదొంగతనం జరిగినా, అనుమానాస్పదంగా వ్యక్తులు కనిపించినా నిమిషాల్లో ఆ ప్రాంతాల్లో విధుల్లో ఉన్న భద్రతా సిబ్బందిని అలెర్ట్ చేస్తుంది.

విజిలెన్స్ కళ్లుగప్పి ఫోన్‌తో లోపలికెళ్లిన భక్తుడు..!

సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల బ్యాగులను తనిఖీ చేసేందుకు వైకుంఠం క్యూకాంప్లెక్సులోని కంపార్టుమెంట్‌లో అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన స్కానర్ల ద్వారా భద్రత సిబ్బంది తనిఖీ చేస్తుంటారు. ఎటువంటి నిషేధిత వస్తువునైనా గుర్తించి.. వెంటనే అప్రమత్తం అవుతారు. మరోవైపు శ్రీవారి ఆలయంలో వందల సంఖ్యలో సిసి కెమెరాలతో నిఘా పర్యవేక్షణ ఉంటుంది. ఇంతటి నిఘాలో సైతం ఈ నెల 7వ తేదీ రాత్రి శ్రీవారి ఆలయంలోని సంపంగి ప్రాకారం నుంచి విమాన ప్రాకారం వెళ్లే మార్గంలో ఆనంద నిలయాన్ని ఓ భక్తుడు చిత్రీకరించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. స్వామి వారి దర్శనాంతరం బంగారు వాకిలి దాటిన వెంటనే వకుళమాత ఆలయానికి బయట ప్రాంతంలో నిలబడి ఆనంద నిలయాన్ని సెల్ ఫోన్‌తో చిత్రీకరించాడు. ఆ తర్వాత విమాన వెంకటేశ్వర స్వామికి సమీపంలోని మండపం వద్ద నుంచి ఆనంద నిలయాన్ని మొబైల్ ఫోన్ తో చిత్రీకరించాడు. వీటితో పాటు ఆ భక్తుడు శ్రీవారి ఆలయంలోని పలు ఉప ఆలయాలు, క్యూలైన్లను సెల్ ఫోన్ లో చిత్రీకరించినట్లు తెలుస్తోంది.

కేసు నమోదు చేసి సిసిటివి పరిశీలిస్తున్న పోలీసులు

ఈ క్రమంలోనే శ్రీవారి ఆలయంలో వీడియో చిత్రీకరణ అంశంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీడియోలు, ఫొటోలు తీసిన వ్యక్తిని కనుక్కునేందుకు పోలీసులు సిసి టివి ఫుటేజీని పరిశీలిస్తున్నారు. మొన్న భారీ వర్షం కురవడంతో 9 సిసి కెమెరాలు పని చేయలేదట. ఈ క్రమంలోనే నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించేందుకు పోలీసులు పలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఫోన్‌తో వీడియో తీశారా, నిఘా కెమరాతో తీశారా అన్న కోణంలో విచారణ చేస్తున్నారు. అలాగే విధులలో నిర్లక్ష్యం వహించిన వారిపై టిటిడి చర్యలు తీసుకోనుంది.



జ్యోతి ప్రజ్వలనలో పాల్గొన్న జాతీయ మహిళా సంయుక్త కార్యదర్శి ఎ అశోలి చలై, రాష్ట్ర కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ, ఎస్‌పి కెజివి సరిత తదితరులు

ఎన్నారై పెళ్లి సంబంధాల పట్ల జాగ్రత్త

జాతీయ మహిళా కమిషన్ జాయింట్ సెక్రటరి ఆషోలి చలాయ్

ప్రజాశక్తి - ఎఎన్‌యు (గుంటూరు జిల్లా)

మహిళల వివాహలకు సంబంధించి ఎన్‌ఆర్‌ఐ సంబంధాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జాతీయ మహిళా కమిషన్ జాయింట్ సెక్రటరి ఆషోలి చలాయ్ తెలిపారు. సిఐడి డిపార్ట్‌మెంట్, ఎపి పోలీస్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున యూనివర్శిటీలో మంగళవారం 'విదేశీ వివాహాలు-భారతీయ మహిళల హక్కులు-సాధికారత' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. సిఐడి అడిషనల్ డిజిపి ఎన్ సంజయ్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఆషోలి చాలయ్ మాట్లాడారు. భారతదేశంలోని మహిళలు వివాహ సమస్యలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్‌ఆర్‌ఐ సంబంధాల విషయంలో చట్టపరమైన సమస్యలతో పాటు మోసాలూ ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించుకొని ముందుకు వెళ్లాలని కోరరు. పాస్‌పోర్ట్, వీసా, ఐటి రిటర్న్‌లు, నేర చరిత్ర, గతంలో ఏమైనా వివాహం జరిగిందా అనే అంశాలను పరిశీలించుకోవాలని సూచించారు. మహిళలకు ఉన్న హక్కులపైనా అవగాహనను పెంచుకోవాలన్నారు.

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ మాట్లడుతూ ఎన్‌ఆర్‌ఐ వివాహాలకు సంబంధించి చట్టాల విషయంలో మహిళల భద్రత, రక్షణ, సాధికారతపై పార్లమెంట్‌లోనూ చర్చ జరగాలని అన్నారు. ఈ వివాహాల పట్ల తల్లిదండ్రులు ముందుగా వాస్తవాలు తెలుసుకునేందుకు ఆయా దేశాల్లో ఉన్న తెలుగు అసోసియేషన్‌ల సహకారం తీసుకోవాలని సూచించారు. స్వదేశంలో గానీ విదేశాల్లో గాని ఏ విధమైన సాంప్రదాయంలో వివాహం జరిగిన వెంటనే ఎంబసీలో రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. సామాన్యులకు మెరుగైన సేవలు అందిస్తూనే మహిళలు, చిన్నారులు రక్షణ ధ్యేయంగా మహిళా పోలీస్ వ్యవస్థను సమర్థవంతంగా, ఆదర్శనీయంగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వ కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో అడిషనల్ డిజి శంకబ్రత భాగ్చి, సిఐడి ఎస్‌పి కెజివి సరిత, వర్సిటీ ప్రొఫెసర్ సరస్వతి రాజు అయ్యర్, రిజిస్ట్రార్ బి కరుణ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధి కార్మికుడి మృతి

ప్రజాశక్తి - చింతలపూడి (ఏలూరు జిల్లా)

గుండెపోటుతో ఉపాధి కార్మికుడు మృతిచెందిన సంఘటన ఏలూరు జిల్లా చింతలపూడి మండలం రేచర్ల గ్రామంలో మంగళవారం జరిగింది. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రేచర్ల గ్రామనికి చెందిన ఎ వెంకటేశ్వరావు(47) కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. గత రెండు రోజులుగా గ్రామ శివారున ఉన్న ఈదుల చెరువులో చేపట్టిన ఉపాధి పనులకు వెళ్తున్నారు. పని చేస్తుండగా ఒక్కసారిగా కళ్లుతిరిగి కిందపడిపోయారు. వెంటనే చింతలపూడి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే గుండెపోటుతో వెంకటేశ్వరరావు మృతిచెందినట్లు తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

మహా కుంభాభిషేక మహోత్సవానికి సిఎంకు ఆహ్వానం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

శ్రీశైలంలో ఈ నెల 25 నుంచి 31 వరకు జరగనున్న మహా కుంభాభిషేక మహోత్సవానికి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరుకావాలని కోరుతూ.. ఆహ్వాన పత్రికను డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, దేవస్థానం ఛైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, దేవాదాయశాఖ కమిషనరు ఎస్ సత్యనారాయణ అందజేశారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం వారు సిఎంను కలిశారు. అదే విధంగా ఈ నెల 12 నుంచి 17 వరకు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో దేవాదాయశాఖ ఆధ్వర్యాన జరగనున్న అష్టోత్తర శత కుండాత్మక (108) చండీ, రుద్ర, రాజశ్యామల, సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం కార్యక్రమానికి కూడా హాజరుకావాలని సిఎంను ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిఎం జగన్‌ను వేద పండితులు ఆశీర్వదించారు.

విచారణకు రాని రాజధాని అమరావతి కేసు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాజధాని అమరావతిపై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్లు సుప్రీంకోర్టులో మంగళవారం విచారణకు రాలేదు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పిటిషన్లు దాఖలు చేసిన వారిలో పలువురు మృతి చెందిన విషయాన్ని గత విచారణ సందర్భంగా ప్రతివాదుల తరపున న్యాయవాది ఉన్నం మురళీధర్ నాడు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. చనిపోయిన వారి చట్టబద్ధ వారసులను (లీగల్ హెయిర్స్) గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల వ్యాజ్యకాలీన దరఖాస్తు (ఐఎ) దాఖలు చేసింది. జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ అసనుద్దీన్ అమానుల్లాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఎదుట మంగళవారం విచారణ జాబితాలో ఐఎను చేర్చారు. కానీ ఇతర కేసుల విచారణతోనే ధర్మాసనం సమయం ముగిసిపోయింది.

హాజీలపై భారం పడకుండా చూస్తాం : అంజాద్ బాషా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఎపి హాజీల ఎయిర్ టికెట్ అధిక భారాన్ని ఎపి ప్రభుత్వమే భరిస్తుందని ఎపి ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా తెలిపారు. మంగళవారం నాడిక్కడ ఎపి భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అంజాద్ బాషా మాట్లాడారు. ఎపి హాజీలు ఎవరూ ఆందోళన చెందొద్దని, ఒక్క రూపాయి కూడా అదనపు భారం పడకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను కలిశానని, బుధవారం కేంద్ర మంత్రి స్మృతి ఇరానీని కలిసి ఎపి హాజీల సమస్యను వివరిస్తానని అన్నారు. ఎంబార్కేషన్ టికెట్ ధరల అంశాన్ని, ఎంబార్కేషన్ పాయింట్లను హైదరాబాద్, లేదా బెంగళూరుకు మార్చాలని జ్యోతిరాదిత్య సింధియాను కోరినట్లు తెలిపారు. విజయవాడ ఎంబార్కేషన్ నుంచి హజ్ యాత్రకు రూ.3,88,380 అవుతుందని సర్క్యులర్ ఇచ్చారని, ఎపి హాజీల్లో ఆందోళన ఉందని అన్నారు. హైదరాబాద్ నుంచి రూ.3,05,000, బెంగళూరు నుంచి రూ.3,04,000 అవుతుందని తెలిపారు. హాజీల సమస్యను రాజకీయం చేస్తున్నారని, రాష్ట్రాల హజ్ కమిటీలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం ఉండదని అన్నారు.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం అలసత్వం : సిపిఐ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అకాల వర్షాలతో పంటలను కోల్పోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం తీవ్ర అలసత్వంతో వ్యవహరిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. గుంటూరులోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..అకాల వర్షాలతో కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం పక్కన పెడితే సిఎం జగన్ కనీసం స్పందించడం లేదన్నారు. ఈనెల 14న అన్ని రాజకీయ పార్టీలతో తామే సమావేశం ఏర్పాటు చేసి పోలవరంపై పోరాటానికి ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పంచాయతీలకు 14,15 ఆర్థిక సంఘం నిధులు ఇవ్వకుండా దారిమళ్లిస్తున్నారని విమర్శించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, జిల్లా కార్యవర్గ సభ్యులు మేడా హనుమంతరావు పాల్గొన్నారు.

విశాఖ పోర్టు ఛైర్మన్‌గా అంగముత్తు

• బాధ్యతల స్వీకరణ



ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (ఎంవిపి.కాలనీ)

విశాఖపట్నం పోర్టు అథారిటీ ఛైర్మన్‌గా డాక్టర్ మధేయన్ అంగముత్తు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. 2002 ఐఎఎస్ బ్యాచ్ అస్సాం, మేఘాలయ క్యాడర్ అధికారైన ఆయన 2027 వరకూ విశాఖపట్నం పోర్టు అథారిటీ ఛైర్మన్‌గా కొనసాగనున్నారు. ఆయన గతంలో అస్సాం రాష్ట్రంలోని జోర్హాట్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌గా పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పలు కీలక బాధ్యతలు నిర్వర్తించారు. గౌహతి మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీకి వైస్ ఛైర్మన్, సిఇఒగానూ ఉన్నారు. గౌహతి బయోటెక్ పార్క్ సిఇఒగా, గౌహతి స్మార్ట్ సిటీ లిమిటెడ్ ఎమ్‌డిగా, అస్సాం అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్టిమెంట్ ప్రోగ్రామ్‌కు ప్రాజెక్టు డైరెక్టర్‌గా, అస్సాం ప్రణాళిక, అభివృద్ధి విభాగం సెక్రటరీగా, గౌహతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, ఉత్తర అస్సాం డివిజనల్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. తాజాగా పోర్టు ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ఆయనను పలువురు అభినందించారు.

అమరావతిలో రూ.750 కోట్లు వృథా!

• 25 శాతం పనుల నిర్ధారణపై కాగ్ ఆక్షేపణ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

అమరావతి రాజధాని నిర్మాణంలో పనులపై ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (పిఎజి) కార్యాలయం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. రాజధాని అభివృద్ధి సంస్థ అనుసరించిన విధానాల వల్ల ఏకంగా రూ.750 కోట్లు వృథా అయినట్లు ఆక్షేపించింది. అలాగే 25 శాతం లోపు మాత్రమే జరిగిన పనులు, 25 శాతం కన్నా ఎక్కువ జరిగిన పనులపైనా తమకు స్పష్టత లేదని పిఎజి పేర్కొంది. ఇక జరగకుండా హోల్డ్‌లో పెట్టిన పనుల వివరాలు కూడా లేవని తన నివేదికలో పేర్కొంది. అమరావతి పనులపై ఈ ఏడాది జనవరిలోనే పిఎజి కార్యాలయం నుంచి సిఆర్‌డిఎ అధికారులకు లేఖ అందింది. అంతకముందు 2019లో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాజధాని పనులపై సమీక్షించిన అధికారులు 25 శాతం కన్నా తక్కువ జరిగిన పనులను రద్దు చేయాలని నిర్ణయించారు. అలాగే 25 శాతం కన్నా ఎక్కువగా జరిగిన పనులపైనా నిలిపివేత నిర్ణయం తీసుకున్నారు. ఈ వివరాలను నిర్దిష్టంగా ఎక్కడా చూపించలేదని పిఎజి ఆరోపిస్తోంది. 25 శాతంపైగా జరిగిన పనులను హోల్డ్‌లో పెట్టినట్లు సిఆర్‌డిఎ అధికారులు చెబుతుండగా, ఆ పనులకు రూ.750 కోట్లు ఖర్చు జరిగినట్లు పిఎజి గుర్తించింది. ఈ మొత్తం నిధులు వృథా అయినట్లేనన్న భావాన్ని కూడా పిఎజి తన నివేదికలో స్పష్టం చేయడం గమనార్హం. అధికారులు తమ నివేదికలో అన్ని వివరాలూ చెప్పకుండా.. కేవలం కొన్ని పనులను నిలుపుదలలో ఉంచినట్లు మాత్రమే చెప్పడాన్ని పిఎజి ఆక్షేపించినట్లు సమాచారం.



తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని

సాగు భూములకు పట్టాలివ్వాలని గిరిజనుల ఆందోళన

• తహశీల్దార్ కార్యాలయం వద్ద వంటా వార్పు

ప్రజాశక్తి-మెంటాడ (విజయనగరం జిల్లా)

తాత ముత్తాతల నుంచి సాగు చేస్తున్న భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యాన గిరిజనులు,పేదలు మంగళవారం విజయనగరం జిల్లా మెంటాడ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. అనంతరం అక్కడ వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడుతూ సమస్యను పరిష్కరించే వరకు ఆందోళన చేస్తామని తెలిపారు. తరతరాలుగా గిరిజనులు, గిరిజనేతరులు పోడు వ్యవసాయం, కొండఫోరంబోకు, రిజర్వ్ ఫారెస్ట్ భూములను సాగుచేస్తున్నారని, వారికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగినా, వినతులు అందజేసినా ఫలితం కనిపించలేదన్నారు. గత పాతికేళ్లుగా ఆగూరు గిరిజన భూములు బండారు సంజీవరావు అధీనంలో ఉన్నాయని తెలిపారు. జక్కువ దళితులు సాగుచేస్తున్న భూములు జాగారపు అప్పలనాయుడు కుటుంబ సభ్యుల పేరున ఉన్నాయని, ఆ పట్టాలను రద్దు చేసి గిరిజన, దళితులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. భూకబ్జాదారుల అధీనంలో ఉన్న అసైన్డ్, సీలింగ్, ప్రభుత్వ భూములను తక్షణమే పేదలకు పంపిణీ చేయాలని అన్నారు. సాగు భూములకు పట్టాలిచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. గిరిజనుల ఆందోళన నేపథ్యంలో తహశీల్దార్ ఆదిబాబు స్పందించారు. రెండు నెలల్లో గిరిజనులకు పట్టాలిస్తామని తెలిపారు. భూస్వాముల భూములను వెబ్ ల్యాండ్‌లో ఉంచామని, దీనిపై కలెక్టర్‌కు సిఫార్సు చేస్తానని తహశీల్దార్ హామీ ఇచ్చారు. దీంతో వంటావార్పు కార్యక్రమాన్ని విరమించారు.

రిలయన్స్‌కు అనుకూలంగా తీర్పు

• ఢిల్లీ హైకోర్టు వెల్లడి


న్యూఢిల్లీ : దాదాపు పదేళ్ళ క్రితం నాటి కేసులో రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు అనుకూలంగా మంగళవారం ఢిల్లీ హైకోర్టు తీర్పును ఇచ్చింది. 2014లో ప్రభుత్వ రంగ సంస్థ ఒఎన్‌జిసికి చెందిన ప్రాంతంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అక్రమంగా గ్యాస్ తోడేసుకుందన్న ప్రధాన అరోపణలను కోర్టు తోసిపుచ్చింది. గోదావరిలోని కెజి బేసిన్‌లోని కెజి-డిడబ్ల్యుఎన్-98/3 క్షేత్రం నుంచి రిలయన్స్ దాదాపు రూ.12వేల కోట్ల విలువ చేసే గ్యాస్‌ను అక్రమంగా తోడేసుకుందని ఒఎన్‌జిసి ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై ఆ సంస్థ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఇరు సంస్థలు కలిసి అమెరికా కేంద్రంగా పని చేస్తున్న కన్సల్టింగ్ ఏజెన్సీ డిగోల్యర్ అండ్ మాక్‌నాగ్టొన్ (డిఅండ్ఎం)ను నియమించుకోవడం ద్వారా నిజనిర్ధారణ చేయాలని కోరాయి. కాగా.. డిఅండ్ఎం కూడా రిలయన్స్‌కు అనుకూలంగా రిపోర్ట్ ఇచ్చింది. దీన్ని సవాలు చేస్తునే.. ఆ మధ్యవర్తిత్వ అవార్డును పక్కన పెట్టాలని ఒఎన్‌జిసి, ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించాయి. కాగా.. 2018 జూలై 24 నాటి అంతర్జాతీయ మధ్యవర్తిత్వ అవార్డును ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి అనుప్ జైరామ్ భంభానీ సమర్థించారు. రిలయన్స్ ప్రధాన వాటాదారుగా ఉన్న ఈ కన్సోరియంలో బ్రిటన్ కేంద్రంగా పని చేస్తున్న బ్రిటిష్ పెట్రోలియం (బిపి), కెనడాకు చెందిన నికో రిసోర్సెస్ ఆఫ్ కన్సోరియం సంస్థలున్నాయి. ప్రస్తుత విలువ ప్రకారం ఆ సంస్థలు అన్యాయంగా 1.7 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.14 వేల కోట్లు) గ్యాస్‌ను తోడేసుకున్నాయన్న అప్పీల్‌ను తాజాగా ఢిల్లీ హైకోర్టు కొట్టివేసినట్లయ్యింది.



లింక్డిన్‌లో 716 మందిపై వేటు



న్యూఢిల్లీ : ఆర్థిక మాంద్యం భయాలు ప్రధానంగా ఐటి రంగంలోని ఉద్యోగుల ఉపాధిని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. తాజాగా మైక్రోసాఫ్ట్‌కు చెందిన ఎంప్లాయిమెంట్ సోషల్ నెట్‌వర్క్ లింక్డిన్ 716 మంది ఉద్యోగులను ఇంటికి పంపించింది. ఇది మొత్తం ఉద్యోగుల్లో 3.5 శాతానికి సమానం. లింక్డిన్‌లో దాదాపు దాదాపు 20వేల మంది పని చేస్తున్నారు. ఈ కంపెనీ ఆదాయాలు పెరుగుతున్నప్పటికీ ఉద్యోగులను ఇంటికి పంపించడం గమనార్హం. అలాగే చైనాలో ప్రత్యేకంగా సేవలు అందిస్తున్న జాబ్ అప్లికేషన్‌ను మూసివేస్తున్నట్లు తెలిపింది. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న అనిశ్చితే దీనికి కారణమని లింక్డిన్ సిఇఒ ర్యాన్ రోస్లాన్స్కి వెల్లడించారు.



బంగారం @61,850

న్యూఢిల్లీ : బంగారం ధర పెరుగుతూనే ఉంది. మంగళవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల పసిడిపై రూ.100 పెరిగి రూ.61,850కి చేరింది. గోల్డ్ రిటర్న్సు వెబ్‌సైట్ ప్రకారం.. 22 క్యారెట్ల ధర రూ.56,700గా నమోదయ్యింది. కిలో వెండి ధర యథాతథంగా రూ.78,100గా పలికింది. హైదరాబాద్, ముంబయి, కోల్‌కత్తాలోలోనూ 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధరరూ.61,850గా నమోదయ్యింది. అంతర్జాతీ య మార్కెట్‌లో ఒక్క ఔన్స్ పసిడి ధర స్వల్ప మార్పుతో 2,023 డాలర్లుగా చోటు చేసుకుంది.

రూపాయి పతనం

న్యూఢిల్లీ : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఒత్తిడిని ఎదుర్కొంటుంది. మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ 27 పైసలు కోల్పోయి 82.05కు పడిపోయింది. దేశీయ స్టాక్ మార్కెట్‌లు బలహీనంగా ట్రేడింగ్ కావడమే ఇందుకు ప్రధాన కారణమని నిపుణులు భావిస్తున్నారు. అమెరికా డాలర్‌తో పోల్చితే రెండున్నర వారాల కనిష్టానికి పడిపోయింది. ఇంట్రాడేలో 81.83-82.15 మధ్య కదలాడింది. సోమవారం సెషన్‌లో 81.78 వద్ద ముగిసింది.

మోడీకి 30 మంది అవినీతి దత్తపుత్రులు

• సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రధాని నరేంద్ర మోడీకి 30 మంది అవినీతి దత్త పుత్రులు ఉన్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ విమర్శించారు. ఒంగోలులోని స్థానిక మల్లయ్య లింగం భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశ ప్రజల సంపద కొల్లగొట్టి విదేశాలకు పారిపోయిన 28 మంది గుజరాతీయులతో పాటుగా అదానీ, అంబానీలతో కలిపి మొత్తం 30 మంది అవినీతి ఆర్థిక నేరగాళ్లు మోడీ దత్తపుత్రులని ఆరోపించారు. దేశ సంపదను దోచుకొని విదేశాలకు పారిపోతున్న ఆర్థిక నేరగాలను అడ్డుకోకుండా రాచ మర్యాదలతో పంపిన ఘనత మోడీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. 2014 ఎన్నికల ముందు విదేశాలలోని నల్లధనాన్ని వెనక్కి తెస్తామని ఇచ్చిన హామీ ఏమైందని మోడీని ప్రశ్నించారు. కర్ణాటక ఎన్నికల్లో గెలిచేందుకు బిజెపి కుయుక్తులు పన్నుతోందని, ఈ ఎన్నికల ఫలితాల తర్వాత దేశ, తెలుగు రాష్ట్రాల రాజకీయ ముఖ చిత్రాలు మారతాయని తెలిపారు. జివికె నిర్మించిన ముంబై ఎయిర్‌పోర్ట్‌ను అదానికి అప్పగించేందుకు సిబిఐ చేత దాడులు చేయించిందన్నారు. మోడీ బాటలోనే రాష్ట్రంలో జగన్ పాలన కూడా సాగుతుందన్నారు. దుర్యోధనుడికి దుర్మార్గులైన వందమంది సోదరులు ఉంటే, జగన్‌కు అంతకు మించిన ప్రభుత్వ సలహాదారులు ఉన్నారన్నారు.

బిజెపికి, వైసిపికి పతనం ప్రారంభమైందని పేర్కొన్నారు. రానున్న కాలంలో బిజెపి వ్యతిరేక పార్టీలన్నీ కూడగట్టి ఎన్నికలకు వెళ్తామని తెలిపారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి పాల్గొన్నారు.

అన్నమయ్య ఇంటిని పునర్నిర్మించాలి

జయంతి ఉత్సవాల సభలో విజయశంకర్ స్వామీజీ

ప్రజాశక్తి- తిరుపతి

తిరుమలలో కూల్చిన శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల ఇంటిని అదే చోట పునర్నిర్మించాలని అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి శ్రీ విజయ శంకర స్వామి డిమాండ్ చేశారు. తిరుపతి మంగళంలోని బిటిఆర్ కాలనీలోని అన్నమయ్య కళాక్షేత్రంలో అన్నమయ్య 615వ జయంతి ఉత్సవం మంగళవారం వేడుకగా జరిగింది. తొలుతగా అన్నమయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చిత్తూరు, తిరుపతి, సత్యసాయి జిల్లాల వ్యాప్తంగా వచ్చిన కళాకారులు తమ కళారూపాలతో ప్రదర్శనలు ఇచ్చారు. అనంతరం నిర్వహించిన సభలో శ్రీ విజయ శంకర స్వామీజీ మాట్లాడుతూ... తొలి తెలుగు వాగ్గేయకారుడు, శ్రీవారి భక్తాగ్రేశ్వరుడైనటువంటి అన్నమయ్యను తిరుమల తిరుపతి దేవస్థానం విస్మరించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల కొండపై ఆయన నివసించిన ఇంటిని, పూజా మందిరాన్ని వెంటనే పునర్నిర్మించాలని కోరుతూ తెలుగు రాష్ట్రాల్లో పది వేల కిలోమీటర్ల పాటు పర్యటించి, 12 లక్షల మందితో సంతకాలను సేకరించి టిటిడికి విన్నపాలు చేసినట్లు వివరించారు. అయినా యాజమాన్యంలో మాత్రం స్పందనలేదని వాపోయారు. ఇప్పటికైనా టిటిడి స్పందించి అన్నమయ్య పట్ల కొనసాగుతున్న వివక్షను విడనాడాలని కోరారు. జానపద వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జగన్మోహన్‌రావు, బంగారు మురళి మాట్లాడుతూ... జానపద కళాకారులను, వారి కళలను బతికించుకునేందుకు విస్తృత కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జానపద కళాకారుల సంఘము నేతలు దేవానంద్, నాగరాజు, శంకరయ్య స్వామి, మునిరత్నం, రామారావు , సునీతమ్మ, కేశవయ్య, జైభారత్ సంఘము నేత కులాయప్ప పాల్గొన్నారు.

మాగుంట రాఘవ్ బెయిల్ పిటిషన్ తిరస్కరణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కుంభకోణంలో వైసిపి ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయుడు మాగుంట రాఘవ్ బెయిల్ పిటిషన్‌ను రౌవెన్యూ సిబిఐ ప్రత్యేక న్యాయస్థానం తిరస్కరించింది. తన భార్య అనారోగ్యం దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ మాగుంట రాఘవ్ పిటిషన్ దాఖలు చేశారు. ప్రత్యేక జడ్జి ఎంకె నాగ్‌పాల్ సోమవారం పిటిషన్‌ను విచారించారు. రాఘవ్ భార్య వైద్య నివేదికలు పరిశీలిస్తే ఆమె పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు ఏం లేదని ప్రత్యేక జడ్జి వ్యాఖ్యానించారు. రాఘవ్ కుటుంబంలోని ఇతర సభ్యులు ఆమెను జాగ్రత్తగా చూసుకోవచ్చని పేర్కొన్నారు. నగదు అక్రమ చలామణీ వ్యతిరేక చట్టం (పిఎంఎల్) కింద రాఘవ్ అరెస్టు అయ్యారనే విషయాన్ని ఉటంకిస్తూ ఆయన బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించారు.

అటల్ భూజల్ యోజనలో ఎపిని చేర్చండి

• ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు విజ్ఞప్తి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

భూగర్భ జలాలను మెరుగుపరిచేందుకు కేంద్రం నిర్వహిస్తున్న అటల్ భూజల్ యోజన పథకం కింద ఆంధ్రప్రదేశ్‌ను చేర్చాలని కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షకావత్‌ను నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు అభ్యర్థించారు. మంగళవారం నాడిక్కడ కేంద్ర మంత్రిని కలిశారు. ఆనకట్టు పునరుద్ధరణ, అభివృద్ధి ప్రాజెక్టు (డిఆర్‌ఐపి) దశ 2, 3 కింద నాగార్జున సాగర్ డ్యామ్ భద్రత, కార్యాచరణ పనితీరు మెరుగుదల అంశంపై మంత్రికి విజ్ఞప్తి చేశారు. డిఆర్‌ఐపి ఫేజ్ 2 పరిధిలోని డ్యామ్‌ల లిస్ట్‌లో నాగార్జున సాగర్ డ్యామ్ ఉన్నప్పటికీ..ప్రాజెక్టుకు ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా డ్యామ్ భద్రతా సమీక్షను డిఆర్‌ఐపి ఫేజ్ 2 కింద నిపుణుల బృందంతో నిర్వహించాలని మంత్రిని కోరారు. ప్రధాన సాగు ప్రాంతాలైన పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో నీటి సరఫరాకు నాగార్జున సాగర్ డ్యామ్ ఎంతో ముఖ్యమైనదని మంత్రికి ఎంపి వివరించారు.

సంపాదకీయం

తుపాకీ సంస్కృతి

ప్రజాస్వామ్యం, పౌరస్వేచ్ఛ, పౌరహక్కుల గురించి ప్రపంచానికి నిత్యం సుద్దులు చెప్పే అమెరికాలో ప్రజల జీవించే హక్కు ప్రమాదంలో పడింది. టెక్సాస్‌లో ఇటీవల ఓ ఉన్మాది జరిపిన కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన ఎనిమిదిమందిలో తెలుగు యువతి ఐశ్వర్య కూడా ఉండటం బాధాకరం.

ప్రపంచ జనాభాలో అమెరికా వాటా ఐదు శాతం. కానీ, ప్రపంచంలో ప్రైవేటు వ్యక్తుల దగ్గరుండే తుపాకుల్లో సగభాగం ఆ దేశంలోనే ఉంటాయి. ఏటా ఉన్మాదులు తుపాకులతో రెచ్చిపోతున్న ఘటనల్లో మూడో వంతు అమెరికాలోనే చోటుచేసుకుంటున్నాయి. కాల్పుల ఘటనల్లో మరణిస్తున్న వారినీ, తుపాకులతో కాల్చుకున్న వారిని కలిపి లెక్కిస్తే ఏటా 40,620 మంది ప్రాణాలు కోల్పోతున్నారని గత ఏడాది ఒక నివేదిక తెలిపింది. అంటే రోజూ సగటున 110 మంది తుపాకులకు ప్రాణాలు కోల్పోతున్నారు. పాఠశాలలు, కళాశాలలు, షాపింగ్ మాల్స్‌లో ఎటువైపు నుంచి ఏ ఉన్మాది కాల్చిచంపుతాడో, ఏ టీనేజర్ గుళ్ల వర్షం కురిపిస్తాడో అన్న ఆందోళనలోనే జనం బిక్కుబిక్కుమని గడపాలి. ఈ ఏడాది ఇప్పటివరకూ 202 మాస్ షూటింగ్ ఘటనలు జరిగాయి. తొలి మూడు నెలల్లోనే కాల్పుల వల్ల ఏడు వేలమందికిపైగా మరణించారు. టెక్సాస్‌లోనే 41 ఘటనలు జరిగాయి. ఈ ప్రాంతంలో వలసదారులు ఎక్కువగా ఉంటారు. ఇదే ప్రాంతంలోని పాఠశాలలో గత ఏడాది టీనేజర్ జరిపిన కాల్పుల్లో 19 మంది ప్రాణాలు కోల్పోయారు.

ఆయుధాలు నియంత్రించే చట్టం తేవాలని, ప్రమాదకర ఆయుధాలపై నిషేధం విధించాలని అమెరికా అధ్యక్షుడు తాజాగా కాంగ్రెస్‌ను కోరడం కంటితుడుపు చర్యే! ప్రపంచంలోనే అత్యంత హింసాత్మక దేశంగా అమెరికా అవతరించడానికి ప్రధాన కారణం అక్కడి పెట్టుబడిదారుల అత్యాశ, శ్వేత జాతి దురహంకార వాదం. 2016లో మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, పలువురు రిపబ్లికన్ సెనెట్ అభ్యర్థులకు 50 మిలియన్ డాలర్లకుపైగా నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఖర్చు చేసింది. ప్రభుత్వాల విధానాలను, రాజకీయాలను తుపాకులే నిర్దేశిస్తుండటమే తుపాకుల సంస్కృతికి ఆజ్యం పోస్తోంది. గత ఏడాది వరుసగా వర్జీనియా, కొలరాడో, ఇల్లినాయిస్, టెక్సాస్, న్యూయార్క్, ఒక్లహోమా తదితర ప్రాంతాల్లో విచ్చలవిడిగా కాల్పుల ఘటనలు జరగడంతో తుపాకుల కొనుగోలుపై పరిమితస్థాయి సంస్కరణలు తీసుకురావాలని సెనెట్‌లో ఒప్పందం కుదిరింది. మూడు దశాబ్దాల్లో తొలిసారి ఈ అంశంపై చర్చ సాగుతుండగానే, న్యూయార్క్ తుపాకుల చట్టాన్ని కొట్టేస్తూ ఆత్మరక్షణ కోసం తుపాకులు కలిగి ఉండటం ప్రాథమిక హక్కని సుప్రీంకోర్టు తీర్పుచెప్పింది.

తుపాకీ ఉండటం ఆత్మరక్షణకు తప్పనిసరని, హోదాకు, గౌరవానికి చిహ్నమని ప్రజలు భావించేలా ఇక్కడి తుపాకీ పరిశ్రమ చేయగలిగింది. అమెరికాలో పౌరుల వద్ద 39 కోట్ల తుపాకులు చలామణిలో ఉన్నాయని, ప్రతి వందమంది పౌరుల వద్ద సగటున 120 తుపాకులు ఉన్నాయని 2018లో స్విట్జర్లాండ్‌కు చెందిన పరిశోధనా సంస్థ పేర్కొంది. అమెరికాలో ఏ రాష్ట్రంలోనూ తుపాకుల అమ్మకాలు, కొనుగోళ్లకు సంబంధించిన నిర్దిష్ట వివరాలు లేవు. విచ్చలవిడిగా జరుగుతున్న కాల్పుల ఘటనలను నిరోధించడానికి పౌరుల వద్ద మరిన్ని తుపాకులు ఉండటమే పరిష్కారమని జాతీయ రైఫిల్ అసోసియేషన్ ప్రచారం చేస్తోంది. బ్రిటన్, స్వీడన్, జర్మనీ, బెల్జియం, కెనడా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో తుపాకులపై నియంత్రణ పెట్టినా అమెరికా బుద్ధి మారడం లేదు.

మరోవైపు పేద, ధనిక అంతరాలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. శ్వేత జాతి దురహంకారం, ఇతర మతాలు, విదేశీ వలసదారులు, నల్లజాతీయులపై ద్వేషం, డబ్బు సంపాదన ఒక్కటే జీవితం అని బోధించే పెట్టుబడిదారీతత్వం... ఇవన్నీ గన్ కల్చర్‌కు దోహదపడుతున్నాయి. అత్యంత శక్తివంతమైన ఆ దేశంలో ఇప్పటికీ పేదరికం, సామాజిక అసమానతలు, ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉన్న వారు, అశాంతితో ఉన్నవారు ఎందరో ఉన్నారు. నల్లజాతీయులు, మెక్సికన్లు, ఇస్పానియన్లు.. ఇలా ఎందరో అధ్వానమైన జీవితం గడుపుతున్నారు. అక్కడ చదువుల కోసం, ఉద్యోగాల కోసం వెళ్తున్న మన పౌరులు కూడా తూటాలకు బలవుతున్నారు. అమెరికన్ సమాజంలో తుపాకీ సంస్కృతిని తుదముట్టించాలి.

మహనీయుల మాట



మహిళలు బలహీనులు అనే భావం మనలో ఉందంటే మనమింకా మత భావజాలం నుండి బయటకు రాలేదని అర్థం

-చేగువేరా

అటవీ చట్ట సవరణ - గిరిజనులపై మరో దాడి

విశ్లేషణ



బృందా కరత్



ప్రస్తుత చట్ట సవరణ బిల్లును ఆదివాసీల, సాంప్రదాయ అటవీ వాసుల హక్కులపై మరో దాడిగా చూడాలి. వాతావరణ మార్పుల సమస్య పరిష్కారానికి కర్బన ఉద్గారాలను తగ్గించుకునేందుకు మరిన్ని అడవులను పెంచాలనే లక్ష్యానికి ఇది పూర్తి భిన్నంగా ఉంది. కర్బన ఉద్గారాలను ఇటువంటి ఏకపక్ష, అవాస్తవిక లక్ష్యాలతో సాధించలేరు.

పార్లమెంట్‌లో ప్రతిపక్షాల జోక్యాన్ని అధికార పార్టీ అడ్డుకోవడమే కాదు, తాను కోరుకున్న బిల్లులను ఎలాంటి చర్చ లేకుండా ఆమోదింపజేసుకుంది. అటవీ సంరక్షణ చట్టం (ఎఫ్‌సిఎ)-1980 సవరణ బిల్లు విషయంలోనూ ఇదే విధంగా వ్యవహరించింది. పార్లమెంటరీ సాంప్రదాయాలను, నిబంధనలను బిజెపి ప్రభుత్వం ఎలా బుల్డోజ్ చేస్తున్నదీ తెలుసుకోవడానికి ఇదొక ఉదాహరణ.

ఈ బిల్లు ఆందోళన కలిగిస్తున్నది. తమ ప్రాంతంలో చేపట్టే ఏ ప్రాజెక్టుకైనా ఆయా గ్రామ సభల ఆమోదం లేకుండా చేపట్టరాదన్నది రాజ్యాంగం ప్రసాదించిన చట్టబద్ధ హక్కు. ఆ హక్కును కాలరాసేందుకు ఎం.ఒ.ఇ.ఎఫ్.సి.సి ద్వారా ఎఫ్‌సిఎ రూల్స్-2003 సవరణలను మోడీ ప్రభుత్వం ముందుకు తెచ్చింది. ఎంఒఇఎఫ్‌సిసిలో అత్యంత అభ్యంతరకరమైన నిబంధనలు అనేకం ఉన్నాయి. అటవీ భూములను ఇతర అవసరాల కోసం యథేచ్ఛగా మళ్లించేందుకు అడ్డుగా ఉన్న నిబంధనలకు తూట్లు పొడిచింది. సంరక్షణ ముసుగులో అడవులను ప్రైవేట్‌పరం చేయడం, వాటి నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కుదించి, కేంద్రానికి మరిన్ని అధికారాలను దఖలు పరిచేలా చట్టానికి సవరణలు ప్రతిపాదించారు. అడవులను వాణిజ్యపరమైన అవసరాలకు ఉపయోగించేందుకు, ప్రైవేటు తోటల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ఈ అటవీకరణ పథకాన్ని ముందుకు తెచ్చారు. ఈ చట్ట సవరణలను సిపిఐ(ఎం) వ్యతిరేకిస్తున్నది. ఈ మేరకు కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌కు ఒక మెమోరాండాన్ని సమర్పించింది. రాజ్యసభ సభ్యుడు ఎలమరం కరీం ఈ ప్రతిపాదిత సవరణలను రద్దుచేయాలని కోరుతూ సభలో చట్టబద్ధ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. తీర్మానాన్ని అనుమతించినప్పటికీ చర్చకు అవకాశమివ్వలేదు.

ప్రస్తుత చట్ట సవరణ బిల్లును ఆదివాసీల, సాంప్రదాయ అటవీ వాసుల హక్కులపై మరో దాడిగా చూడాలి. వాతావరణ మార్పుల సమస్య పరిష్కారానికి కర్బన ఉద్గారాలను తగ్గించుకునేందుకు మరిన్ని అడవులను పెంచాలనే లక్ష్యానికి ఇది పూర్తి భిన్నంగా ఉంది. కర్బన ఉద్గారాలను ఇటువంటి ఏకపక్ష, అవాస్తవిక లక్ష్యాలతో సాధించలేరు.

ఎవరి 'ఆర్థిక అవసరాల' కోసం..?

ఈ బిల్లు ముందుమాటలో 'ఆర్థిక అవసరాలు' ప్రస్తావన ఉంది. 'అడవుల పరిరక్షణా నిర్వహణ, అడవుల పునరుద్ధరణ, పర్యావరణ రక్షణను కొనసాగించటం, అడవుల సాంస్కృతిక, సాంప్రదాయ విలువలను నిలబెట్టేందుకు అవసరమైన చట్టబద్ధ నిబంధనలను సమకూర్చుకోవాలి." ఇదే బిల్లు సారాంశం. ఇంతకీ ఎవరి ఆర్థిక అవసరాలు నెరవేర్చాలి? ఈ పేరుతో ప్రతిపాదిత సవరణల ద్వారా ప్రభుత్వం ప్రాజెక్టుల జాబితాను విస్తరిస్తున్నది. అటవీ రక్షణ చట్టం నియంత్రణ చట్టానికి అనుగుణంగా మినహాయించిన భూముల జాబితాను కూడా పెంచుతున్నది. 2008-2009 మధ్య కాలంలో, 2.53 లక్షల హెక్టార్ల అటవీ భూమిని ప్రాజెక్టుల కోసం మళ్లించడం జరిగిందని రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. ఆ మళ్లింపును చట్టబద్ధం చేయటమే ఈ బిల్లు ఉద్దేశ్యం.

ఎఫ్ఆర్ఎ, పెసా (పిఇఎస్ఎ) ప్రస్తావనే లేదు.

గిరిజన ప్రజానీకం, సాంప్రదాయ అటవీ వాసుల రక్షణకు ఉద్దేశించిన ఇతర చట్టాలు, రాజ్యాంగబద్ధ గ్యారంటీలు వున్నాయి. అయితే ఇవేవీ ఆ బిల్లులో ప్రస్తావనకు రాలేదు. బిల్లు ముందుమాట ఇలా ప్రస్తావిస్తున్నది: 'అడవిపై ఆధారపడిన ప్రజానీకం పురోభివృద్ధితోపాటు, అటవీ ఆధారిత ఆర్థిక, సామాజిక, పర్యావరణ ప్రయోజనాలను మెరుగుపరచాలి." సవరణల బిల్లు మూలంలో దీని ఊసే లేదు. "సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు, జీవన పరిస్థితుల అభివృద్ధి"కి ఆ చట్టాలు హామీనిస్తున్నాయి. ఈ బిల్లు ఆ చట్టాల ఉల్లంఘనకు దారి తీస్తుంది.

మినహాయింపుల ద్వారా సరళీకరణ

మినహాయింపు అంటే... ప్రాజెక్టులకు ఆటోమాటిక్‌గా అనుమతులు మంజూరు చేయటం. అందుకు 'పర్యావరణ ప్రభావాలపై అంచనాలు, అటవీ హక్కుల చట్టం', ఎఫ్ఆర్ఎ, పెసా, డబ్ల్యు.ఎల్.పి.ఎ (2006 సంరణలతో)లతో నిమిత్తం లేకుండా సదరు అనుమతులను ఇవ్వాలి. కానీ, ఆయా ప్రాంతాల్లో ఏ ప్రాజెక్టుకైనా గ్రామ సభల అనుమతి తప్పనిసరిగా అవసరమని పై చట్టాలు నిర్దేశిస్తున్నాయి.

ఏ భూములకు, ఏ తరహా ప్రాజెక్టులకు మినహాయింపు ఇవ్వాలన్న వివరాలను క్లాజు 1ఎ (1), (2) లలో వివరంగా పొందుపరిచారు. (1)లో, 1996కి ముందు ప్రారంభించిన ప్రాజెక్టులకు, అన్ని అటవీ భూముల మళ్లింపులకు చట్టం నుండి మినహాయింపులిచ్చారు. చాలా ఏళ్ల క్రితం ప్రారంభమైన ప్రాజెక్టులన్నింటికీ ఈ మినహాయింపు వర్తిస్తుందన్న తార్కిక వాదనలకు ఇది దారితీయవచ్చు. వాస్తవానికి, అటవీ హక్కుల చట్టం ఆమోదం పొందాక అలాంటి భూమి అంతా అటవీ హక్కుల చట్టం (ఎఫ్ఆర్ఎ) పరిధిలోకి వచ్చింది. ఆదివాసీలు, ఇతర సాంప్రదాయ అటవీ వాసులందరి హక్కులు పరిరక్షిస్తున్నాయి. 1996కి ముందరి ప్రాజెక్టులకు ఉన్నాయని చెప్పబడుతున్న హక్కులను ఎఫ్ఆర్ఎ ఇప్పటికీ గుర్తించటం లేదు. అందుకు అనేక ఉదాహరణలను పేర్కొనవచ్చు. ఎఫ్ఆర్ఎ, ఎఫ్‌సిఎల పరిధి నుండి అలాంటి ప్రాజెక్టులను తొలగించేందుకు ప్రస్తుత సవరణ బిల్లు 'అడవి'ని పునర్నిర్వచించేందుకు పూనుకుంది. అలాంటి ప్రాజెక్టులకు మినహాయింపు ఇవ్వటమంటే, భూ హక్కును కోల్పోతున్న బాధితుల ప్రస్తావన లేకుండానే, 'భూమి వినియోగం' ఆటోమాటిక్‌గా మారిపోతుందని అర్థం.

సెక్షన్ (2)లో.. పలు విభాగాల అటవీ భూమి మినహాయించబడింది. దానితో అటవీ భూమిలో పెద్ద భాగం ప్రభావితమౌతుంది. తద్వారా ఆదివాసులు, ఇతర అటవీ వాసుల హక్కులను పెకలించి వేయాలని ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఉదాహరణకు, సరిహద్దుల నుండి 100 కిలోమీటర్ల వరకూ అటవీ భూమి ఎఫ్‌సిఎ ఆంక్షల నుండి మినహాయించారు. 13 లక్షల చదరపు కి.మీ (సుమారు 40 శాతం) భూ విస్తీర్ణంలో గణనీయమైన భాగం అటవీ భూమి నుంచి మినహాయింపు ఉందని పలువురు పరిసరాల పరిశీలనా శాస్త్రజ్ఞులు (ఎకాలజిస్టు), నిపుణుల అంచనా. ఈ మినహాయింపులన్నీ వ్యూహాత్మకమై 'జాతీయ ప్రాధాన్యతగల ప్రాజెక్టులు' లేదా 'రక్షణ సంబంధిత ప్రాజెక్టులు" లేదా "ప్రజా వినిమయ ప్రాజెక్టులు" కోసమే. ఈ నిబంధన చట్టం నిషేధించని ఏ పనినైనా చేసేందుకు ట్రస్టీలకు అధికారం ఇస్తుంది. దాన్ని అడ్డం పెట్టుకుని మినహాయింపులకు అర్హమైన దేన్నైనా, ప్రతి దాన్నీ ప్రైవేట్ ప్రాజెక్టులు తమ వశం చేసుకుంటాయి. అంతేగాక, 'జాతీయ ప్రాధాన్యత' లేదా 'ప్రజా ప్రయోజనం' వంటి పదాలు ప్రభుత్వ యాజమాన్యానికి మాత్రమే సూచికలు కావు. అందుకు భిన్నంగా, అవి కార్పొరేట్ల యాజమాన్యంలోని ప్రైవేటు సంస్థలకు కూడా వర్తిస్తాయి. రక్షణ రంగంతో సహా వ్యూహాత్మక రంగాలను వీటి పరం చేయాలన్నది ప్రభుత్వ విధానం. దాని ఉప సిద్ధాంతంగానే, ఎఫ్‌సిఎ ఆంక్షల పరిధిలో మినహాయింపులను ప్రతిపాదించారు. ప్రైవేటు పెట్టుబడికి ప్రోత్సాహకాల రూపంలోనే ఈ మినహాయింపులున్నాయి. ఈ మినహాయింపులు, అటవీ హక్కుల చట్టం తదితర చట్టాలన్నింటినీ ఉల్లఘిస్తున్నాయి. అవి అటవీ వాసులు ప్రధానంగా ఆదివాసీల హక్కులు, జీవనాలపై నేరుగా ప్రభావం చూపుతాయి.

ఈ మినహాయింపులు 'అడవిలో చెట్లు తొలగించినచోట తిరిగి చెట్లు నాటే (రిఫారెస్టేషన్) ప్రాంతాన్ని (ప్రభుత్వ భూమి లేదా ప్రభుత్వ రికార్డుల్లోని భూమి) నిర్దిష్టంగా పేర్కొనలేదు. ఆ నిబంధన ప్రైవేటు అడవులకు ఉన్నత స్థానం కల్పించేందుకే ఉద్దేశించబడిందనేది స్పష్టం.

అధికార కేంద్రీకరణ

దేశంలో అధికారాలన్నీ కేంద్ర ప్రభుత్వం వద్ద కేంద్రీకృతమౌతున్నాయి. ప్రధాన చట్టంలోని 2వ సెక్షన్‌కు తీసుకొస్తున్న మరో సవరణ ఈ అధికార కేంద్రీకరణను పునరావృతం చేస్తున్నది. ఇది "అడవుల రక్షణకు ఉద్దేశించిన రిజర్వేషన్లను ఎత్తేయటం, లేదా అటవీ భూములను అటవీయేతర అవసరాలకు వినియోగించటంపై ఆంక్షలు."కు సంబంధించినది. మినహాయింపుల విస్తరణ జాబితాలో 'అటవీ యేతర అవసరాలు', ఎకో (పరిసరాలను పరిశీలించే శాస్త్రం) టూరిజాన్ని, ప్రైవేటు సఫారీ (అడవుల్లో జంతువుల వేట)ను చేర్చేందుకు, లేదా కేంద్ర ప్రభుత్వం భవిష్యత్‌లో స్పష్టంగా నిర్దేశించుకోనున్న ఇతర అవసరాలు' కూడా ఉంటాయి. సవరణ (2)లో, కేంద్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను ప్రకటించవచ్చు. ఆ కార్యక్రమాల్లో ఖనిజ నిక్షేపాలున్న ప్రదేశాల అన్వేషణ, గనుల తవ్వకాలను 'అటవీ యేతర అవసరాల' జాబితా ప్రకటన నుండి మినహాయించాలి. షరతులను కూడా నిర్ణయించాలి.

కేంద్ర ప్రభుత్వ మోసకారితనం

కేంద్ర ప్రభుత్వ మోసకారితనానికి ఈ బిల్లు ఒక మచ్చుతునక. ఇది అటవీ భూముల మళ్లింపును, గిరిజన హక్కులపై దాడులను చట్టబద్ధం చేస్తున్నది. వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు 'జాతీయంగా నిర్ణయించిన సహకారాల' (ఎన్‌డిసి) అమలుకు భారత్ అంకితమౌతుందన్న ముసుగులో ప్రభుత్వంపై ఈ చర్యలకు తెగబడుతున్నది. ముందుమాట లోని వాదనలు, బిల్లులో ప్రతిపాదిత వాస్తవ సవరణలు పరస్పర వైరుధ్యపూరితంగా ఉన్నాయి.

"2030 నాటికి 2.5 నుండి 3 బిలియన్ టన్నుల అదనపు కర్బన సింక్‌ను (సిఒ2 సింక్) సృష్టించనున్నట్లు ప్రకటించింది. 2030 నాటికి అడవులను, చెట్ల విస్తీర్ణాన్ని మూడో వంతు భూమి విస్తీర్ణానికి పెంచుతామని ఘనంగా చెప్పింది. కానీ, మినహాయింపులతో ఆ లక్ష్యాలను చేరుకోవడం సాధ్యమా ?

2021 ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఐ) నివేదిక ప్రకారం భూ విస్తీర్ణంలో అటవీ ప్రాంతం 21.7 శాతం గాను, చెట్ల విస్తీర్ణం 2.9 శాతంగాను ఉన్నాయి. రెండూ కలిసి భూ విస్తీర్ణంలో, మొత్తం 24.7 శాతం మాత్రమే. ఈ అంచనా కూడా అతిగా ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కారణం ఆ విస్తర్ణంలో టీ తోటలు, పండ్ల తోటలు, ఎడారి పొదలనూ అటవీ ప్రాంతాలుగా చూపారు. అధికార అంచనాలను పరిగణనలోకి తీసుకున్నా, సమ సంయోగ యోగ్యతగల 'కర్బనపు సింకు' సృష్టికి అవసరమైన చెట్లను నాటేందుకు ఎంత భూమి అవసరమౌతుంది ?

ఎఫ్ఎస్ఐ 2021 నివేదిక ప్రకారం.. అటవీ ప్రాంతంలో 60 శాతం, దట్టమైన అడవుల్లో 73 శాతం 218 జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. వీటిని గిరిజన జిల్లాలుగా వర్గీకరించారు. అవి ఈశాన్య, తూర్పు, మధ్య భారతంలో ఉన్నాయి. ఆ ప్రాంతాలు, భారత రాజ్యాంగంలోని 5, 6 షెడ్యూళ్ల ద్వారా ప్రత్యేక రక్షిత ప్రాంతాల కింద నమోదయ్యాయి. వాటిలో అనేక జిల్లాలు సంపద్వంతమైన ఖనిజాలు, నీటి వనరులకు కూడా నెలవుగా ఉన్నాయి. అందుకే ఈ జిల్లాల్లో గనులు, విద్యుత్, జలవనరుల ప్రాజెక్టులకు అటవీ భూములు ఎక్కువగా మళ్లించబడ్డాయి.

ఈ ప్రమాదకరమైన బిల్లును వ్యతిరేకించాలి


మొత్తం మీద అడవులను ప్రైవేటీకరించే ఒక పెద్ద పథకంలో భాగమే ఇదంతా. 1. ఎఫ్‌సిఎ, ఎఫ్ఆర్ఎ (అడవుల సంరక్షణ బిల్లు పార్లమెంటు ముందున్నది (అటవీ భూముల పరిధి కింద ఉన్న భూములను తిరిగి నిర్వచించే ప్రక్రియను ఇప్పటికే ఎంఒఇఎఫ్‌సిసి రాష్ట్ర అధికారులు చేపట్టారు. గుర్తింపు కలిగిన అటవీ భూములను సమీక్షించాలని కూడా ఇది కోరుతోంది). పరిధి నుండి ఈ అటవీ భూమిని బయటకు తీసుకొచ్చేందుకు యత్నించడం. దానికి అనుగుణంగా అడవులను పునర్నిర్వచించాలని చెబుతోంది. 2. అటవీ పాలనా నిర్వహణలో అటవీశాఖ ఉన్నతాధికారులు, అటవీ మాఫియా, కార్పొరేట్లకు మరింత పట్టు కల్పించేలా వీటిని పునర్నిర్మించడం లేదా. అవసరమైతే వెనక్కు మళ్లించడం చేయాలని అంటున్నది. 3. ఎఫ్ఆర్ఎ, పెసా, గ్రామ సభల అధికారాలను కుదించడం ద్వారా ప్రజాతంత్రయుత అటవీ పాలనా నిర్వహణను దెబ్బతీయాలని చూస్తున్నది.

ఒక్క మాటలో చెప్పాలంటే ఈ బిల్లు, గిరిజనుల హక్కులపై పరోక్ష యుద్ధాన్ని ప్రకటించడమే. ఎఫ్‌సిఎ సవరణ బిల్లు వారి అంబుల పొదిలో మరో ఆయుధం. అందుకే దీన్ని వ్యతిరేకించాలి.

వ్యాస రచయిత - సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు

ఫ్రెంచ్ కార్మికుల వీరోచిత పోరాటం

పోరాట స్ఫూర్తి



పి సతీష్



ఫ్రాన్స్‌లో మాక్రాన్ సర్కార్‌కు వ్యతిరేకంగా మూడున్నర నెలలుగా ఫ్రెంచ్ కార్మిక వర్గం నిరవధిక పోరాటం సాగిస్తోంది. ఇప్పటికి ఓ డజన్ సార్లు దేశవ్యాప్త ఆందోళనలు జరిగాయి. మేడే రోజు ఉధృత రూపం దాల్చింది. వందల మంది ఉద్యమ కారులను అదుపులోకి తీసుకున్నారు. ఐనా ఫ్రెంచ్ కార్మిక వర్గం తన ఆందోళనలను ఆపడానికి సిద్ధంగా లేదు. ఏకపక్షంగా అమలు చేయబూనుకున్న పింఛను సంస్కరణలను 83% శాతానికిపైగా ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. ఈ సంస్కరణలు అమల్లోకి వస్తే... పదవీ విరమణ అనంతరం ఓ కార్మికుడు పూర్తి పెన్షన్ పొందాలంటే 43 ఏళ్ల పాటు పని చేయడంతో బాటు ,సదరు యాజమాన్యం నగదు చెల్లింపులు చేయాల్సి వుంటుంది. 62 ఏళ్లు ఉన్న కార్మికులు మరో రెండేళ్ల పాటు పదవి విరమణ కోసం వేచి చూడాల్సివుంది.

అప్రతిష్ఠాకరమైన ఈ సంస్కరణలను వెనక్కి తీసుకోకుంటే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ఉద్యోగ సంఘాలు హెచ్చరించాయి. జనవరి 31 నాడు 12 లక్షల మంది రోడ్ల మీద కొచ్చి నిరసనల్లో పాల్గొన్నారు. ప్రభుత్వం నిర్బంధాన్ని ఎంతగా ప్రయోగించినా లెక్క చేయకుండా జనం పెద్దయెత్తున కదులుతున్నారు. దీంతో కొన్ని చోట్ల ప్రదర్శకులకు, పోలీసులకు మధ్య హింసాత్మక ఘర్షణలు చెలరేగాయి. లోయిరే రీజియన్‌లోని మోంటార్గిస్‌లో వేలాది మంది వీధుల్లోకి వచ్చి తమ నిరసనను తెలియజేశారు. పారిశుధ్య కార్మికులు కూడా సమ్మెలోకి దిగడంతో పారిస్ వీధుల్లో టన్నుల కొద్దీ చెత్త పేరుకుపోయింది. రైల్వే ట్రాకులన్నీ ఆందోళన జరుపుతున్న కార్మికులతో కిక్కిరిసిపోయాయి. దేశవ్యాప్తంగా రిఫైనరీల్లో సమ్మెలు జరుగుతున్నాయి. రవాణా కార్మికులు, ఉపాధ్యాయులు కూడా సమ్మె చేశారు. పలు యూనియన్లు, వామపక్ష సంస్థల ఆధ్వర్యంలో రవాణా, విద్య, ఇంధన రంగాలకు చెందిన కార్మికులు ఫ్రాన్స్‌లోని ప్రధాన నగరాల్లో భారీ ప్రదర్శనలు చేపట్టారు. తమకు గుర్తున్నంతవరకు ఇవి అతిపెద్ద నిరసన ప్రదర్శనలని ఫ్రెంచ్ విశ్లేషకులు చెప్తున్నారు.

ఫ్రాన్స్ కార్మిక సంఘాల వాదన

ఆర్థిక సంక్షోభం ఇప్పుడు దేశంలో ఏ మాత్రమూ లేదని మాక్రాన్ ప్రభుత్వం బుకాయింపులకు దిగుతోందని ఫ్రెంచ్ కార్మిక సంఘాలు వాదిస్తున్నాయి.. 62 ఏళ్ల నుండి 64 ఏళ్లకు రిటైర్మెంట్ వయో పరిమితిని పెంచడం వల్ల వచ్చే రెండేళ్ల వరకు కేవలం జీతాలిస్తే సరిపోతుంది. అందుకే ..ఈ ప్రతిపాదన అంటున్నాయి. అయితే రిటైర్మెంట్ వయసు పెంచడం ఒకటే కాదు, ,ఆ ముసుగులో కొత్త కార్మిక చట్టాలను తేవాలని ప్రతిపాదించడం కూడా కార్మికుల ఆందోళనలకు ముఖ్య కారణం. ప్రభుత్వ ప్రతిపాదనల ప్రకారం ఈ సెప్టెంబర్ 2023 నుండి 2030 వరకు ప్రతి సంవత్సరం రిటైర్మెంట్ వయస్సు మూడు నెలలు పెరుగుతుంది. అలాగే పూర్తి పెన్షన్ కావాలంటే 43 ఏళ్ల పాటు కార్మికులు పనిచేయాలి. శారీరకంగా లేదా మానసికంగా కష్టతరంగా భావించే ఉద్యోగాలలో ఉన్న కొంతమంది కార్మికులు చాలా మంది శ్రామిక జనాభా కంటే ముందుగానే పదవీ విరమణ చేసే హక్కును కలిగి ఉంటారు. కానీ ఇప్పుడది కష్టమవుతుంది.ఈ కొత్త ప్రతిపాదనలు తక్కువ జీతాలు ఆర్జించే కార్మికుల మీదా, మహిళల మీదా తీవ్రంగా పడుతుంది. ఇప్పుడిప్పుడే కొత్తగా ఉద్యోగాల్లో చేరిన వారికీ ఇది భారంగా మారుతుంది. అందుకే వారి నుంచి ప్రతిఘటన తీవ్రంగా ఉంది.

అధ్యక్షుడు మాక్రాన్ కార్పొరేట్, వ్యాపార వర్గాలకు మేలు చేకూర్చే విధంగా కార్మిక చట్టాలను సవరించాలని చూస్తున్నాడని, ఇప్పటికే కార్పొరేట్ సంస్థల మీద పన్ను తగ్గింపు లాంటి చర్యలు తీసుకున్నాడని కార్మిక సంఘాలు చెపుతున్నాయి. ఇప్పుడు కొత్త చట్టానికి శ్రీకారం చుడితే అది కార్మికులకు అన్యాయం చేసినట్లే అవుతుంది. నిజానికి కొంత కాలం నుండి ఫ్రాన్స్‌లో కార్పొరేట్, భారీ పరిశ్రమల్లో, వ్యాపారాల్లో విదేశీ పెట్టుబడులు గణనీయంగా పెరిగాయి.

గత ఏడాది ఫ్రాన్స్‌లో ఇంధన రంగంలో 19 బిలియన్ యూరోల లాభం వచ్చింది. 2022లో 40 లిస్టెడ్ కంపెనీలు 80 బిలియన్ యూరోలను షేర్ హోల్డర్లకు బోనస్, డివిడెండ్ల రూపంలో పంపిణీ చేశారు. ఇది గాక, ప్రతీ ఏడాది ఫ్రెంచ్ ప్రభుత్వం సుమారు 157 బిలియన్ యూరోలు కార్పొరేట్లకు ప్రోత్సాహకాలుగా అందిస్తున్నాయి. ఫ్రెంచ్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే....కార్పొరేట్ల అడ్డగోలు లాభాలపై పన్నులు విధించి, ఖజానా లోటు లేకుండా చేసుకోవాలి. కార్పొరేట్లకు అడ్డగోలు లాభాలు తెచ్చి పెడుతున్న ఇంధన, బ్యాంకింగ్ రంగాలను జాతీయకరణ చేయాలి. అప్పుడు ప్రభుత్వ ఆదాయానికి ఎటువంటి ఇబ్బందులూ ఉండవు. అంతే తప్ప మెజారిటీ ప్రజలు వ్యతిరేకిస్తున్న పెన్షన్ సంస్కరణలను అమలు చేయకూడదని కార్మిక సంఘ నాయకులు తెగేసి చెప్తున్నారు.

అయితే ...పార్లమెంటు సభ్యుల ఓటింగ్‌తో నిమిత్తం లేకుండా పెన్షన్ సంస్కరణలను దూకుడుగా తీసుకురావడానికి అధ్యక్షుడు మాక్రాన్ తన ప్రత్యేక రాజ్యాంగాధికారాన్ని ఉపయోగించారు. ఫ్రెంచ్ రాజ్యాంగంలో ఉన్న ఆర్టికల్ 49.3 ను కార్మికుల పదవీ విరమణ వయస్సును పెంచడానికి, పూర్తి పెన్షన్ కావాలంటే 43 ఏళ్ల పాటు కార్మికులు పనిచేయాలని, ప్రభుత్వ రవాణా, ఇంధన కార్మికులు కలిగివున్న కొన్ని ప్రత్యేక పెన్షన్ సదుపాయాలు తొలగించడానికి ప్రయోగించారు. ఈ చర్యపై ఉద్యోగ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఫ్రాన్స్ నేషనల్ అసెంబ్లీలోని ఎగువ సభలో పెన్షన్ సంస్కరణల చట్టం ఓటింగ్‌కి పెట్టకుండా బిల్ పాస్ చేయడానికి మాక్రాన్ ప్రభుత్వం ప్రయత్నించిన తరుణంలో హింస ప్రజ్వరిల్లింది !

ఎటువంటి చట్టమైనా....ప్రజాస్వామ్య యుతంగా చర్చకు పెట్టి ఆమోదింపజేసుకోవాలే తప్ప ఏకపక్షంగా రుద్దడమేమిటని కార్మికులు, పెన్షనర్లు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అధ్యక్షుడు మాక్రాన్ మీద రెండు సార్లు అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించారు. అయితే అది వీగిపోయింది. ఫ్రాన్స్ కాంస్టిట్యూషనల్ కౌన్సిల్ పెన్షన్ సంస్కరణలకు దాదాపుగా జై కొట్టడంతో ,ఇదే అదనుగా మాక్రాన్ పెన్షన్ సంస్కరణల చట్టాన్ని ఏప్రిల్ 15న ఆమోదించారు.

ఫ్రాన్స్ అధ్యక్షుని ఏకపక్ష ధోరణిపై ప్రజాకోర్టు లోనే ఈ అంశాన్ని తేల్చుకోవాలని కార్మిక వర్గం భావిస్తోంది. ఇప్పటికే తన ఏకపక్ష ధోరణులతో మాక్రాన్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాడు. ఆయన రేటింగ్ 28%కి పడిపోయినట్లు సర్వే సంస్థలు తెలియచేస్తున్నాయి. 2010లో రిటైర్మెంట్ వయసును 60 నుండి 62 కి పెంచినప్పుడు అప్పటి అధ్యక్షుడు నికోలస్ సర్కోజీ తీవ్ర నిరసనలు ఎదుర్కొని, తదనంతరం తన పదవిని కోల్పోయారు. ఎటువంటి చర్చ లేకుండా, వివాదాస్పదమైన పెన్షన్ సంస్కరణలను అమలు చేయాలని అధ్యక్షుడు మాక్రాన్ చేస్తున్న దుందుడుకు ప్రయత్నాలను ఫ్రెంచ్ ప్రజానీకం నిరసిస్తున్నారు. ఫ్రాన్స్‌లో జరుగుతున్న ఈ పరిణామాల ప్రభావం అటు యూరోపియన్ దేశాల పైనా, ఇటు ఓపిఎస్ (గ్యారంటీ పింఛను పథకం) కావాలని నిరసనలు జరుగుతున్న మన దేశంపై సైతం పడే అవకాశం ఉంది.

పెన్షన్ సంస్కరణలపై జూన్ 6న మరోసారి ఫ్రాన్స్ లో దేశవ్యాప్త పోరాటం

మాక్రాన్ నిరంకుశ అధికారంతో చట్టాన్ని చేసిన తర్వాత కూడా ఫ్రెంచ్ కార్మికవర్గం వెనకంజ వేయలేదు. జూన్ 6న మరోసారి ఫ్రెంచ్ కార్మిక సంఘాలు దేశవ్యాప్త ఆందోళనా దినం ప్రకటించాయి. దాదాపు 14 ఏళ్ల తర్వాత(2009 తర్వాత) మే ఒకటి, 2023న ఫ్రాన్స్‌కి చెందిన 8 కార్మిక సంఘాలు ఒక్క తాటి మీదకి వచ్చి నిరసనల్లో సమరశీలంగా పాల్గొన్నాయి. జూన్ 6న అంతకంటే తీవ్రస్థాయిలో పాల్గొనే పరిస్థితి ఉంది. దీంతో మాక్రాన్ ప్రభుత్వం గడగడ వణికే పరిస్థితి ఏర్పడింది.! ఫ్రెంచ్ కార్మికవర్గం సాగించే పోరాటం నుండి ప్రపంచ వ్యాప్తంగా కార్మికవర్గం స్ఫూర్తి పొంది పోరాటాలను ఉధృతం చేయాలి.

వ్యాస రచయిత - ఉపాధ్యక్షులు, ఎఐఐఇఎ

కవిత్వం

అలసిపోని అజాతశత్రువు

చెమట చుక్కలతోటి పుడమిని తడిపేసి
అవనిపై పచ్చదనాన్ని అలుకుతాడు
ప్రాణమంతా పైరు పైనే పెట్టేసి
ఆశల తీగలను అల్లుకుంటాడు
ఎండిన డొక్కలను ఎగదోసుకుంటూ
బురద నుండి బువ్వను తీసే రైతన్న
నేడు దుఃఖ నదిని ఈదుతున్నాడు

గ్రీష్మంలో వరుణుడు వడగండ్లతో
ఇర్సకపడతాంటే రైతన్న దిగులు పక్షి లా
దిగాలుగా చూస్తున్నాడు
ఆరుగాల కష్టమంతా కళ్ళెదుటే
జల సమాధి అవుతుంటే చంటి పిల్లాడి లా
గుక్క పట్టి రోధిత్తాండు
తరాల నుండి వాళ్ల తలరాతలు మారట్లేదు
సబ్బు బిల్లోడు ,అగ్గి పుల్లోడు, నీళ్ళసుక్కోడు
దర్జాగా ధరలు నిర్ణయించుకుంటాంటే
రైతన్న మాత్రం పరాన్న జీవియై పాకుతున్నాడు
అప్పుల కుహరంలోకి కూరుతున్నాడు

నకిలీ విత్తనపోడు నట్టేట ముంచినా
పురుగు మందులోడు పుట్టి ముంచినా
ఎన్నుకున్న ఏలికలు ఎడారిలో వదిలేసినా
కాలం కసిగా ఎన్ని గాయాలు చేసినా
రైతన్న కొత్త పొద్దయి ఉదయిస్తూనే ఉంటాడు
భవిత కోసం వ్యూహాలను రచిస్తూ
కొత్త కథలను రాస్తూనే ఉంటాడు
అతను అలసిపోని అజాతశత్రువు

తాటిపాముల రమేష్
వరంగల్, ఫోన్ నెం : 7981566031

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

సామాజిక భద్రతా పథకాల పరిధిలోకి 55 కోట్ల మంది: నిర్మల సీతారామన్

న్యూఢిల్లీ: ఊహించని పరిణామాలు, ఆర్థికంగా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు పేదలకు అండగా నిలిచే ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం సామాజిక భద్రతా పథకాలను అందిస్తోందని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాల ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వారికి భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. ఈ మూడు పథకాలు ప్రారంభమై నేటికి 8 ఏళ్ల పూర్తయిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. ఇప్పటి వరకు 55 కోట్ల మంది ఈ పథకాల్లో చేరారని చెప్పారు. "ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు ఆర్థిక సాయం అందించడమే లక్ష్యంగా సామాజిక భద్రతా పథకాలను ప్రవేశపెట్టాం. ఇప్పటివరకు పీఎంజేజేబీవై పథకానికి 16.2 కోట్ల మంది నమోదు చేసుకున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | ఆంధ్రా Andhra | కార్పొరేషన్ Corporation

బెంజ్ సర్కిల్ శాఖ,
సితార టవర్స్, యన్.సి.బి.యన్ కాలని,
విజయవాడ-520010.
ఫోన్: 0866-2496647.

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 54 / 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3 తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంజ్‌సర్కిల్ శాఖ** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **తేది. 02-03-2023** న డిమాండ్ నోటీసు జారీచేసి సదరు నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన బకాయి **రూ. 26,76,400.67** పై (అక్షరాల ఇరవై ఆరు లక్షల డెబ్బై ఆరు వేల నాలుగు వందల అరవై ఏడు పైసలు మాత్రమే). చెల్లించవలసినదిగా ఋణగ్రహీత మరియు హామీదారులు **1) శ్రీ యడ్ల శ్రీను (దరఖాస్తుదారుడు),** తండ్రి: వై సత్యనారాయణ, **2) శ్రీమతి యడ్ల రామలింగేశ్వరి (సహ దరఖాస్తుదారు),** భర్త: యడ్ల శ్రీను, 56-6-10/4, మారుతీ కాలనీ, పటమట, విజయవాడ-10. & ఎఫ్.నెం.301, 2వ అంతస్తు, శ్రీ మారుతీ ప్లాజా, కానూరు, విజయవాడ-7. **3) శ్రీ యడ్ల వంశీ సాయి (దరఖాస్తుదారు-విద్యా రుణం),** తండ్రి: యడ్ల శ్రీను, **4) శ్రీ యడ్ల శ్రీను (సహ-దరఖాస్తుదారు-విద్యా రుణం),** తండ్రి: వై సత్యనారాయణ, 57-12-6/1, ఎఫ్.నెం.236, 2వ అంతస్తు, ప్రియా చిల్డ్రన్ హాస్పిటల్ దగ్గర, న్యూ పి&టి కాలనీ, పంటకాలువ రోడ్, పటమట, విజయవాడ-10. ను కోరియున్నారు.

సదరు మొత్తాన్ని చెల్లించుటలో ఋణగ్రహీతల మరియు తనఖాదారు విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8 తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్తిని దిగువ సంతకందారు **తేది. 09-05-2023** న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన యెడల అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** వారికి బకాయి మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలకు బద్ధులై ఉంటారని ముఖ్యంగా ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, పటమట సబ్ రిజిస్ట్రార్, పెనమలూరు మండలం, కానూరు గ్రామం, ఆర్.యస్.నెం. 18/5, ఆర్.ఎల్.పి.నెం. 96/2011, ఆర్.యస్.నెం.18/5(పి), ప్లాట్ నెం.11, 12, మొత్తం 476.66 చ.గ.లలో గల స్థలం ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** యర్రంశెట్టి దేవి లలితాంబ గారి ఆస్తి-78 చ.అ.లు, **దక్షిణం:** కలిదిండి వెంకాయమ్మ గారి ఆస్తి-55 చ.అ.లు, **పడమర:** దేవరాజుగట్టు నాగ శివకుమార్ & ఇతరుల ఆస్తి-78 చ.అ.లు, **ఉత్తరం:** పంచాయతీ రోడ్డు-55 చ.అ.లు. పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల మధ్య మొత్తం 476.66 చ.గ.లు లేదా 398.54 చ.మీ.లలో గల 38 చ.గ.లు లేదా 31.77 చ.మీ.ల అవిభాజ్య మరియు అనిశ్చితపు ఉమ్మడి వాటా అన్ని సౌలభ్యం హక్కులతో కలదు. **షెడ్యూల్-బి:** యస్.ఆర్.ఓ పటమట, సేల్ డీడ్ నెం.7750/2012, తేది: 05-11-2012 ప్రకారం పైన పేర్కొన్న షెడ్యూల్-ఏ మొత్తం విస్తీర్ణంలో "శ్రీ మారుతి ప్లాజా" పేరుతో మరియు శైలిలో నిర్మించిన అపార్ట్‌మెంట్ 2వ అంస్తులో ఫ్లాట్ నెం.301, శ్రీ యడ్ల రామలింగేశ్వరి, భర్త: వై.శ్రీను గారికి చెందినది ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** ఓపెన్ టూ స్కై, **దక్షిణం:** ఓపెన్ టూ స్కై, **పడమర:** ఓపెన్ టూ స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై (రోడ్డు వైపు). పై నాలుగు సరిహద్దుల మధ్య 746 చ.అ.ల ప్లింత్ ఏరియా, 157 చ.అ.ల కామన్ ఏరియా, & 100 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా మరియు అన్ని సౌలభ్య హక్కులతో.

తేది : 09-05-2023
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

TATA

టాటా క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్‌లిమిటెడ్
రిజిస్టర్డు చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013.
బ్రాంచ్ చిరునామా: 1వ అంతస్తు, ప్లాట్ నెం.3 నుండి 6,ఆటో ప్లాజా, రోడ్‌నెం.3, టైమ్స్ ఆఫ్ ఇండియా ఎదురుగా, బంజారాహిల్స్, హైదరాబాద్-500034

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద)

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) యొక్క నియమాలతో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

రుణ ఖాతా నెం.20634002 &
టిసిఎఫ్ఎల్ఏ0454000010912600: శ్రీ.ఎల్ వెంకటేశ్వర రెడ్డి

ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత/సహ-రుణగ్రహీతకు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సర్ఫేసి చట్టం), (నెం.54 ఆఫ్ 2002) లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసును అనుసరించి **టాటా క్యాపిటల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్** (సెక్యూర్డ్ క్రెడిటర్/టిసిఎఫ్ఎస్ఎల్)కు తాకట్టుపెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టాటా క్యాపిటల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటర్) యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది, దిగువ స్థిరాస్తులను **30 మే, 2023న "ఎక్కడఎలా ఉన్నది & అది అక్కడ అలాగే"** మరియు **"ఉన్నది ఉన్నట్టుగా& రికోర్స్ లేకుండానే"** విక్రయించబడుతుంది.

ఏదైతే, సెక్యూర్డ్ డెట్ రికవరీకి సెక్యూర్డ్ అసెట్ అమ్మకానికి పెట్టబడినది మరియు రుణగ్రహీత& సహ-రుణగ్రహీతలు/హామీదారులు అనగా (1) శ్రీ ఎల్.వెంకటేశ్వర రెడ్డి, తండ్రి శివారెడ్డి, డోర్ నెం.15-6-85/1, రెడ్లబజార్, కొత్త మసీద్, ఓల్డ్ గుంటూరు,-522001 (ఆం.ప్ర); 2) శ్రీమతి లక్కి రెడ్డి నాగలక్ష్మి భర్త, ఎల్.వెంకటేశ్వర రెడ్డి, డోర్ నెం.15-6-85/1, రెడ్లబజార్, కొత్త మసీద్, ఓల్డ్ గుంటూరు,-522001 (ఆం.ప్ర) నుండి సెక్షన్ 13(4) క్రింద తేది.12 జనవరి, 2023 నాటి డిమాండ్‌చేసిన ఆధారంగా రుణ ఖాతా నెం.20634002 (రూ.1,24,90,638.61/-) & టిసిఎఫ్ఎల్ఏ045 4000010912600 (రూ. 23,91,050/-) ఆధారంగా **10.01.2023 నాటికి రూ.1,48,81,688.61/- (రూపాయలు ఒకకోటి నలభైఎనిమిది లక్షల ఎనభైఒకవేల ఆరువందల ఎనభై ఎనిమిది &అరవైఒక పై.మాత్రమే)**ల బకాయి ఉంది.

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏవేని వాయిదాలు/నిలిపివేయుటలో ఏవేని గైర్హాజరులో, సదరు ఆస్తి ఇ-వేలం ద్వారా **సదరు 30 మే, 2023న మ.2.00గం.లకు** విక్రయించబడుతుంది, టిసిఎఫ్ఎస్ఎల్, దీని బ్రాంచ్ ఆఫీసు: 1వ అంతస్తు, ప్లాట్ నెం.3 నుండి 6,ఆటో ప్లాజా, రోడ్‌నెం.3, టైమ్స్ ఆఫ్ ఇండియా ఎదురుగా, బంజారాహిల్స్, హైదరాబాద్-500034 వద్ద కలదు.

ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్‌తో సహా ఆస్తిని కొనుగోలుచేయుటకు సీల్డు ఇ-వేలం సదరు **29 మే, 2023న సా.5.00గం.ల వరకు** టాటా క్యాపిటల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి.

సెక్యూర్డు ఆసెట్ వివరణ	స్వాధీనతా రకం నిర్మాణాత్మక/భౌతిక	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు (రూ.)
షెడ్యూలు ఏ: పత్రం నెం.18017/2006 ఆధారంగా కవరుచేసిన ఆస్తి, టౌన్ సర్వేనెం.507/2లోని 139చ.గ.ల విస్తీర్ణపు పూర్తి స్థలం, గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డివిజన్ జిల్లా, గుంటూరు ఏరియా మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు సిటి, పాత గుంటూరు, రెడ్లబజార్ ఏరియా, మున్సిపల్ పాత వార్డు నెం.6, బ్లాక్ నెం.7, టైన్ సర్వే నెం.507/2, ఏరియా 2-21780చ.అ.లు, 139 చ.గ.ల స్థలం మరియు బిల్డింగ్, దీని మున్సిపల్ పాత అసెస్‌మెంట్ నెం.20130/1, న్యూఅసెస్‌మెంట్ నెం.68637, డోర్ నెం.15-6-85 మరియు సరిహద్దులు: తూర్పు: ఈ ఆస్తి మద్యలో ఉమ్మడి గోడ & ఎల్.శివారెడ్డి ఆస్తి, 89.7అ.లు, దక్షిణం: నాసర్‌అహ్మద్ & ఇతరుల ఆస్తి, 14అ.లు, పడమర: నాసర్‌అహ్మద్ & ఇతరుల ఆస్తి, 89అ.లు, ఉత్తరం: రోడ్డు: 14అ.లు, షెడ్యూల ఏ ఆస్తి యొక్క పూర్తి విస్తీర్ణం: 139చ.గ.లు. **షెడ్యూలు బి:** పత్రం నెం.18163/2006 ఆధారంగా కవరుచేసిన ఆస్తి, **ఐటం నెం.1:** టౌన్ సర్వేనెం.507/2లోని 88చ.గ.ల విస్తీర్ణపు పూర్తి స్థలం, రెడ్లబజార్, గుంటూరు, గుంటూరు ఏరియా మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు మున్సిపల్ పాత వార్డు నెం.6, బ్లాక్ నెం.7, డోర్ నెం.15-6-85/1, మున్సిపల్ పాత అసెస్‌మెంట్ నెం.201301, న్యూ అసెస్‌మెంట్ నెం.68636, సరిహద్దులు: తూర్పు: ఈ ఆస్తి మద్యలో ఉమ్మడి గోడ & ఎల్.శివారెడ్డి ఆస్తి, 89.11 1/2అ.లు, దక్షిణం: నాసర్‌అహ్మద్ & ఇతరుల ఆస్తి, 8.10అ.లు, పడమర: నాసర్‌అహ్మద్ & ఇతరుల ఆస్తి, 89.7అ.లు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు: 8.10 అ.లు. **ఐటం నెం.2:** 30చ.గ.ల పూర్తి విస్తీర్ణంనకుగాను 15చ.గ.ల విస్తీర్ణపు జాయింట్ జజార్ 1/2 కలిగిన ఆస్తి, సరిహద్దులు: తూర్పు: ఖాసీం బీ & ఇతరుల ఆస్తి, 91అ.లు, దక్షిణం: నాసర్‌అహ్మద్ ఆస్తి, 3అ.లు, పడమర: ఎల్.శంకర రెడ్డి ఆస్తి,90.5అ.లు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు: 3 అ.లు. **ఐటం నెం.3:** 10.1/2చ.గ.ల పూర్తి విస్తీర్ణంనకుగాను 5.1/4చ.గ.ల విస్తీర్ణపు జాయింట్ జజార్ 1/2 కలిగిన ఆస్తి, సరిహద్దులు: తూర్పు: నాసర్‌అహ్మద్ ఆస్తి, 3అ.లు, దక్షిణం: నాసర్‌అహ్మద్ ఆస్తి, 31.6అ.లు, పడమర: ఎల్.శంకర రెడ్డి ఆస్తి,3అ.లు, ఉత్తరం: కొంత విస్తీర్ణం ఐటం నెం.1 & ఎల్ శంకరరెడ్డి & ఇతరులకు చెందిన కొంత విస్తీర్ణపు ఆస్తి: 31.6 అ.లు. **పూర్తి విస్తీర్ణం ఐటం 1+2+3 = 108.1/4చ.గ.లు** **షెడ్యూలు ఏ &బి ఆస్తుల పూర్తి విస్తీర్ణం: 247.1/4 చ.గ.లు.**	వరకు	Rs. 1,24,00,000/- (ఒక కోటి ఇరవై నాలుగు లక్షల రూపాయలు మాత్రమే)	Rs. 12,40,000/- (పన్నెండు లక్షల నలభై వేల రూపాయలు మాత్రమే)

అమ్మకానికి పెట్టబడే ఆస్తి యొక్క వివరణ షెడ్యూల్‌లో ఉంది. పైన వివరించిన విధంగా సురక్షితమైన ఆస్తి లోపల మరియు లోపల ఏదైనా పడి ఉంటే కదిలే వస్తువులు/హౌస్ హోల్డ్ ఇన్వెంటరీ, వేలం విక్రయ నోటీసులో ప్రత్యేకంగా వివరించబడినంత వరకు సురక్షిత ఆస్తితో పాటు అమ్మకానికి అందుబాటులో ఉండవు. పైన పేర్కొన్న విధంగా చెల్లించాల్సిన మొత్తం, వడ్డీ మరియు ఖర్చులు (అమ్మకం ఖర్చుతో సహా) 'అధీకృత అధికారికి టెండర్ చేసినట్లయితే లేదా అటువంటి సురక్షితమైన రుణం, వడ్డీ మరియు ఖర్చులు ఉన్నాయని అతని సంతృప్తికి రుజువు ఇచ్చినట్లయితే, అమ్మకం కూడా నిలిపివేయబడుతుంది. చెల్లించబడింది. విక్రయంలో, సాధారణంగా ప్రజలు తమ టెండర్‌ను వ్యక్తిగతంగా సమర్పించడానికి ఆహ్వానించబడతారు. ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి, ఈ విక్రయానికి సంబంధించి ఏదైనా విధిని నిర్వర్తించకూడదు, అయితే, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా విక్రయించబడిన ఆస్తిపై ఏదైనా వడ్డీ కోసం వేలం వేయకూడదు, సంపాదించకూడదు లేదా సంపాదించడానికి ప్రయత్నించకూడదు. అనునది సర్ఫేసి చట్టం, 2002 ప్రకారం నిర్దేశించబడిన నియమాలు/షరతులకు లోబడి ఉంటుంది. ఇ-వేలం పోర్టల్ https://disposalhub.com ద్వారా **30 మే 2023న మ.2.00 నుండి 3.00 గంటల మధ్య** 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో జరుగుతుంది. ప్రతి. ఆస్తి కొనుగోలు కోసం సమర్పించిన అన్ని బిడ్‌లను క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ వారిపేరున హైదరాబాద్ వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పైన పేర్కొన్న విధంగా ఎర్నెస్ట్ మనీతో జతచేయబడతాయి. ఆస్తిని తనిఖీ **19 మే 2023న ఉదయం 11.00 నుండి సా. 5.00 గంటల మధ్య** చేయవచ్చు. గమనిక: ఆసక్తిగల బిడ్డరుదారులు **అధీకృత అధికారి శ్రీ. పి. మధవ్.,** ఇమెయిల్ ఐడి p.madhav@tatacapital.com మరియు మొబైల్ నెం.+91 9160126699. అమ్మకపు విరణాత్మక నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా, https://bit.ly/44yMPLU, లేదా అధీకృత అధికారి లేదా సర్వీస్ ప్రొవైడర్- నెక్స్‌జెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారిని సంప్రదించండి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 10-05-2023

సం/- అధీకృత అధికారి
టాటా క్యాపిటల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్

ధాన్యం కొనుగోళ్లలో
అవినీతి ఆపలేకపోతే సెలవుపై వెళ్లండి

- ధర్నాలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు



ప్రజాశక్తి - పాలకొల్లు (పశ్చిమగోదావరి జిల్లా)

పశ్చిమగోదావరి జిల్లాలో రైతుల నుంచి ధాన్యం అమ్మకాల్లో సొమ్ము గుంజుతున్న మిల్లర్ల దోపిడీని జిల్లా కలెక్టర్ ఆపలేకపోతే సెలవులో వెళ్లాలని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు డిమాండ్ చేశారు. వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేలు చెల్లించాలని స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఇన్‌ఛార్జి ఆర్‌డిఒ దాసి రాజుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, రాజప్రస్థానం ఒత్తిడి మేరకు రైతుల నుంచి మిల్లర్లు సొమ్ము వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ధాన్యం అమ్మకాల్లో అవినీతి నుంచి రైతులను కలెక్టర్ కాపాడాలని, లేకపోతే సెలవుపై వెళ్లాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఏటిగట్ల నుంచి మట్టి రాత్రి సమయంలో దారుణంగా తరలిస్తున్నారని, ఎన్ని ఆందోళనలు చేస్తున్నా చర్యలు లేవని, ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల సొమ్మును దోచేస్తున్న వారిపై కనీసం ఐఎఎస్ అధికారులు కూడా చర్యలు తీసుకోకపోతే ఎలాగని ప్రశ్నించారు. ఇప్పటికే అక్రమాలకు పాల్పడిన ఏడుగురు మిల్లర్లపై చర్యలు తీసుకున్నామని, రుజువైతే మిగిలిన వారిపైనా చర్యలు తీసుకుంటామని ఆర్‌డిఒ హామీ ఇచ్చారు. ఈ ఆందోళనలో ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, టిడిపి నేతలు పెచ్చెట్టి బాబు, జివి, కడలి గోపి తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

తహశీల్దార్ కార్యాలయం వద్ద టిడిపి నేతలతోపాటు రైతులు, పోలీసుల నడుమ మంగళవారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ ఆధ్వర్యంలో ధర్నా సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలోకి రైతులను అనుమతించలేదు. రైతులను పట్టణ సిఐ రాంబాబు అడ్డుకున్నారు. దీనిపై నిమ్మల అభ్యంతరం వ్యక్తం చేస్తూ రైతుల బాధలు చెప్పుకుంటే అడ్డుకోవడానికి మీరెవరంటూ ప్రశ్నించారు. దీంతో పోలీసులు, రైతుల మధ్య వాగ్వివాదం, తోపులాట చోటుచేసుకుంది. ఈ సమయంలో నిమ్మల, అంగర ఉరితాళ్లు మెడలో వేసుకుకోగా దాన్ని పోలీసులు అడ్డుకున్నారు. నరసాపురం ఇన్‌ఛార్జి ఆర్‌డిఒ దాసి రాజు అక్కడికి రావడంతో ఆయనకు వినతిపత్రం సమర్పించేందుకు పోలీసులు అనుమతిచ్చారు..

అయ్యో...ఎంత కష్టం !

- కోటా బియ్యం కోసం పాట్లు
- 90 ఏళ్ల వయసులో 1.5 కిలోమీటర్ల నడక

జైపూర్ : ఆమె పేరు కాలీ జెనా. వయసు 90 సంవత్సరాలు. కాలికి కళ్ళు చాపుకున్న ఈ వయసులోనూ ప్రజాపంపిణీ పథకం ద్వారా తనకు రావాల్సిన కోటా బియ్యం కోసం కర్రపోటుతో ఒకటిన్నర కిలోమీటర్ల దూరం నడుస్తోంది. జైపూర్‌లోని బంధాసాహి ప్రాంతానికి చెందిన ఈ వృద్ధురాలు ప్రతి నెలా ఇలా శ్రమ పడుతూ అలేకుండ్ గ్రామంలోని రేషన్ డీలర్ దుకాణానికి వెళ్లాల్సి వస్తోంది. ఎండొచ్చినా, వానొచ్చినా ఆమె తిప్పలు మాత్రం తప్పడం లేదు. భర్త చనిపోయిన తర్వాత మూడున్నర దశాబ్దాలుగా ఆమె ఓ పూరిగుడిసెలో జీవనం సాగిస్తోంది. ఆమెకు ఓ కుమారుడు ఉన్నప్పటికీ తన కుటుంబంతో వేరుగా నివసిస్తున్నాడు. ఒంటరితనం, వృద్ధాప్యం, అనారోగ్యం కారణంగా ఏ పనీ చేయలేని తనకు ప్రభుత్వం ఇచ్చే ఐదు కిలోల కోటా బియ్యమే ఇప్పుడు జీవనాధారం. కాళీ కష్టం చూసి చలించిపోయిన స్థానికులు, ప్రతి నెలా ఆమె ఇంటికే వచ్చి బియ్యం అందించే ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అయితే అధికారులెవ్వరూ వారి మొర ఆలకించడం లేదు.

మణిపూర్‌లో శాంతి భద్రతలను పునరుద్ధరించండి

గవర్నర్‌కు వామపక్ష నాయకుల విజ్ఞప్తి

ఇంఫాల్ : మణిపూర్‌లో శాంతి భద్రతలను పునరుద్ధరించాలని గవర్నర్ అనసూయ యూకీకి వామపక్ష నాయకులు విజ్ఞప్తి చేశారు. గవర్నర్‌ను వామపక్ష నాయకులు కలుసుకున్నారు. రాష్ట్రంలో సాధారణ పరిస్థితిని పునరుద్ధరించడానికి, సామరస్యపూర్వకమైన పరిష్కారాన్ని తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సహాయక శిబిరాల్లో తలదాచుకుంటున్న దాదాపు 50 వేల మందికి పునరావాసం కల్పించాలని, అవసరమైన సామాగ్రిని పంపిణీ చేయాలని అభ్యర్థించారు. వీరి భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గవర్నర్‌తో భేటీ అయిన వారిలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శాంతా, కార్యదర్శివర్గ సభ్యులు శరత్ సలాం, సిపిఐ నాయకులు ఎల్.సోటిన్‌కుమార్, ఆరికె అముసాన, ఆర్‌ఎస్‌పి నాయకులు కంజమ్ మనోరంజన్, ఎఐఎఫ్‌బి నాయకులు కోంద్రమ్ జ్ఞానేశ్వర్ ఉన్నారు.

నేడు విజయవాడలో సంతకాల సేకరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్‌ను అరెస్ట్ చేయాలని కోరుతూ బుధవారం విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియం వద్ద విద్యార్థి, యువజన, మహిళా సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బి ప్రభావతి, డి రమాదేవి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

రాహుల్ గాంధీకి ఢిల్లీ యూనివర్సిటీ నోటీసులు

న్యూఢిల్లీ: కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీకి ఢిల్లీ యూనివర్సిటీ నోటీసులు జారీ చేయనుంది. భవిష్యత్తులో అధికారుల అనుమతి లేకుండా యూనివర్సిటీలోకి ప్రవేశించకుండా నోటీసులు ఇవ్వనున్నట్లు రిజిస్ట్రార్ వికాస్ గుప్తా తెలిపారు. గత శుక్రవారం రాహుల్ గాంధీ యూనివర్సిటీలోని పీజీ మెన్స్ హాస్టల్‌కు వెళ్లారు. అక్కడ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ నేపథ్యంలో అనుమతి లేకుండా, ప్రొటోకాల్ పాటించకుండా రాహుల్ గాంధీ హాస్టల్‌కు రావడం విద్యార్థుల భద్రతను ప్రమాదంలోకి నెట్టివేసేనని యూనివర్సిటీ వర్గాలు ఆరోపించాయి. "హాస్టల్‌కు రాహుల్ గాంధీ రావడం పూర్తిగా అనధికారం. ఆ సమయంలో చాలా మంది విద్యార్థులు భోజనం చేస్తున్నారు. ఇలాంటి చర్యలు ఏ మాత్రం సహించబోం. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా రాహుల్ గాంధీకి నోటీసులు ఇస్తాం. ఈ తరహా ఘటనలతో విద్యార్థుల భద్రత ప్రమాదంలో పడవచ్చు" అని రిజిస్ట్రార్ వికాస్ గుప్తా తెలిపారు. ఈ చర్యను కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్‌ఎస్‌యుఐ తప్పుబట్టింది. రాహుల్ గాంధీపై చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీ అధికారులకు కొందరు ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించింది. అయితే, ఈ వ్యాఖ్యలను రిజిస్ట్రార్ ఖండించారు. "యూనివర్సిటీ అధికారులకు ఎలాంటి ఒత్తిడిలు లేవు. ఇది పూర్తిగా క్రమశిక్షణకు సంబంధించిన అంశం" అని వ్యాఖ్యానించారు.

కునో నేషనల్ పార్క్‌లో మరో చీతా మృతి

భోపాల్ : మధ్యప్రదేశ్‌లోని కునో నేషనల్ పార్క్‌లో మరో చీతా మరణించింది. దక్షిణాఫ్రికా నుంచి తరలించిన ఆడ చిరుత దక్ష పార్క్ లోపల ఇతర చీతాలతో పోరాడుతూ మత్యువాతన పడింది. వాయు, అగ్ని అనే పిలిచే ఇతర చీతాలతో తలపడుతూ దక్ష మరణించిందని పార్క్ వర్గాలు తెలిపాయి. దక్షిణాఫ్రికా, నమీబియా నుంచి తీసుకువచ్చిన చీతాలను కునో నేషనల్ పార్క్‌లో ఉంచగా దక్ష మృతితో అప్పటివరకూ మూడు చిరుతలు మరణించాయి. గత ఏడాది నేషనల్ పార్క్‌కు 20 చీతాలను తీసుకురాగా మార్చి, ఏప్రిల్‌లో రెండు చిరుతలు మరణించాయి. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న చీతా సషా ఈ ఏడాది మార్చిలో మరణించింది. భారత్‌కు తీసుకువచ్చినప్పటి నుంచి సషా అనారోగ్యంతో బాధపడుతున్నది. ఇక నేషనల్ పార్క్‌లో అస్వస్థతకు లోనైన మరో చీతా ఈ ఏడాది ఏప్రిల్‌లో చికిత్స పొందుతూ మరణించింది. కాగా నమీబియా నుంచి వచ్చిన ఎనిమిది చీతాలను గత ఏడాది సెప్టెంబర్‌లో ప్రధాని నరేంద్ర మోడీ కునో నేషనల్ పార్క్‌లోని స్పెషల్ ఎన్‌క్లోజర్‌లోకి విడుదల చేశారు. ఫిబ్రవరిలో దక్షిణాఫ్రికా నుంచి 12 చీతాలను దేశంలోకి భారత్ స్వాగతించింది. కునో నేషనల్ పార్క్‌కు తరలించేందుకు ముందు చీతా రెండవ బ్యాచ్ గ్వాలియర్‌లోని ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో ల్యాండయ్యాయి.

సారవకోటలో జంట హత్యలు

మహిళ, ప్రియుడు దారుణ హత్య

ప్రజాశక్తి-శ్రీకాకుళం ప్రతినిధి

సారవకోట మండలం కోదాడ పనసలో జంట హత్యలు మంగళవారం ఆ ప్రాంతంలో కలకలం రేపాయి. ఈ ఘటనలో ఆ గ్రామానికి చెందిన ఎర్రమ్మ (38), సంతోష్ కుమార్ (26) మృతి చెందాడు. వివాహేతర సంబంధాల నేపథ్యంలో ఈ హత్యలు జరిగినట్లు తెలుస్తోంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు కోదాడ పనసకు చెందిన వెలమల భాస్కరరావు ఉపాధి కోసం ఇతర ప్రాంతానికి వలస వెళ్లాడు. అతని భార్య ఎర్రమ్మతో అదే గ్రామానికి చెందిన ముద్దాడ రామారావుకు పరిచయమైంది. ఇదే సమయంలో అదే గ్రామానికి చెందిన సంతోష్‌కుమార్ (26)తో ఎర్రమ్మ చనువుగా ఉంటోంది. దీన్ని తట్టుకోలేకపోయిన రామారావు ఇద్దరిపై కక్ష పెంచుకుని వారిని హతమార్చేందుకు పథకం వేశాడు. మంగళవారం సాయంత్రం ఎర్రమ్మ పొలానికి వెళ్లడాన్ని గమనించిన రామారావు ముందుగా వేసుకున్న ప్లాన్ ప్రకారం వెనుక నుంచి వెళ్లి కత్తితో మెడపై నరికాడు. అక్కడ్నుంచి బయలుదేరి స్థానికంగా ఉన్న వంశధార కాలువలో స్నానం చేస్తున్న సంతోష్‌కుమార్ మెడపై కత్తితో నరకడంతో అక్కడిక్కడే కుప్పకూలిపోయాడు. ఘటనా సమాచారాన్ని తెలుసుకున్న సిఐ డి.రాము సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. క్లూస్ టీమ్ చేరుకుని పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వయసు నాకు అడ్డంకి కాదు : బైడెన్

వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష పదవికి మళ్లీ పోటీచేయాలనుకొంటున్న ఎనభై ఏళ్ల జో బైడెన్ తన పదవీ బాధ్యతల నిర్వహణకు వృ'ద్ధాప్యం అడ్డుకాబోదని అంటున్నారు. వయసుతో వచ్చిన అనుభవం, వివేకం దేశాధ్యక్షునిగా రాణించడానికి తోడ్పడతాయని ఉద్ఘాటిస్తున్నారు. బైడెన్ 2024 ఎన్నికల్లో డోనాల్డ్ ట్రంప్‌ను మళ్లీ ఎదుర్కొనే అవకాశం ఉంది.వచ్చే అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వం కోసం ట్రంప్‌తో పోటీపడుతున్న భారత సంతతి మాజీ గవర్నర్ నిక్కీ హేలీ కూడా బైడెన్ వయసును పదేపదే ఎత్తిచూపుతున్నారు. బైడెన్ రెండోసారి అధ్యక్షుడైతే 86 ఏళ్లవరకు ఆ పదవిలో ఉంటారనే అంశాన్ని గుర్తుచేస్తున్నారు. నిరుడు మధ్యంతర ఎన్నికల సందర్భంగా జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో 57శాతం ఓటర్లు అధ్యక్షుడిగా పనిచేయడానికి కావలసిన మానసిక స్థిరత్వం, పటుత్వం బైడెన్‌కు ఉన్నాయా అని సందేహించారు.

ICICI Home Finance | **కార్పొరేట్ కార్యాలయం:** ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అందేరి -కుర్లా రోడ్, అందేరి (ఈస్ట్), ముంబాయి-400059, ఇండియా
శాఖ కార్యాలయం: సుప్రియ టవర్స్, 1వ అంతస్తు, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002

[రూల్ 8(6)కు నిబంధన చూచుట]

స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యురిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ ది సెక్యురిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యురిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.
సెక్యుర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖపెట్టిన/చార్జ్‌చేసిన స్థిరాస్తిని, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి ద్వారా లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతిన" మరియు "ఏదిఏమైనా ఆవిధంగా" విక్రయించబడునని సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

క్ర. సం	రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్ధ వారసులు. లోను ఖాతా నం.	ఏవైనా తెలిసిన రుణభారాలతో సెక్యుర్డ్ అస్సెట్(ల) వివరాలు	మొత్తం బకాయిలు	రిజర్వ్ ధర/ బయానా మొత్తం	ఆస్థి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	కొల్లూరు పద్మావతి (రుణగ్రహీత), కొల్లూరు పవన్ కుమార్ (సహ రుణగ్రహీత) లోను ఖాతా నం.: **NHVJW00001275104**	ఫ్లాట్ నం.01 2వ అంతస్తు లక్ష్మి వార్డు నం.3 పాత వార్డు నం.02 బ్లాక్ నం.1, పురం గుంటూరు ఎన్ఎ 5-87-96 టిఎస్ నం.304 గుంటూరు-522036	Rs. 1,06,20,467/- April 27, 2023	Rs. 52,75,044/- / Rs. 5,27,510/-	May 25, 2023 11:00 AM- 03:00 PM	May 29, 2023 02:00 PM- 03:00 PM

మా వేలం ఏజెన్సీ గ్లోబ్‌టెక్ వెబ్‌సైట్ **(URL Link-https://BestAuctionDeal.com)** మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. 26 మే, 2023న సా.5.00 గం.లలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించుటకు తనాఖదారులు/నోటీసు ఇవ్వడమైనది లేకపోతే ఈ సెక్యుర్డ్ అస్సెట్స్ పైన షెడ్యూల్ ప్రకారం విక్రయించబడును.
కాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్న ఇ చూచుట) ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సుప్రియ టవర్స్, 1వ అంతస్తు, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002 లేదా 26 మే, 2023న సా.04:00 గం.లలోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే అప్పుడు టెండర్ డాక్యుమెంట్‌ల యొక్క సంతకంచేసిన కాపీ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సుప్రియ టవర్స్, 1వ అంతస్తు, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002 లేదా 26 మే, 2023న సా.05:00 గం.లలోపు దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడడ్-ఆక్షన్" పేరిట ఏదైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి గుంటూరు వద్ద చెల్లించాలి.
తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా టెండర్ల దాఖలు, 7021072869 మీద ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను లేదా మా సేల్స్ అండ్ మార్కెటింగ్ పాట్నర్ నెక్సెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ను దయచేసి సంప్రదించండి.
ఆధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్ని బిడ్‌లు లేదా ఏదైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం వివరాణత్మక నియమాలు మరియు షరతులు, **https://www.icicihfc.com/** దయచేసి చూడండి..

తేది: 10 మే, 2023
ప్రదేశం: గుంటూరు

ఆధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

IKF FINANCE

ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్
ప్రధాన కార్యాలయం: నెం.40-1-144, కార్పోరేట్ సెంటర్, ఎం.జి.రోడ్, విజయవాడ-520 010.
బ్యాంక్ యొక్క ఇమెయిల్ ఐడి: auctions@ikffinapp.com, ఫోన్ నెం.: 0866-2474633/644

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు

అనుబంధం-IV-ఎ [రూల్ 8(6)కు నిబంధన చూడండి]

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు.
సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా **ది ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు తాకట్టుపెట్టిన/చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తిని, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకోబడి, దిగువ పేర్కొన్న పట్టికలో రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి **ది ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క మిగిలిన బకాయిలు తిరిగిరాబట్టుకొనుటకు ఇ-వేలంలో **"ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతి ప్రకారం"** మరియు **"ఏది ఎక్కడ ఉందో ఆ విధంగా"** అమ్మబడును. రుణగ్రహీతలు మరియు హామీదారుల వివరాలు, బకాయి ఉన్న మొత్తం, స్థిరాస్తి యొక్క సంక్షిప్త వివరణ మరియు దానిపై తెలిసిన రుణభారాలు, స్వాధీనతా రకం, రిజర్వ్ ధర మరియు ధరావత్తు, వేలం తేదీ మరియు సమయం వివరాలు కూడా దిగువ ఇవ్వబడినవి.

రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారుల పేరు: (1) మెసర్స్ ఆకాంక్ష ఫైనాన్స్, ప్రతినిధియైన దీని ప్రొప్రైటర్ శ్రీ గుర్రం వెంకటేశ్వరరావు, డోర్ నెం.24-15-54, 2వ లేన్, బావాజీ పేట, విజయవాడ-520003. **2) శ్రీ గుర్రం వెంకటేశ్వరరావు,** డి.నెం.20-10/3-73, శ్రీనగర్, 3వలేన్, ముత్యాలంపాడు, సత్యనారాయణపురం, విజయవాడ-520011. **3) శ్రీమతి. గుర్రం ఉమామహేశ్వరి దేవి, భర్త గుర్రం వెంకటేశ్వరరావు,** డి.నెం.21-10/3-73ఎ, శ్రీ నగర్, 3వలేన్, ముత్యాలంపాడు, సత్యనారాయణపురం, విజయవాడ-520011.

13(2) డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: రూ.1,08,31,622/- (రూపాయలు ఒకకోటి ఎనిమిది లక్షల ముప్పైఒకవేల ఆరువందల ఇరవైరెండు మాత్రమే) (సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోపు ఒప్పంద రేటు వద్ద తదుపరి వడ్డీతో 02.09.2022 నాటికి సంబంధిత రుణ ఖాతా నెం.లు **ఎల్ఎన్-138435**

డిమాండ్ నోటీసు తేదీ: 07-04-2022 — **భౌతిక స్వాధీనతా తేదీ: 18-04-2023**

ఆస్తి యొక్క వివరణ

గన్నవరం సబ్ రిజిస్ట్రీ లిమిట్స్‌లోపుగల కేసరపల్లి గ్రామపంచాయతీ, గన్నవరం మండలం, క్రిష్ణ జిల్లా వద్దగల ఖాళీ ప్లాట్ నెం.6, పాత డోర్ నెం.82/1, 83/2, సమీపంలోని డోర్ నెం.14-19 మరియు న్యూ ఆర్.ఎస్.నెం.82/బి, ప్లాట్ నెం.6, సైట్ యొక్క 762.66చ.గ.ల విస్తీర్ణం మొత్తం భాగం. **సరిహద్దులు:** తూర్పు: ప్లాట్ నెం.13& 14, 66.00అ.లు, దక్షిణం: ప్లాట్ నెం.5, 85అ.లు, పడమర: చీమలవాగు డొంక రోడ్, 66అ.లు, ఉత్తరం: ప్లాట్ నెం.7, 123అ.లు.

రిజర్వు ధర: రూ.38,00,000/-; ధరావత్తు: రూ.3,80,000/-

బిడ్ పెంపుదల: రూ.25,000/- మరియు సదరు మల్టిపుల్‌లో.
ధరావత్తు దాఖలుకు చివరి తేదీ: 13 జూన్, 2023 & సమయం: ఉ.10.00గం.ల నుండి సా.05.00గం.ల వరకు
వేలం తేదీ& సమయం: 14 జూన్, 2023 & సమయం: ఉ.11.00 నుండి మ.12.00 వరకు.

రుణభారాలు తెలిసినవి: తెలియదు	https://www.bankeauctions.com లింక్‌ని చూడండి

ధరావత్తు వివరాలు (ఈఎండి) వివరాలు: ఇఎండి మొత్తాన్ని ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా ఇక్కడ పేర్కొన్న ఖాతా వివరాలకు జమా చేయాలి: **ఖాతా నెం.: 11520200015059,** IFSC: FDRL0001152, **బ్యాంక్ పేరు: ది ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్: గవర్నర్‌పేట్ విజయవాడ-520002.** No LIEN A/C (ఆఫీస్ ఖాతా).

సంప్రదింపు వ్యక్తి మరియు తనిఖీచేయు తేదీ: శ్రీ డి.శ్రీనివాస రావు, మొబైల్ నెం.9866509585.
ఏదేని పనిరోజున **తేదీ.22.05.2023 నుండి 27.05.2023 వరకు సమయం: ఉ.9.30 గం.ల నుండి సా.4.00 గం.ల మధ్య.**
విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి **ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్** వెబ్‌సైట్: https://auctions@ikffinapp.com లింక్‌ని చూడండి.

తేదీ: 09-05-2023, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్

IKF FINANCE

ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్
ప్రధాన కార్యాలయం: నెం. 40-1-144, కార్పోరేట్ సెంటర్, ఎం.జి.రోడ్, విజయవాడ-520 010.
బ్యాంక్ యొక్క ఇమెయిల్ ఐడి: auctions@ikffinapp.com, ఫోన్ నెం.: 0866-2474633/644

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు

అనుబంధం-IV-ఎ [రూల్ 8(6)కు నిబంధన చూడండి]

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు **ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు తాకట్టు/చార్జ్‌చేయబడినవి, వాటిని **ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిచేత భౌతికంగా స్వాధీనంచేసుకోబడినవి, పట్టికలో పేర్కొన్న రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి **ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు మిగతా బకాయిలను రాబట్టుట కొరకు ఇ-వేలంలో **"ఎక్కడ ఏది", "ఎలా ఉన్నది అక్కడనే"** మరియు **"అది అలాగే"** ప్రాతిపదికన విక్రయించబడుతుంది. రుణగ్రహీతలు మరియు హామీదారుల వివరాలు, బకాయి మొత్తాలు, స్థిరాస్తి సంక్షిప్త వివరణ మరియు వాటిపై తెలిసిన రుణభారాలు, స్వాధీనం విధానం, రిజర్వు ధర మరియు ధరావత్తు, వేలం తేది& సమయం అనునవి క్రింద ఇవ్వబడినవి:

రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారుల పేరు: (1) మెసెర్స్. శ్రీ.రాజారాం కన్‌స్ట్రక్షన్స్, దీని మేనేజింగ్ పాట్నర్ ద్వారా ప్రాతినిధ్యం, శ్రీ. వెంకట నగేష్ మలినేని, 2. శ్రీ.వెంకట నగేష్ మలినేని, తండ్రి.రామ మోహన, ఇరువురి నివాసం: డో.నం.57/14/22ఎ-2, ప్లాట్ నం.67, రోడ్డు నం.1, వి.వి.రావు వీధి, పటమట, విజయవాడ-520010, 3. మెసెర్స్. శ్రీ రజారాం కన్‌స్ట్రక్షన్స్, దీని మేనేజింగ్ పాట్నర్ ద్వారా ప్రాతినిధ్యం, శ్రీ.కోనేరు వెంకట జగన్నాథ్, 4. శ్రీ. కోనేరు వెంకట జగన్నాథ్, తండ్రి. రాజారామ్ మోహనరావు, ఇరువురి నివాసం : ప్రస్తుత చిరునామా: ఫ్లాట్ నం.208, శ్రీ.రామలింగయ్య రెసిడెన్సీ, ఆర్‌టిసి కాలనీ, పటమట, విజయవాడ.

13(2) క్రింద డిమాండ్ నోటీసు యొక్క తేది& మొత్తాలు: రుణ ఖాతా నం.లు: ఎల్ఎన్-124949, 140441, 156457, 159117, 187576, 124875, లో, 15.02.2022 నాటికి రూ.5,55,38,891/- (ఐదు కోట్ల యాభై ఐదు లక్షల ముప్పై ఎనిమిది వేల ఎనిమిది వందల తొంభై ఒక రూపాయలు మాత్రమే) వాటిపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా చెల్లించాలి.

డిమాండ్ నోటీసు తేది: 17.03.2022 — **భౌతిక స్వాధీనతా తేది: 12.04.2023**

ఆస్తి యొక్క వివరణ

కృష్ణాజిల్లా, కంకిపాడు సబ్ రిజిస్ట్రీ పరిధి, పెనమలూరు మండలం, గంగూరు గ్రామం వద్ద ఉన్న సైట్ మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ ఆర్.ఎస్.నం.258, మూల్యాంకనం నం.1031, డో.నం.6-18, విస్తీర్ణం 2420 చ.గ.లు. లేదా సమానమైన 2032.80 చ.మీ.లు. గోడౌన్ తో 7820 చ.అ.లు. ఉన్న హద్దులు: తూర్పు: వి. వెంకట రంగారావు మరియు కృష్ణారావు యొక్క ఆస్తి, దక్షిణం: బందార్ కాలవ కట్ట, పడమర: ఎమ్.వెంకట రమేష్ యొక్క ఆస్తి, ఉత్తరం: రోడ్డు.

రిజర్వు ధర: రూ.4,00,00,000/-; ధరావత్తు (ఇఎండి): రూ.40,00,000/-

బిడ్ పెంపుదల: రూ.1,00,000/- మరియు సదరు మల్టిపుల్‌లో.
ధరావత్తు దాఖలుకు చివరి తేదీ: 14 జూన్, 2023 & సమయం: ఉ.10.00గం.ల నుండి సా.05.00గం.ల వరకు
వేలం తేది & సమయం: 15 జూన్, 2023 & సమయం: ఉ.11.00 నుండి మ.12.00 వరకు.

రుణభారాలు తెలిసినవి: తెలియదు	https://www.bankeauctions.com లింక్‌ని చూడండి

ధరావత్తు వివరాలు (ఈఎండి) వివరాలు: ఇఎండి మొత్తాన్ని ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా ఇక్కడ పేర్కొన్న ఖాతా వివరాలకు జమా చేయాలి: **ఖాతా నెం.: 11520200015059,** IFSC: FDRL0001152, **బ్యాంక్ పేరు: ది ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్: గవర్నర్‌పేట్ విజయవాడ-520002.** No LIEN A/C (ఆఫీస్ ఖాతా).

సంప్రదింపు వ్యక్తి మరియు తనిఖీచేయు తేదీ: శ్రీ డి.శ్రీనివాస రావు, మొబైల్ నెం.9866509585.
ఏదేని పనిరోజున **తేదీ.22.05.2023 నుండి 27.05.2023 వరకు సమయం: ఉ.9.30 గం.ల నుండి సా.4.00 గం.ల మధ్య.**
విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి **ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్** వెబ్‌సైట్: https://auctions@ikffinapp.com లింక్‌ని చూడండి.

తేదీ: 09-05-2023, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్

ICICI Home Finance | కార్పొరేట్ ఆఫీసు : ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అందేరి - కుర్ల రోడ్, అందేరి (తూర్పు), ముంబాయి-400059, ఇండియా
బ్రాంచ్ ఆఫీసు : 1వ అంతస్తు, యూనిట్ నెం.5, శ్రీధర్స్ క్రిష్ణ టవర్స్, డోర్ నెం. 26-15-27, ఎఫ్ఎఫ్ 5-6 ఇస్కోన్ సిటీ, నెల్లూరు సిటీ - 524004
బ్రాంచ్ ఆఫీస్: 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మహాత్మా గాంధీ రోడ్, చంద్రమౌళిపురం, విజయవాడ- 520010

[రూల్ 8(6)కు నిబంధన చూచుట]

స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యురిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ ది సెక్యురిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యురిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.
సెక్యుర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖపెట్టిన/చార్జ్‌చేసిన స్థిరాస్తిని, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతిన" మరియు "ఏదిఏమైనా ఆవిధంగా" విక్రయించబడునని సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

క్ర. సం	రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్ధ వారసులు. లోను ఖాతా నం.	ఏవైనా తెలిసిన రుణభారాలతో సెక్యుర్డ్ అస్సెట్(ల) వివరాలు	మొత్తం బకాయిలు	రిజర్వ్ ధర/ బయానా మొత్తం	ఆస్థి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	కట్టమూరి ఏడుకొండలు (రుణగ్రహీత) కట్టమూరి కీర్తి (సహ-రుణగ్రహీత) కట్టమూరి ప్రమీల (సహ-రుణగ్రహీత) రుణ ఖాతా నెం. **LHGTR00001336732 & LHGTR00001336715**	ఫ్లాట్ నెం. జి1 గ్రౌండ్ ఫ్లోర్ కాకుమాను టవర్స్ ఎస్‌వికె డెవలపర్స్ డోర్ నం. 522ఎ ప్లాట్ నెం. 7,8,9,10 నరసరావుపేట గుంటూరు ఆంధ్రప్రదేశ్- 522601.	Rs. 21,94,598/- April 27, 2023	Rs. 20,99,925/- / Rs. 2,10,000/-	May 25, 2023 11:00 AM- 03:00 PM	May 29, 2023 02:00 PM- 03:00 PM
2.	పెరుమాళ్లపల్లి సురేష్ (రుణగ్రహీత) పెరుమాళ్లపల్లి సోనీ (సహ రుణగ్రహీత) లోన్ ఖాతా నెం. **LHVJW00001378764**	ఫ్లాట్ నెం.402, బ్లాక్- ఎ, ఫోర్త్ ఫ్లోర్, ట్రెండెస్ట్ టవర్స్ నందిగామ పిన్ 51175 834/3 నందిగామ ఆంధ్రప్రదేశ్- 521185	Rs. 26,85,166/- April 27, 2023	Rs. 19,03,500/- / Rs. 1,90,350/-	May 25, 2023 11:00 AM- 03:00 PM	May 29, 2023 02:00 PM- 03:00 PM

మా వేలం ఏజెన్సీ గ్లోబ్‌టెక్ వెబ్‌సైట్ (**URL Link-https://BestAuctionDeal.com**) మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. 26 మే, 2023న సా.5.00 గం.లలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించుటకు తనాఖదారులు/నోటీసు ఇవ్వడమైనది లేకపోతే ఈ సెక్యుర్డ్ అస్సెట్స్ పైన షెడ్యూల్ ప్రకారం విక్రయించబడును.
కాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ చూచుట) ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, **1వ అంతస్తు, యూనిట్ నెం.5, శ్రీధర్స్ క్రిష్ణ టవర్స్, డోర్ నెం. 26-15-27, ఎఫ్ఎఫ్ 5-6 ఇస్కోన్ సిటీ, నెల్లూరు సిటీ - 524004 లేదా 26 మే, 2023**న సా.04:00 గం.లలోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే అప్పుడు టెండర్ డాక్యుమెంట్‌ల యొక్క సంతకంచేసిన కాపీ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, **1వ అంతస్తు, యూనిట్ నెం.5, శ్రీధర్స్ క్రిష్ణ టవర్స్, డోర్ నెం. 26-15-27, ఎఫ్ఎఫ్ 5-6 ఇస్కోన్ సిటీ, నెల్లూరు సిటీ - 524004 లేదా 26 మే, 2023**న సా.05:00 గం.లలోపు దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడడ్-ఆక్షన్" పేరిట ఏదైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి **గుంటూరు, నందిగామ** వద్ద చెల్లించాలి.
తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా టెండర్ల దాఖలు, 7021072869 మీద ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను లేదా మా సేల్స్ అండ్ మార్కెటింగ్ పాట్నర్ నెక్సెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ను దయచేసి సంప్రదించండి.
ఆధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్ని బిడ్‌లు లేదా ఏదైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం వివరాణత్మక నియమాలు మరియు షరతులు, **https://www.icicihfc.com/** దయచేసి చూడండి..

తేది: 10 మే, 2023
ప్రదేశం: గుంటూరు, నందిగామ

ఆధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

వైసిపి నేత బూరాడ హత్య

- పోలీసుల అదుపులో నిందితుడు
- పాత కక్షలే కారణంగా ప్రాథమిక నిర్ధారణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

మాజీ కార్పొరేటర్, 44వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జి బూరాడ కృష్ణకుమారి భర్త భవాని శంకర్(58) తన ఇంట్లోనే హత్యకు గురయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మంగళవారం భవానీశంకర్ అతని భార్య కృష్ణకుమారితో కలిసి ఓ ఫంక్షన్‌కు వెళ్లారు. మధ్యాహ్నం 3.30 గంటలకు ఇంటికి వచ్చారు. భోజనం కోసం ఇరువురూ హాల్లో కూర్చొన్నారు. అప్పటికే వారిని పీత అజయ్ బైకుపై వెంబడిస్తూ వచ్చాడు. మాట్లాడాలని భవానిశంకర్‌ను బయటకు పిలిచాడు. ఈ సమయంలో అజయ్ వెనుక కత్తి ఉండటాన్ని భార్య కృష్ణకుమారి గమనించింది. వెంటనే భర్తను అప్రమత్తం చేసేందుకు ప్రయత్నించింది. ఈలోగానే అజయ్ కత్తితో భవానిశంకర్‌ను పొడిచి బైకుపై పరారయ్యాడు. కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అప్రమత్తమయ్యారు. తీవ్రంగా గాయపడిన భవానిశంకర్‌ను వెంటనే నగరంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఆయన మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. సిసి పుటేజీల ఆధారంగా నిందితుని గుర్తించారు. గాలింపు చేపట్టి నిందితుడు పీత అజయ్‌ను అదుపులోకి తీసుకున్నారు. హత్యకు పాత కక్షలే కారణంగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. భవానిశంకర్ మృతితో వార్డులో విషాదం నెలకొంది.

బాధిత కుంటుంబానికి ఎంపి భరత్ పరామర్శ

బూరాడ భవానిశంకర్ హత్య వార్త తెలియగానే ఢిల్లీలో ఉన్న ఎంపీ భరత్ కష్ణకుమారిని ఫోన్లో పరామర్శించారు. జరిగిన ఘటనపై ఆరా తీశారు. ఎస్‌పితో మాట్లాడానని, ఈ ఘటన వెనుక ఎవరున్నా వదిలేది లేదని తెలిపారు. భవానిశంకర్ తనకు అత్యంత ఆప్తుడని తెలిపారు. మృతుని కుటుంబానికి పార్టీ అంతా అండగా ఉంటుందన్నారు. విషయం తెలియగానే వైసిపి నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, సంకిస భవానీప్రియ, నక్కా నగేష్, పోలు విజయలక్ష్మి, ఎన్‌వి.శ్రీనివాస్, శీతనబోయిన సాయిరామ్, కాంతారాం పాటిల్, గణేష్, కృష్ణవేణి తదితరులు బోరాడ భవానీ శంకర్ ఇంటికి చేరకున్నారు.



మణిపూర్ నుంచి క్షేమంగా చేరిన విద్యార్థిని

ప్రజాశక్తి- కడియం (తూర్పుగోదావరి జిల్లా)

మణిపూర్‌లో ఎన్‌ఐటి చదువుతున్న కడియం మండలం వేమగిరికి చెందిన మద్దెల యశస్వినిసాయిశ్రీ మంగళవారం క్షేమంగా ఇంటికి చేరింది. ఆమె ఎన్‌ఐటిలో ఇంజినీరింగ్ నాలుగో సంవత్సరం చదువుతోంది. ప్రస్తుతం అక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. కుమార్తె ఎలా ఉందో తెలీక తల్లిదండ్రులు వెంకటరామకృష్ణ, శోభారాణి తీవ్ర ఆందోళనకు గురయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రత్యేక విమానాల ద్వారా అక్కడ విద్యార్థులను హైదరాబాదు తీసుకొచ్చారు. అక్కడినుంచి బస్సులో ఆయా ప్రాంతాలకు తరలించారు. సాయిశ్రీ క్షేమంగా చేరుకోవడంతో ఆ కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది.

గంజాయి అక్రమ రవాణాపై కొరడా

- విశాఖ రేంజ్ డిఐజి ఎస్.హరికృష్ణ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ

ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఒడిశా కేంద్రంగా సాగుతున్న గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు ముమ్మర చర్యలు చేపట్టనున్నట్టు విశాఖ రేంజ్ డిఐజి ఎస్.హరికృష్ణ తెలిపారు. విశాఖ నగర పోలీసు కమిషనర్ కార్యాలయంలో ఉత్తరాంధ్ర జిల్లాల ఎస్‌పిలతో ఆయన మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒడిశా రాష్ట్రంలోని మల్కనగిరి, కోరాపుట్ జిల్లాల కేంద్రంగా గంజాయి రవాణా సాగుతోందని, అది విశాఖ మీదుగా ఈశాన్య రాష్ట్రాలకు చేరుతోందని అన్నారు. ఆపరేషన్ పరివర్తన్ పేరుతో అల్లూరి సీతారామరాజు జిల్లాలో గత ఏడాది 7570 ఎకరాల గంజాయి సాగును నాశనం చేశామని, ఈ ఏడాది ఇప్పటికే 1039 ఎకరాల్లో గంజాయి పంటను నాశనం చేశామని, గత ఏడాదితో పోల్చుకుంటే గంజాయి సాగును భారీగా నివారించగలిగామని తెలిపారు అంతేగాకుండా ఆరు జిల్లాలలో గంజాయి రవాణాపై పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేశామని, ఇప్పటికే పలు ప్రాంతాల్లో చెక్ పోస్టులు నెలకొల్పామని, అవసరాన్ని బట్టి మరిన్ని చెక్‌పోస్టులు పెట్టి గంజాయి అక్రమ రవాణాను పూర్తిగా నియంత్రిస్తామని అన్నారు. విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ సిఎం త్రివిక్రమ్ వర్మ మాట్లాడుతూ విశాఖ జిల్లాలో గత ఏడాది గంజాయి అక్రమ రవాణాకు సంబంధించి 255 కేసులు నమోదు చేసి 332 మందిని అరెస్ట్ చేశామని తెలిపారు. 6200 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని నాశనం చేశామని, 85 వాహనాలను సీజ్ చేశామని ఆయన తెలిపారు. అంతేగాకుండా అనుమానిత వ్యక్తులపై ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాల్సిందిగా నగరంలో ఉన్న 510 హోటళ్లకు నోటీసులు అందించామని అన్నారు. నగరంలో 165 లారీ ట్రాన్స్‌పోర్టు సంస్థలు ఉండగా అందులో 130 లారీ ట్రాన్స్‌పోర్టు సంస్థలకు నోటీసులు ఇచ్చామని, వారితో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. ఒక ట్రాన్స్‌పోర్టు సంస్థ ఇచ్చిన సమాచారం మేరకు ఇప్పటికే 40 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. నగరంలో ఏర్పాటు చేసిన మార్పు కౌన్సిలింగ్ సెంటర్ ద్వారా 550 మందికి కౌన్సిలింగ్ ఇచ్చి వారిలో మార్పు తీసుకు రాగలిగామని తెలిపారు. అనకాపల్లి ఎస్‌పి కెవి.మురళీకృష్ణ మాట్లాడుతూ 224 కేసులు నమోదు చేశామని 521 మందిని అరెస్ట్ చేశామని వెల్లడించారు. 21,571 కేజీల గంజాయి నాశనం చేసామని, 141 వాహనాలను సీజ్ చేసామని తెలిపారు. 136 ప్రాంతాల్లో మారక ద్రవ్యాల నిరోధక అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామన్నారు.

ఇచ్ఛాపురంలో జెండా ఎగురవేస్తాం : వెంకటరెడ్డి

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

వచ్చే ఎన్నికల్లో ఇచ్ఛాపురం నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా రేసులో ఉన్నానని ఎపి మారిటైమ్ బోర్డ్ చైర్మన్ కాయల వెంకటరెడ్డి తెలిపారు. గ్రామదేవత ఉత్సవాల సందర్భంగా స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయాన్ని మంగళవారం ఆయన దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆయన్ను సత్కరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇచ్ఛాపురం అభ్యర్థిని ముఖ్యమంత్రి త్వరలోనే ప్రకటిస్తారని చెప్పారు.

వికలాంగ బ్యాక్‌లాగ్ పోస్టుల మెరిట్ జాబితా సిద్ధం

ప్రజాశక్తి పాడేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

వికలాంగ బ్యాక్‌లాగ్ ఉద్యోగాల నియామకాలకు సంబంధించి ఉమ్మడి విశాఖలో 2021-22లో జారీచేసిన నోటిఫికేషన్ ఆధారంగా ఏడు ఉద్యోగాల భర్తీకి అభ్యర్థుల ప్రొవిజినల్ మెరిట్ జాబితా సిద్ధమైందని జిల్లా పౌరసరఫరాల శాఖ విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. అభ్యర్థులకు సమాచారం కోసం https://Visakhapatnam. ap.gov.inలో వివరాలు పొందుపరిచినట్లు వెల్లడించారు. ఉద్యోగ తరగతి, వైకల్యం ఆధారంగా మెరిట్ జాబితాలతోపాటు సవరించిన, తిరస్కరించిన దరఖాస్తులు వివరాలు జాబితాఉన్నాయన్నారు. జాబితాల పరిశీలన అనంతరం, దీనిపై సహేతుకమైన అభ్యంతరాలుంటే ఈనెల 22లోగా రాతపూర్వకంగా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వద్దుల సంక్షేమ శాఖ, విశాఖపట్నం అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. గడువు దాటిన అభ్యంతరాలను స్వీకరించబడవన్నారు. మెరిట్ జాబితాలో ఉన్న అభ్యర్థుల అన్ని అర్హతలు పరిశీలించి ప్రకటించిన ఖాళీల మేరకు, నిబంధనల ఆదారంగా తుది జాబితా ఎంపిక పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఈ విషయంలో బయట వ్యక్తులు, దళారులు మోసపూరిత చర్యలకు ఎవరూ గురికావద్దని సూచించారు.

మేడే స్ఫూర్తితో పోరాటాలు

ప్రజాశక్తి - కాకినాడరూరల్

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వారోత్సవాల్లో భాగంగా కాకినాడ వలసపాకల సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో మేడే బహిరంగ సభ సిఐటియు నగర ఉపాధ్యక్షులు మేడిశెట్టి వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు జి బేబీ రాణి, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేష బాబ్జి, ఏపి ఎంఎస్ఆర్‌యు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్, పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజులు హాజరై మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గానికి ఉన్న 44 కార్మిక చట్టాలను మార్పు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లు ను తీసుకురావాలని చూస్తోందన్నారు. దీనివల్ల కార్మిక వర్గానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని పని గంటలు 8 గంటల పని విధానం నుండి 12 గంటలు పని విధానం తీసుకురావాలని చూస్తున్నారని అన్నారు నిత్యావసర వస్తువుల ధరలను రోజురోజుకు పెంచుకుంటూ పోతోందని దీనివల్ల కార్మిక వర్గంపై తీవ్రమైన పెనుభారం పడుతుందన్నారు నూతన విద్యా చట్టం పేరుతో విద్యావ్యవస్థలో మార్పులను తీసుకు రావడం వల్ల పిల్లలను చదువుకు దూరం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు విద్యుత్ సవరణ చట్టం పేరుతో స్మార్ట్ మీటర్లను పెట్టాలని చూస్తున్నారని ఇది ఎంత మాత్రం సహించేది లేదు అన్నారు ప్రజలపై చెత్త పన్ను భారాన్ని వేసి ప్రజల నడ్డి విరిచే పని చేస్తున్నారని అన్నారు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఏ నిర్ణయం చేస్తే ఆ నిర్ణయాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం తన భుజాల మీద వేసుకుని ఈ రాష్ట్రంలో అమలు చేయాలని చూస్తోందన్నారు. ఆ నిర్ణయాల వల్ల కార్మికులు కష్టజీవులు ఎన్ని నష్టాలు కష్టాలు పడుతున్నారో ఆలోచన చేయకుండా ముందుకు వెళ్తున్నారని అన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను ఒకటి ఒకటిగా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతుది విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం చేస్తూ ఉంటే మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీ జనసేన వారు కూడా కేంద్రాన్ని ప్రశ్నించకుండా కేంద్ర నిర్ణయానికి అడుగులు మడుగులోత్తే పని చేస్తున్నారని దీనివల్ల ఆంధ్ర రాష్ట్రానికి నష్టం వాటిల్లుతుందని అన్నారు ఆంధ్ర రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం విభజన హామీలు ప్రత్యేక హోదా ఇవ్వకపోయినా ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షం ప్రశ్నించడం లేదన్నారు దేశమంతా ఒకే పన్ను విధానమని చెప్పి పెట్రోల్. డీజిల్‌ని జిఎస్‌టి పరిధిలోకి ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి గ్యాస్ సిలిండర్ ధర రూ.400 ఉంటే నేడు రూ.1200 వరకు ధర పెరిగిందని ఈ పెరుగుదలతో సామాన్యులు గ్యాస్ బండను కొనుక్కోవడం కోసం చాలా అష్ట కష్టాలు పడుతున్నారన్నారు సామాన్యులపై భారాలు వేసి సంపన్నులకు వరాలు ఇచ్చే నిర్ణయాలు బిజెపి ప్రభుత్వం చేస్తోందని. దేశంలో అంబానీ సంపదను పెంచడం కోసమే మోడీ పని చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా కార్పొరేట్ అనుకూల నిర్ణయాలు మానుకో వాలని కార్మిక, కష్టజీవులకు, ప్రజలకు అనుకూలమైన నిర్ణయాలు చేయకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం ద్వారా ఈ ప్రభుత్వ విధానాలను తిప్పికొడతామని హెచ్చరించారు. ప్రజలందరూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మోసపూ రితమైన నిర్ణయాలను గమనించి ఓటు అనే ఆయుధం ద్వారా బుద్ధి చెప్పడానికి సిద్ధపడాలని కార్మికులు కష్టజీవులు అనుకూల నిర్ణయాలు చేసే వారిని ముందుకు తీసుకు రావాలని అన్నారు కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎంవి రమణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ పద్మ, మధ్యాహ్న భోజన యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఈశ్వరి, సిఐటియు నగర అధ్యక్షులు పలివెల వీరబాబు, పారిశ్రామిక క్లస్టర్ నాయకులు కె.సత్యనారాయణ, బాబులు, శ్రీహరి ఫ్యాబ్రికేషన్ యూని యన్ నాయకులు బివి రమణ, పంచాయతీ యూనియన్ నాయకులు గాంధీ సర్వే, టాలీ యూనియన్ నాయకులు జి.చిట్టిబాబు పాల్గొన్నారు కార్యక్రమంలో ప్రజానాట్య మండలి కళాకారులు లోవరాజు బృందం సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహించిన నత్య రూపకంతో అలరించారు.

రోడ్డెక్కిన టమోటా రైతులు

- జాతీయ రహదారిపై రాస్తారోకో
- రెండు గంటల పాటు స్తంభించిన రాకపోకలు
- మార్కెట్ యార్డ్‌కు తాళాలు వేసిన రైతులు
- మార్కెట్ యార్డ్ చైర్మన్ హామీతో నిరసన విరమణ

ప్రజాశక్తి-గుర్రంకొండ (అన్నమయ్య జిల్లా)

గిట్టుబాటు ధర కల్పించాలని, జాక్‌పాట్‌ను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ టమోటా రైతులు రోడ్డెక్కారు. మంగళవారం సాయంత్రం గుర్రం కొండ మార్కెట్ యార్డ్ వద్ద కడప-బెంగళూరు ప్రధాన రహదారిపై రైతులు రాస్తారోకో చేశారు. రెండు గంటల పాటు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వందలాది వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులో నిరసన విరమించే ప్రయత్నం చేశారు. పోలీసులకు, రైతులకు వాగ్వివాదం జరిగింది. మార్కెట్ యార్డ్‌కు రైతులు తాళాలు వేశారు. కలెక్టర్ వచ్చేంత వరకు నిరసన విరమించేది లేదని రైతులు రోడ్డుపైనే బైటాయించారు. మండీ యజమానులు, వ్యాపారుల దోపిడీ నుంచి టమోటా రైతులను రక్షించాలని నినాదాలు చేశారు. మదనపల్లె మార్కెట్ కంటే గుర్రంకొండ మార్కెట్‌లో 60 శాతం తక్కువ రేటుకు టమోటాలు కొనుగోలు చేస్తున్న విధానంతో రైతులు నష్టపోతున్నారని నినదించారు. మార్కెట్ యార్డ్‌ను తక్షణం మూసివేయాలని, ఎంపీ మిథున్‌రెడ్డికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. పలుమార్లు ఆందోళనలు చేసినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాక్‌పాట్ పేరుతో 100 కిరిట్ల టమోటాకు 20 కిరిట్లు ఉచితంగా మండి యజమానులు తీసుకుంటున్నారని రైతులు వాపోయారు. మండి యజమానులు నాలుగు శాతం కమిషన్ తీసుకోవాలని, పది శాతం తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డ్‌లో మాత్రం బోర్డుపై నాలుగు శాతం అని ఉంద న్నారు. అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. మదనపల్లి మార్కెట్‌లో నిల్వ ఉన్న టమోటాలు రూ.150 పలికితే గుర్రంకొండ మార్కెట్లో రూ.వంద కంటే తక్కువ రేటును నిర్ణయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు కనీసం పెట్టుబడి కూడా రాకపోగా ఎదురు కూలీలు పడుతున్నాయని రైతులు వాపోతున్నారు. ఒకసారి కిలో టమోటా రూ.25 పైసలు కూడా పడటం లేదని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు రాస్తారోకో చేస్తున్న మార్కెట్ చైర్మన్ రవికుమార్, కార్యదర్శి జగదీష్ అక్కడికి చేరుకుని రైతులతో చర్చలు జరిపారు. మీ న్యాయమైన కోర్కెలను నెల లోపల పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వారి హామీతో రైతులు రాస్తారోకోను విరమించారు.

12న జిల్లాకు చంద్రబాబు రాక

- ఇరగవరం నుంచి తణుకు వరకూ పాదయాత్ర
- వైజంక్షన్‌లో బహిరంగ సభ

ప్రజాశక్తి - తణుకు (పశ్చిమగోదావరి జిల్లా)

టిడిపి అధినేత చంద్రబాబు ఈ నెల 12న తేతలి వైజంక్షన్ వద్ద నిర్వహించే బహిరంగ సభలో పాల్గొనున్నారు. రైతు పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఈ సభ నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. తొలుత చంద్రబాబు ఇరగవరం మండలం నుంచి తణుకు వై.జంక్షన్ వరకు పాదయాత్ర చేయనున్నారని తెలిపారు. ఈ పాదయాత్ర సుమారు 12 కిలోమీటర్లు సాగుతుందని, అనంతరం సభలో పాల్గొంటారని చెప్పారు.

క్రీడాకారులకు సంపూర్ణ సహకారం : కోలగట్ల

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. 33 ఏళ్ల తర్వాత ఫుట్ బాల్‌లో విజయనగరం జిల్లా జట్టు రాష్ట్రస్థాయిలో విజయకేతనం ఎగురవేయడం గర్వించదగ్గ విషయమన్నారు. చిత్తూరు జిల్లాలో ఇటీవల జరిగిన సిఎం కప్- ఫైనల్స్ లో విజయం సాధించిన విజయనగరం జట్టు కప్పును కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులు అసోసియేషన్ చైర్మన్, శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారిని కోలగట్ల అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించి విజయనగరం ఖ్యాతిని నలుదిశలా చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు దర్శపుడి రజినీ కుమార్, ఉపాధ్యక్షుడు డి.చిట్టి పాల్గొన్నారు.

బేలేడులో కలుషిత నీరు

- పలువురికి అస్వస్థత
- గ్రామంలో అధికారుల పర్యటన

ప్రజాశక్తి-గుమ్మఘట్ట (అనంతపురం)

అనంతపురం జిల్లా గుమ్మఘట్ట మండల పరిధిలోని బేలోడు గ్రామంలో కలుషిత నీరు తాగి పలువురు అస్వస్థతకు గురయ్యారు. మంగళవారం నాడు ఈ ఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఉన్నాయి... బేలోడు గ్రామంలో పంచాయతీ కొళాయిల ద్వారా నీరు సరఫరా అవుతోంది. ఇటీవల సరఫరా అయిన ఈ నీటిని గ్రామస్తులు తాగారు. సోమవారం రాత్రి, మంగళవారం ఉదయం గ్రామానికి చెందిన రంగప్ప, మారెక్క, రామప్ప, తిప్పేస్వామి, లక్ష్మీదేవి, మాణిక్యమ్మ, లావణ్య, భాస్కర్, భరత్‌లు అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తాగునీటిని తాగడం వల్ల అస్వస్థతకు గురైనట్లు వారు తెలిపారు. వెంటనే వారిని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఎవరికీ ఎలాంటి ఇబ్బందీ లేదని తెలిపారు.

గ్రామంలో అధికారుల పర్యటన

కలుషితనీరు తాగి అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న అధికారులు బేలోడు గ్రామంలో పర్యటించారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు నీటిని పరీక్ష నిమిత్తం లాబ్‌కు పంపారు. రాయదుర్గం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆర్‌డిఒ నిశాంత్ రెడ్డి, తహశీల్దార్ వేణుగోపాల్, వైద్యాధికారులు డాక్టర్ రమేష్, మురళి, ఎస్ఐ సునీతలు పరామర్శించారు. అస్వస్థతకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే గ్రామంలో కొళాయి పైపులు, ట్యాంకుల వద్ద బ్లీచింగ్ పౌడర్ చలించే ఏర్పాటు చేశారు.

ఆరు సభలు.. రూ.151 కోట్లు

- అధికారిక కార్యక్రమాలలో బిజెపికి ప్రధాని పరోక్ష ప్రచారం
- కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న అధికారిక యంత్రాంగాలు
- ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలే టార్గెట్
- మోడీ వ్యవహారశైలిపై ప్రతిపక్షాల ఆగ్రహం
- తప్పుబడుతున్న రాజకీయ విశ్లేషకులు, నిపుణులు

న్యూఢిల్లీ : బిజెపి ఎన్నికల ప్రయోజనాలకు ఉపయోగపడేలా ప్రధాని పర్యటనలు జరపడం చర్చనీయాంశమవుతోంది. ఇటీవలి కాలంలో నిర్వహించిన ఆరు కార్యక్రమాలకు రూ.151 కోట్ల ప్రజల సొమ్మును ఖర్చు చేసినట్లు తాజాగా వెలుగుచూసింది. భారత్ బయోటెక్‌లో కొనసాగుతున్న కోవిడ్-19 వ్యాక్సిన్ ట్రయల్స్‌ను సమీక్షించేందుకు ప్రధాని మోడీ నవంబర్ 29, 2020న కేవలం ఒక గంట పర్యటన కోసం హైదరాబాద్‌కు వచ్చారు. 2020 నవంబర్ 26న ప్రధాని పర్యటన, షెడ్యూల్‌ను హైదరాబాద్ పోలీసులు మీడియాకు మూడు రోజుల ముందు మాత్రమే ధృవీకరించారు. అయితే, మోడీ పర్యటించిన సమయం మాత్రం తీవ్ర చర్చకు దారి తీసింది.

ఆ సమయంలో హైదరాబాద్ మునిసిపల్ ఎన్నికల కోసం అధికార భారత రాష్ట్ర సమితి (అప్పట్లో తెలంగాణ రాష్ట్ర సమితి), ప్రతిపక్ష కాంగ్రెస్, బిజెపిలు దూకుడుగా ప్రచారం చేశాయి. అలాంటి సమయంలో మోడీ ఎలాంటి ప్రసంగాలు చేయనప్పటికీ, తెలంగాణలోని టీవీ ఛానెల్‌లు, సోషల్ మీడియా మోడీ పర్యటనపై ఫోకస్ చేశాయి. దీంతో మోదీ 'అధికారిక' పర్యటన బీజేపీకి ఉద్దేశించిన అనధికారిక ప్రయోజనం చేకూర్చినట్టు బీఆర్ఎస్ నాయకులతో పాటు రాజకీయ విశ్లేషకులు అన్నారు. మోడీ నిత్యం ఎన్నికల యావలోనే ఉంటారనేది రహస్యమేమీ కాదని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల నుంచి పార్లమెంటు ఎన్నికల వరకు.. ప్రతి ఎన్నికలలో కుదిరితే ప్రత్యక్షంగా, కుదరకపోతే పైన పేర్కొన్న విధంగా అధికారిక కార్యక్రమాలను ప్రచార వేదికగా మలచుకుంటారని అన్నారు.

మోడీ అధికారిక పర్యటనల సమయం, ఆయన చేసిన ప్రారంభోత్సవాలు, వాటికయ్యే ప్రభుత్వ ఖర్చు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

మోడీ పర్యటనలకు అయిన ఖర్చు (పలు వార్త పత్రికల కథనాల ఆధారంగా)

- మోడీ నగర పర్యటనకు సంబంధించి బెంగళూరు పౌర సంఘం రూ.24 కోట్లు ఖర్చు చేసింది.
- మోడీ యోగా దినోత్సవ సందర్శనకు కర్నాటక పుర, నగరపాలక సంస్థలు రూ.56 కోట్లు వెచ్చించాయి.
- కర్నాటకలోని కలబురగిలో కొన్ని గంటల పర్యటనకు రూ. 11.18 కోట్లు ఖర్చు చేశారు.
- బెలగావిలో ప్రధాని మోడీ ఈవెంట్ కోసం దాదాపు



రూ. 14 కోట్లు ఖర్చు అయింది.
- ఫిబ్రవరి 27న ప్రధాని పర్యటన సందర్భంగా కర్నాటక ప్రభుత్వం రూ. 36.43 కోట్లు ఖర్చు చేసింది.
- ఐఐటీ-ధార్వాడ్ ప్రారంభోత్సవం కోసం రూ. 9.5 కోట్లు వెచ్చించారు.

ప్రారంభోత్సవాల 'ప్రచారం'

మోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గత తొమ్మిదేండ్లలో ఎన్నికలు జరగాల్సిన రాష్ట్రాలలో బీజేపీ ఎన్నికల ప్రచారాల విషయంలో ఆయన అత్యుత్సాహాన్ని ప్రదర్శించారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఎన్నికలకు ముందు నెలల్లో అతను అధికారి ప్రారంభోత్సవాల పేరిట పర్యటించి, రాజకీయంగా ర్యాలీలు, సమావేశాలు నిర్వహించి ప్రసంగించటం వంటివి చేస్తారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు జరిగే కర్నాటకలో ప్రధాని చేసిన ఈ ప్రారంభోత్సవాలు.. బీజేపీ ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు అదనమని తెలిపారు. అయితే ఎన్నికలకు నెలరోజుల ముందు ప్రధాని కచ్చితంగా ప్రారంభోత్సవాలు వంటివి చేస్తారని అన్నారు. బెంగుళూరులోని బయ్యప్పనహళ్లిలో సర్ ఎం. విశ్వేశ్వరయ్య టెర్మినల్ ప్రారంభోత్సవం దీనికి ఒక ఉదాహరణ. ఇది మార్చి 2021లో సిద్ధంగా ఉన్నదని అధికారులు పేర్కొన్నప్పటికీ, జూన్ 2022లో ఒక ప్రచార కార్యక్రమంలో మోడీ దీనిని ప్రారంభించటం గమనార్హం.

- ఈ ఏడాది మార్చి చివరి వారంలో, బెంగళూరు మెట్రో యొక్క పర్పుల్ లైన్ ప్రారంభోత్సవం పనులు ఇంకా పూర్తి కానప్పటికీ దానిని అధికారిక కార్యక్రమంగా మోడీ మార్చుకున్నారు. బీజేపీ ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేయడంతో మోడీ సాధారణ ఆర్భాటాలతో మెట్రో రైడ్‌ను చేపట్టారు. అయితే, పనులు సరిగ్గా జరగకపోవడంతో అందులో చాలా సమస్యలు ఏర్పడ్డాయి.
- బెంగళూరు-మైసూరు ఎక్స్‌ప్రెస్‌వేను మోడీ ప్రారంభించడం కూడా ఇలాంటి విమర్శలకే దారితీసింది. ప్రచారం జరిగిన మూడు రోజుల తర్వాత, వర్షాల కారణంగా దెబ్బతిన్న ఎక్స్‌ప్రెస్‌వేలోని రోడ్ల ఫోటోలు సోషల్ మీడియాలో దర్శనమిచ్చాయి.
- దేశ ప్రధాని హోదాలో అర్హత లేని ప్రాజెక్టులను మోడీ ప్రారంభించడం అనేక సందర్భాల్లో కనిపించింది. ప్రభుత్వం, పార్టీ సరిహద్దులను చెరిపివేస్తూ అధికారిక, పార్టీ కార్యక్రమాలను ఆయన కలిపి నిర్వహించిన సందర్భాలు అనేకం ఉన్నాయని విశ్లేషకులు తెలిపారు.
- బీజేపీ ప్రచారకర్తగా మాండ్యాలో నిర్వహించిన భారీ రోడ్‌షో కోసం అయిన మొత్తం ఎవరు చెల్లించారని కర్నాటకలో ప్రజలు చర్చించుకోవటం చర్చనీయాంశంగా మారింది. అదే రోజు, మోడీ అధికారిక కార్యక్రమం అయిన ధార్వాడ్‌లో ఐఐటీ క్యాంపస్‌ను కూడా ప్రారంభించారు. అయితే బస్వరాజ్ బొమ్మై ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలను ఆ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రజలను తీసుకువెళ్లడం చర్చకు దారి తీసింది.

కర్ణాటకలో ప్రచారం కోసం అధిక సమయం

అయితే 2014లో మోడీ ప్రధాని అయిన తర్వాత ఒక ఏడాదిలో అత్యధిక కాలం గడిపిన రాష్ట్రం కర్ణాటకే కావటం గమనార్హం. ఈ సంవత్సరం జనవరి 12 నుంచి ప్రారంభించి, మోడీ ఇప్పటివరకు ఎనిమిది సార్లు కర్నాటకను సందర్శించారు. మార్చి 29న కర్నాటక ఎన్నికల తేదీలను భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) ప్రకటించకముందే ఆ నెలలో మోడీ రెండుసార్లు రాష్ట్రాన్ని సందర్శించారు. మార్చి 29న ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన తర్వాత కూడా మోడీ కర్నాటకకు తరచుగా పర్యటనలు కొనసాగించారు. టైగర్ ప్రాజెక్ట్‌కు 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బందీపూర్ టైగర్ రిజర్వ్‌లో వివిధ కార్యక్రమాలను ప్రారంభించేందుకు ఏప్రిల్ 9న ఆయన రాష్ట్రాన్ని సందర్శించారు. ప్రధాని పర్యటన ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించడమేనని ప్రతిపక్ష కాంగ్రెస్ విమర్శించింది. గతంలో వరదలు వచ్చినపుడు రాష్ట్రానికి సాయం చేయని మోడీ.. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొనే కర్నాటకలో పర్యటిస్తున్నారని ఆరోపించింది.

బొమ్మై నేతత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఐఐటీ-ధార్వాడ్ కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవం కోసం ప్రజలను రవాణా చేయడం, భోజనాలు, స్టేజ్ సెటప్‌లు, బ్రాండింగ్, ప్రమోషన్లు, ఇతర లాజిస్టిక్‌ల కోసం రూ.9.49 కోట్లు ఖర్చు చేసిందని ఆర్‌టిఐ సమాధానాలు వెల్లడించాయి. దీనిపై రాష్ట్రంలోని ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశాయి. ప్రజల సొమ్మును అధికారక కార్యక్రమాల పేరిట సొంత ప్రచారానికి వాడుకోవడమేంటని ప్రశ్నించాయి.

ఆ ఐదు రాష్ట్రాల్లోనూ ఇదే వ్యూహం

త్రిపురలో ఈ ఏడాది ఫిబ్రవరి 16న ఎన్నికలు జరిగాయి. ఎన్నికలకు కొన్ని నెలల ముందు రాష్ట్రంలో జరిగిన రాజకీయ పరిణామాలు కాషాయ పార్టీని ఆందోళనకు గురిచేశాయి. ఎంసీసీ అమల్లోకి రావడానికి దాదాపు నెల రోజుల ముందు డిసెంబర్ 18న మోడీ త్రిపురలో రూ.4,350 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద రూ. 3,400 కోట్లతో కొత్తగా నిర్మించిన గృహాలను లబ్ధిదారులకు అందించిన 'గహ ప్రవేశ్' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

అగర్తలా నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి అగర్తలా బైపాస్ (ఖేర్‌పూర్-అమ్తాలి) విస్తరణ ప్రాజెక్ట్‌ను మోడీ ప్రారంభించారు. ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన కింద జాతీయ రహదారి 8ని విస్తరించడం, 232 కి.మీ పొడవుతో 32 రహదారి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడం వంటి ప్రాజెక్టును కూడా ప్రధానమంత్రి ప్రారంభించారు. 542 కిలోమీటర్ల మేర 112 రాష్ట్ర, జిల్లా రహదారుల ప్రాజెక్టులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు.

అలాగే, ఇదే ఏడాది ముగిసిన గుజరాత్, మేఘాలయ, నాగాలాండ్ రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలకు ముందే మోడీ ప్రారంభోత్సవ ప్రచార కార్యక్రమాలు చేశారని రాజకీయ విశ్లేషకులు గుర్తు చేశారు. జనం సొమ్ముతో మోడీ సర్కారు అధికారిక కార్యక్రమాలను ప్రచార కార్యక్రమాలు మార్చుకోవడం ప్రజాస్వామ్యంలో ఏ మాత్రమూ మంచిది కాదని ఆందోళన వ్యక్తం చేశారు.

సరోగసీ చట్టానికి సవరణపై కోర్టుకు వెళ్లిన జంట

- కేంద్రం వైఖరి కోరిన ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ : వ్యంధత్వాన్ని ఎదుర్కొంటున్న జంటలు సరోగసీ ప్రయోజనాలను ఉపయోగించుకోకుండా నిషేధించడాన్ని సవాలు చేస్తున్న పిటిషన్‌పై కేంద్రం వైఖరి తెలియచేయాలని ఢిల్లీ హైకోర్టు మంగళవారం కోరింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి సతీష్‌చంద్ర శర్మ, జస్టిస్ సుబ్రమణియం ప్రసాద్‌లతో కూడిన బెంచ్ కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. సరోగసీ నిబంధనలు, 2022కి సవరణలు తీసుకువస్తూ మార్చి 14న కేంద్రం నోటిఫికేషన్ తీసుకువచ్చింది. ఈ నోటిఫికేషన్ రావడానికి ముందు తాము సరోగేట్ మదర్ కోసం చూస్తున్నామని, తాజా సవరణలతో తాము మాతృత్వపు హక్కును కోల్పోయే ప్రమాదముందని ఆ పిటిషన్‌లో ఆ జంట పేర్కొంది. దంపతులు ఇరువురూ పునరుత్పత్తి కణాలను ఉత్పత్తి చేయగలిగితే వ్యంధత్వాన్ని ఎదుర్కొనే జంట సరోగసీ సేవలను ఉపయోగించుకోవడంపై ఆ నోటిఫికేషన్ నిషేధాన్ని విధిస్తోంది. దీన్ని పిటిషన్ సవాలు చేసింది. తల్లిదండ్రులమయ్యే హక్కును ఇది దూరం చేస్తోందని పేర్కొంది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ ఆగస్టులో జరగనుంది.

కొనసాగుతున్న రెజ్లర్ల ఆందోళన

దేశవ్యాప్త ఆందోళనలకు డివైఎఫ్ఐ పిలుపు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలని, బాధిత రెజ్లర్లకు న్యాయం చేయాలని రోడ్డెక్కిన రెజ్లర్లు, మంగళవారం కూడా ఆందోళన కొనసాగించారు. 17 రోజులుగా జరుగుతున్న ఈ ఆందోళన రోజురోజుకూ ఉధృతమవుతోంది. రెజ్లర్లకు డివైఎఫ్ఐ మద్దతు తెలిపింది. బిజెపి ఎంపి, రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15 నుంచి 20 వరకు దేశవ్యాప్త ఆందోళనలు చేపట్టాలని డివైఎఫ్ఐ పిలుపునిచ్చింది. అన్ని రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు రెజ్లర్ల సమావేశం అనంతరం డివైఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపి ఎఎ రహీం మీడియాకు తెలిపారు. 21న దేశవ్యాప్తంగా ఇ-మెయిల్ ద్వారా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు మెయిల్స్ పంపి నిరసన తెలుపుతామన్నారు.

దీనికి ముందు హర్యానా డివైఎఫ్ఐ నాయకత్వం ఆదివారం నిరసన స్థలానికి చేరుకుని నిరసనలో పాల్గొంటుందని రహీం తెలిపారు. మోడీ ప్రభుత్వం ఆటగాళ్ల వెంట కాకుండా, వేటగాళ్ల వెంట ఉందని రహీం విమర్శించారు. డివైఎఫ్ఐ అఖిల భారత ప్రధాన కార్యదర్శి హిమగ్నరాజ్ భట్టాచార్య, సెంట్రల్ సెక్రటేరియట్ సభ్యుడు జైక్ సి థామస్ కూడా రహీంతో పాటు నిరసన స్థలానికి



రెజ్లర్లను పరామర్శిస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

వచ్చారు. మరోవైపు బ్రిజ్‌భూషణ్‌కు వ్యతిరేకంగా ఆందోళనలో భాగమైనందుకు హర్యానా అమెచ్యూర్ రెజ్లింగ్ ఫెడరేషన్ మూడు జిల్లాల కార్యదర్శులను సస్పెండ్ చేసింది. ఝుజ్జర్‌కు చెందిన వీరేందర్ సింగ్ దలాల్, హిసార్‌కు చెందిన సంజయ్ సింగ్ మాలిక్, మేవాత్‌కు చెందిన జై భగవాన్‌లపై చర్యలు తీసుకున్నారు.

2020లో రాజస్థాన్ ప్రభుత్వాన్ని సోనియా, రాహుల్ రక్షించారు

- మంత్రి ఖచరియవాస్

జైపూర్ : 2020లో తిరుగుబాటు నుంచి రాజస్థాన్ ప్రభుత్వాన్ని సోనియా, రాహుల్ గాంధీ రక్షించారని ఆ రాష్ట్ర మంత్రి ప్రతాప్ సింగ్ ఖచరియవాస్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆ సమయంలో 102 మంది ఎమ్మెల్యేలు సోనియా, రాహుల్‌ల 'బలమైన నాయకత్వం'పై విశ్వాసం ఉంచారని, అందువల్లే ప్రభుత్వం నిలబడిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తామే రక్షించామని ఇతర నాయకులెవరూ భ్రమలు పెట్టుకోవద్దని తెలిపారు. ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఆదివారం మాట్లాడుతూ '2020లో రాజస్థాన్ ప్రభుత్వాన్ని ఇద్దరు బిజెపి నాయకులు (మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే, అసెంబ్లీ మాజీ స్పీకర్ కైలాష్ మేఘవాల్) రక్షించారు' అని చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందనగానే మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.

మయన్మార్‌లో ఆసియాన్ కాన్వాయ్‌పై దాడి

యాంగాన్ : ఆసియాన్ దేశాల దౌత్యవేత్తలను తీసుకెళుతున్న కాన్వాయ్‌పై మయన్మార్‌లో దాడి జరిగింది. ఆదివారం రాత్రి గుర్తు తెలియని సాయుధ గ్రూపు ఆ కాన్వాయ్‌పై కాల్పులు జరిపిందని సైనికాధికారి ఒకరు సోమవారం తెలిపారు. 2021లో సూకీ ప్రభుత్వాన్ని సైనిక కుట్రతో గద్దె దింపినప్పటి నుండి మయన్మార్‌లో తీవ్ర సంక్షోభం నెలకొంది. తూర్పు మయన్మార్‌లోని షాన్ రాష్ట్రంలో తాంగి టౌన్‌షిప్‌లో ఆదివారం కాన్వాయ్ ప్రయాణిస్తుండగా, కొంతమంది సాయుధులతోకూడిన బృందం దాడి చేసిందని యాంగాన్‌లో విదేశీ దౌత్యవేత్త తెలిపారు. ఇండోనేషియా, సింగపూర్ ఎంబసీల నుండి దౌత్యవేత్తలు, ఆసియాన్‌కి చెందిన మానవతావాద సహాయాన్ని సమన్వయం చేసే అధికారులతో ఆ కాన్వాయ్ వెళుతోంది. అయితే ఈఘటనలో ఎవరూ గాయపడలేదని ఆయన చెప్పారు. బాధితులకు మానవతా సాయాన్ని అందచేయడానికే వీరంతా వెళుతున్నారని ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడొడొ తెలిపారు.

మహిళలు అదృశ్యమవుతుంటే మోడీ భజనా?

- శివసేన ఆగ్రహం

ముంబయి : గుజరాత్ నుంచి ఐదేళ్లలో 40,000 మంది మహిళలు అదృశ్యమవడం తీవ్రమైన విషయం కాగా, మోడీ భక్తులు ఇంకా గుజరాత్ మోడల్ గురించి భజన చేస్తున్నారని ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన పత్రిక సామ్నా సంపాదకీయం ఆక్షేపించింది. జాతీయ నేర గణాంకాల బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) డేటా ఆధారంగా సేన పత్రిక సామ్నా సంపాదకీయం కాషాయ పార్టీ అగ్రనేతలపై మండిపడింది. కశ్మీర్ ఫైల్స్, కేరళ స్టోరీ వంటి సినిమాలు కాకుండా గుజరాత్‌లో అదశ్యమవుతున్న మహిళలు, బాలికల గురించి ఫిల్మ్ మేకర్ వివేక్ అగ్నిహోత్రి గుజరాత్ ఫైల్స్ సినిమా తీయాలని ఎడిటోరియల్ పేర్కొంది. మహారాష్ట్రలోనూ అదశ్యమవుతున్న మహిళల సంఖ్య కూడా ఆందోళన రేకెత్తిస్తోందని తెలిపింది. రోజూ 70 మంది సగటున రాష్ట్రం నుంచి మహిళలు గల్లంతవుతున్నారని, గత మూడు నెలలుగా ఐదు వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని గణాంకాలు వెల్లడించాయని పేర్కొంది. రాష్ట్రం నుంచి మహిళలు అదృశ్యమవుతుంటే షిండే-ఫడ్నవీస్ సర్కార్ ఏం చేస్తోందని సామ్నా ఎడిటోరియల్ నిలదీసింది. గుజరాత్, మహారాష్ట్రలో పేద, అణగారిన వర్గాల మహిళల సమస్యలను పరిష్కరించకుండా ఇరు ప్రభుత్వాలు బజరంగ్ బలి, హనుమాన్ చాలీసా, మత మార్పిళ్ల వంటి అంశాలను లేవనెత్తుతున్నాయని విమర్శించింది.

కోట్లు వెనకేసిన బిజెపి కార్యకర్తలపై విచారణ ఎప్పుడు..?

- ఛత్తీస్‌గఢ్ సిఎం

రాయపూర్ : ఛత్తీస్‌గడ్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై బురద చల్లేందుకు మోదీ సర్కార్ కుట్రపూరితంగా మద్యం స్కామ్‌ను తెరపైకి తెచ్చిందని సిఎం భూపేష్ బఘేల్ చెప్పారు. రమణ్ సింగ్ నేతత్వంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో 15 ఏళ్లు అధికారంలో ఉందని, ఆయన హయాంలో రాష్ట్రాన్ని లూటీ చేశారని మండిపడ్డారు. కాషాయ సర్కార్ పేదలను నిరుపేదలుగా మార్చిందని, బిజెపి కార్యకర్తలందరూ సంపన్నులుగా ఎదిగారని దుయ్యబట్టారు. బిజెపి శ్రేణులు కోట్ల రూపాయల ఆస్తులు కూడగట్టుకోవడంపై ఎప్పుడు విచారణ చేపడతారని ఆయన మోడీ సర్కార్‌ను నిలదీశారు.

రక్తపాతం, కుట్రలు ఆధిపత్యవాదుల పనే!

- రెడ్ స్క్వేర్‌లో విక్టరీ డే పరేడ్‌లో పుతిన్


మాస్కో : నాజీల "పిచ్చి ఆశయాల" తాలుకూ పర్యవసానాలను పశ్చిమ దేశాలు మర్చిపోయాయని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వ్యాఖ్యానించారు. మాస్కోలోని రెడ్ స్క్వేర్‌లో విక్టరీ డే పరేడ్ సందర్భంగా పుతిన్ ప్రసంగించారు. "ఆధిపత్యానికి సంబంధించిన ఏ సిద్ధాంతమైనా దాని స్వభావరీత్యా హేయమైనది, నేరపూరితమైనది, దారుణమైనది" అని రష్యన్లు విశ్వసిస్తారని పుతిన్ వ్యాఖ్యానించారు. "ప్రపంచంలోని ఆధిపత్య శక్తులు తమ అసాధారణవాదాన్ని నొక్కి చెబుతూనే వున్నాయి. ప్రజలను ఒకరిపై ఒకరు పోట్లాడుకునేలా చేస్తారు. సమాజాన్ని చీలుస్తారు, రక్తపాతంతో కూడిన ఘర్షణలను రెచ్చగొడతారు, కుట్రలకు పాల్పడతారు, విద్వేష బీజాలు నాటుతారు, రష్యా అంటే విద్వేషం, దూకుడుతో కూడిన జాతీయవాదం, సాంప్రదాయ కుటుంబ విలువలను నాశనం చేసే దేశంగా చిత్రిస్తారు. పచ్చి అబద్ధాలను ప్రచారంలో పెడతారని ఆయన పేర్కొన్నారు. ప్రజల అభీష్టాలను, వారి హక్కులను నియంత్రించేందుకే అమెరికా, దాని మిత్రపక్షాలు ఈ విధమైన నీచ ప్రచారానికి దిగుతున్నాయని పుతిన్ విమర్శించారు. అంతర్జాతీయ వేదికపై దోపిడీ, హింస, అణచివేతలతో కూడిన వ్యవస్థను అమలు చేయడానికే ఇదంతా అని విమర్శించారు. నాజీలు పిచ్చి, అపవిత్రమైన ఆశయాలు చివరకు ఎలాంటి పర్యవసానాలకు, పరిస్థితులకు దారి తీశాయో వారు మరిచిపోయినట్లు కనిపిస్తోందని పుతిన్ వ్యాఖ్యానించారు. ఈ దుష్ట శక్తిని ఓడించిన వారి గురించి విస్మరించారని అన్నారు. ఉక్రెయిన్‌లో ఘర్షణలను ప్రస్తావిస్తూ పుతిన్ రష్యాపై అసలైన యుద్ధం ఆరంభమైందని అన్నారు. అంతర్జాతీయ తీవ్రవాదాన్ని తుదకంటా ప్రతిఘటిస్తామని చెప్పారు. మన దేశాన్ని విచ్ఛిన్నం చేసి, విధ్వంసం చేయడల్లో, రెండో ప్రపంచ యుద్ధ ఫలితాలను రద్దు చేయడం, అంతర్జాతీయ భద్రతా వ్యవస్థను, అంతర్జాతీయ చట్టాలను పూర్తిగా కాలరాయడం పశ్చిమ దేశాల లక్ష్యంగా వుందన్నారు. ఉక్రెయిన్‌లో పరిస్థితులు పెచ్చరిల్లడానికి అమెరికా దాని మిత్రపక్షాలే కారణమని పుతిన్ స్పష్టంచేశారు. మితిమీరిన అహంకారం, స్వేచ్ఛ



ఇవన్నీ ఇటువంటి విషాదాలకే దారి తీస్తాయన్నారు. ఉక్రెయిన్ ప్రజలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న విపత్తు, వినాశనానికి ఇదే అసలైన కారణమని పుతిన్ స్పష్టం చేశారు. 2014లో దేశంలో జరిగిన కుట్రలో ఉక్రెయిన్ను బందీలుగా మారారని,తమ దారుణమైన స్వార్థపు ఆలోచనలను అమలు చేసుకునేందుకు పశ్చిమ దేశాల చేతుల్లో చిప్‌గా మారారని పుతిన్ విమర్శించారు.

మీ అందరి కల నా కల

- కర్ణాటక ప్రజలకు మోడీ లేఖ



న్యూఢిల్లీ : కర్ణాటక ఎన్నికలు బుధవారం జరగనున్న నేపథ్యంలో ప్రధాని మోడీ ఆ రాష్ట్ర ప్రజలకు మంగళవారం బహిరంగ లేఖ విడుదల చేశారు. 'కర్ణాటకలో గత 38 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న పార్టీ మరోసారి అధికారాన్ని చేజిక్కించుకోలేదు. ఈ చరిత్రను తిరగరాసేందుకు కర్ణాటక ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అక్కడ వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చేందుకు గెలుపే లక్ష్యంగా పెట్టుకుంది. 'కోవిడ్ - 19 మహమ్మారి సమయంలో బిజెపి ప్రభుత్వ హయాంలో సంవత్సరానికి రూ.90 వేల కోట్లకు పైగా కర్ణాటక విదేశీ పెట్టుబడులను పొందింది. అదే గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రూ.30 వేల కోట్లు మాత్రమే విదేశీ పెట్టుబడులను పొందగలిగింది. పెట్టుబడులు, పరిశ్రమలు, ఆవిష్కరణలలో కర్ణాటక నెం.1గా విద్య, ఉపాధి, వ్యవస్థాపకతలో నెం.1గా మార్చాలనుకుంటున్నాం. కర్ణాటకలోని ప్రతి పౌరుడి కల నా కల' అని మోడీ తన బహిరంగ లేఖలో తెలిపారు. 'రాష్ట్రాన్ని నెంబర్ 1 చేయడానికి ఎన్నికల రోజున ఓటు వేయాలి' అని వీడియో సందేశం ద్వారా మోడీ ఆ రాష్ట్ర ప్రజలను కోరారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టి, 40 శాతం అవినీతి ప్రభుత్వంగా ముద్రవేసుకున్న కర్ణాటకలో బిజెపిని గెలిపించేందుకు మోడీ చేస్తున్న యత్నాలు ఫలించవని, తగిన గుణపాఠం చెబుతారని ప్రతిపక్షాలు పేర్కొన్నాయి.

కర్ణాటకలో రూ. 375.61 కోట్లు స్వాధీనం

- గత ఎన్నికల కంటే 4.5 రెట్లు అధికం

న్యూఢిల్లీ : ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న కర్ణాటకలో ఎన్నికల నిబంధనలు అమల్లోకి వచ్చినప్పటి నుంచి మంగళవారం వరకూ రూ. 375.61 కోట్ల విలువైన మద్యం, డ్రగ్స్, ఉచితాలను స్వాధీనం చేసుకున్నారు. ఇది గత అసెంబ్లీ ఎన్నికల్లో స్వాధీనం చేసుకున్న దాని కంటే 4.5 రెట్లు ఎక్కువ. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రూ 83.93 కోట్లు విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో ఎన్నికల నిబంధనలు అమల్లోకి వచ్చిన మార్చి 29 నుంచి మంగళవారం వరకూ ఇడి రూ. 288 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. ఈ వివరాలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించారు.అలాగే రాష్ట్రంలో 81 అసెంబ్లీ నియోజకవర్గాలను 'వ్యయం పరంగా సున్నితమైన' నియోజకవర్గాలుగా గుర్తించినట్లు తెలిపారు. కోలార్ జిల్లాలోని బంగార్‌పేట్ నియోజకవర్గంలో రూ. 4.04 కోట్లను స్వాధీనం చేసుకోవడం ప్రధాన విషయంగా తెలిపారు. బీదర్ జిల్లాలో 100 కేజీల గంజాను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అలాగే అన్ని జిల్లాల్లోనూ మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఓటర్లకు ఉచిత ఆహారం ఆఫర్ చేసిన హోటళ్లు..

- జైల్లో పెడతామని ఇసి హెచ్చరిక

బెంగళూరు: కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల కోలాహలం తుది ఘట్టానికి చేరుకుంది. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా 224 అసెంబ్లీ నియోజకవర్గాలకు పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో కర్ణాటక రాజధాని బెంగళూరు సిటీలోని కొన్ని హోటళ్లు బుధవారం ఓటు వేసేందుకు బయటకు వచ్చే ఓటర్లకు ఉచితంగా ఆహారం అందిస్తామని పేర్కొన్నాయి. ఓటర్లకు ఉచితంగా లేదా రాయితీపై ఆహారం, పానీయాలు ఆఫర్ చేయడం ఎన్నికల నియమావళి ఉల్లంఘన కిందకు వస్తుందని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఏ హోటల్‌లోనైనా అలాంటివి ఆఫర్ చేస్తే హోటల్ యజమానిని అదుపులోకి తీసుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని, అవసరమైతే జైల్లో కూడా పెట్టే అవకాశం ఉందని ఇసి హెచ్చరించింది.

'ది కేరళ స్టోరీ'కి హైకోర్టు స్టే నిరాకరణపై 15న సుప్రీం విచారణ

న్యూఢిల్లీ : ది కేరళ స్టోరీ చిత్ర ప్రదర్శనపై స్టే ఇవ్వడానికి కేరళ హైకోర్టు తిరస్కరించడంపై దాఖలైన పిటిషన్‌పై ఈ నెల 15న విచారించడానికి సుప్రీం కోర్టు మంగళవారం అంగీకరించింది. సుప్రీం కోర్టు దృష్టికి అత్యవసరం వెళ్లాల్సిన అంశాలు వున్నాయంటూ ఈ పిటిషన్‌పై త్వరగా విచారణ జరపాలని సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్‌ను కోరారు. తాత్కాలికంగా స్టే ఇవ్వడానికి కేరళ హైకోర్టు తిరస్కరించినందున అత్యవసరంగా విచారించాల్సి వుందని సిబాల్ కోరారు. మే 5న ఈ చిత్రం విడుదలపై స్టే ఇవ్వడానికి తిరస్కరిస్తూ హైకోర్టు, కళాత్మక స్వేచ్ఛ గురించి నొక్కి చెప్పింది. సమతుల్యత పాటించాల్సిన అవసరం వుందని పేర్కొంది. ట్రైలర్‌ను వీక్షించిన హైకోర్టు ప్రత్యేకంగా ఒక కమ్యూనిటీపై దాడి చేసేలా ఏమీ లేదని పేర్కొంది. వాస్తవ సంఘటనల స్ఫూర్తితో ఈ సినిమా తీశారని, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ సర్టిఫికేషన్ (సిబిఎఫ్‌సి) ఇప్పటికే అనుమతి కూడా ఇచ్చిందని పేర్కొంది. ఈ చిత్రానికి వ్యతిరేకంగా అనేక పిటిషన్లు దాఖలైన నేపథ్యంలో వాటిలో జోక్యం చేసుకోవడానికి ఈ నెల 4న సుప్రీం తిరస్కరించింది. ఈ పిటిషన్ల విషయంలో జాగ్రత్తగా వుండాల్సి వుందని పేర్కొంది. అయినా అంతిమంగా ప్రజలే ఆ సినిమా విలువను నిర్ణయిస్తారని వ్యాఖ్యానించింది.

మణిపూర్‌లో మెరుగుపడుతున్న పరిస్థితులు

- అన్ని జిల్లాల్లో కర్ఫ్యూ సడలింపు

ఇంఫాల్ : రక్తసిక్తమైన అల్లర్లతో అతలాకుతలమైన మణిపూర్‌లో క్రమక్రమంగా పరిస్థితులు మెరుగుపడుతున్నాయి. 11 జిల్లాల్లో మంగళవారం కర్ఫ్యూను సడలించారు. 'రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితి మెరుగుపడుతుంది. గత 24 గంటల్లో అల్లర్లు జరిగినట్లు ఎలాంటి నివేదికలు రాలేదు. దీంతో ఇంఫాల్ పశ్చిమం, ఇంఫాల్ తూర్పుతో పాటు మిగిలిన తొమ్మిది జిల్లాల్లోనూ కర్ఫ్యూను మంగళవారం ఉదయం 5 గంటల నుంచి నాలుగు గంటల పాటు సడలించాం' అని సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. రాష్ట్రంలో కొన్ని రోజుల క్రితం జరిగిన అల్లర్లల్లో 60 మంది మరణించగా, 231 మంది తీవ్రంగా గాయపడ్డారు. 1,700 ఇళ్లను దగ్ధం చేశారు. ఈ హింసాకాండపై ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ మాట్లాడుతూ ఈ అల్లర్లు చాలా దురదృష్టకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారాన్ని ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ.2 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ 25 వేల పరిహారాన్ని అందజేస్తామని తెలిపారు. ఇళ్లు ధ్వంసమైన వారికి రూ.2 లక్షల పరిహారం ఇస్తామని, ఇళ్లను ప్రభుత్వమే మళ్లీ నిర్మించి ఇస్తుందని చెప్పారు. అలాగే ఈ అల్లర్ల సందర్భంగా భద్రతా సిబ్బంది నుంచి 1,041 తుపాకీలను దోచుకెళ్లారని, వీటిలో ఇప్పటి వరకూ 214 తుపాకీలను మాత్రమే తిరిగి స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

బిల్కిస్ బానో కేసును సత్వరమే విచారించండి

- సుప్రీంకోర్టుకు మేధావుల వినతి

న్యూఢిల్లీ : బిల్కిస్ బానో అభ్యర్థనపై సత్వరమే విచారణ జరపాలని పలువురు విద్యావేత్తలు, చరిత్రకారులు, హక్కుల కార్యకర్తలు సుప్రీంకోర్టును కోరారు. ఈ మేరకు వారు ప్రధాన న్యాయమూర్తికి బహిరంగ లేఖ రాశారు. జీవితకాల శిక్ష పడిన 11 మంది ముద్దాయిలను గడువుకు ముందే విడుదల చేయడాన్ని బిల్కిస్ బానో న్యాయస్థానంలో సవాలు చేశారు. సుప్రీంకోర్టు ఇలాంటి కేసులను విచారించడానికి అనుమతించకపోతే ఈ దేశంలోని బాధిత మహిళలు ఎవరిని ఆశ్రయిస్తారని మేధావులు తమ లేఖలో ప్రశ్నించారు. 2002లో గుజరాత్‌లో జరిగిన మత ఘర్షణల సమయంలో 21 సంవత్సరాల గర్భిణి బిల్కిస్ బానోపై 11 మంది కామాంధులు లైంగిక దాడికి తెగబడ్డారు. అంతేకాక 14 మందిని హతమార్చారు. ఈ ఘటనకు సంబంధించి నేరస్తులకు న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. అయితే గత సంవత్సరం ఆగస్టులో రాష్ట్ర ప్రభుత్వం క్షమాభిక్ష విధానం కింద వారిని విడుదల చేసింది.

దిశ మార్చుకున్న 'మోచా'..

న్యూఢిల్లీ: బంగాళాఖాతంలో ఏర్పడిన 'మోచా తుఫాన్' భారతదేశాన్ని ఆందోళనకు గురిచేసింది. ముఖ్యంగా ఒడిశాతో పాటు తూర్పు కోస్తా ప్రాంతాలపై ఈ తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉందని గతంలో భారత వాతావరణ కేంద్రం (ఐఎండి) హెచ్చరించింది. ప్రస్తుతం మోచా తుఫాన్ దిశ మార్చుకుని, మయన్మార్(బర్మా) వైపు కదిలే అవకాశం ఉందని, ఇది గంటకు 148 కిలోమీటర్ వేగంతో 'చాలా తీవ్రమైన తుపాన్'గా మారే అవకాశం ఉందని తాజాగా ప్రకటించింది. ఆగ్నేయ బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ అండమాన్ సముద్రంలో మంగళవారం తెల్లవారుజామున అల్పపీడనం ఏర్పడిందని, ఇది సాయంత్రం నాటికి బలపడి వాయుగుండంగా, ఆ తరువాత మోచా తుఫానుగా మారే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది. శుక్రవారం నాటికి ఇది తీవ్రరూపం దాల్చి గంటకు 148 కిలోమీటర్ల వేగంతో తీవ్రతుపానుగా మారే అవకాశం ఉందని, ఇది యాంగూన్ సమీపంలోని మయన్మార్ తీరం వైపు వెళ్తుందని ఐఎండి మంగళవారం తెలిపింది.



మీ కోసం

కుక్కర్ మూత బోల్ట్ వదులుగా ఉండి ఇబ్బంది పెడుతుంటే బోల్టుకి వెల్లుల్లి రసం అప్లై చేసి బిగించుకుంటే ఊడిపోకుండా గట్టిగా ఉంటుంది.



జీవన సౌరభం

ఎవరైనా మనకిచ్చేది తాత్కాలికమైనది. కృషితో మనం సంపాదించుకునేదే శాశ్వతం.


ఫ్యాషన్





- సిహెచ్. నేహా(పూజిత),
5వ తరగతి,
ప్రగతి బాల విద్యాలయం స్కూలు,
తాడేపల్లి. గుంటూరు జిల్లా.

కనిపించే దేవత



నా జీవితంలో అమ్మగా
వచ్చావు
నాకు అమ్మ ప్రేమను పంచావు
నా జీవితంలో చెల్లిగా వచ్చావు
నాకు నీ సహాయాన్ని అందించావు
నా జీవితంలో అక్కగా వచ్చావు
నా బాధ్యతలన్నీ నీవై చూసుకున్నావు
నీకు నా వందనాలమ్మా...
నా ఆనందంలో నువ్వే అమ్మా
నా ఊపిరిలో నువ్వే అమ్మా
నా ప్రాణము నువ్వే అమ్మా
నా ప్రతి శ్వాసలో నువ్వే అమ్మా
నా గుండె చప్పుడు నువ్వే అమ్మా
నేను అనే పదానికి అర్థం నువ్వే అమ్మా
ఐ లవ్యూ అమ్మా



- కె. హిమసాయి
9వ తరగతి,
యం.తిమ్మాపురం ఆదర్శ పాఠశాల,
మహానంది(మం), నంద్యాల జిల్లా.

త్రెడ్ జువెలరీ నేర్చుకుంటున్నా...

నా పేరు షేక్ కరిష్మా షాజిద బేగం. పదో తరగతి పరీక్షలు రాశాను. పాసయ్యా. సెలవుల్లో ఖాళీగా ఉండకుండా మా పక్కంటి ఆంటీ దగ్గర దారాలతో హారాలు చేసే పనిని నేర్చుకుంటున్నా. ఈ పని ఏకాగ్రతతో చేయాలి. సృజన్మాతకతా పెరుగుతోంది. ఒకవైపు ఆనందంతో పాటు, ఆదాయం కూడా ఉంటుంది. అయితే వేసుకునే వస్త్రాలకు మ్యాచింగ్ అయ్యేలా గాజులు, హారాలు, ఈయిరింగ్స్ చేస్తున్నా. నేను నేర్చుకునే దగ్గరకు చాలామంది యువతులు, మహిళలు వస్తున్నారు. తమతో పాటు చీరలు, డ్రెస్‌లు తెచ్చుకుంటున్నారు. వాటికి తగ్గట్టుగా సిల్క్ త్రెడ్ జువెలరీని ఎంచుకుంటున్నారు. ఎలా ఉండాలో మోడల్స్ చెబుతారు. వాటిని మేము కొద్ది రోజుల్లో తయారుచేసి ఇస్తాం.

పట్టుదారం, పెండెంట్స్‌తో బ్రేస్‌లెట్స్, హారాలు రూపొందిస్తున్నా. బంగారం, వెండి రంగుల పూసలు, రాళ్లు జోడించి చేసే ఈ నగలు చూస్తే బంగారు ఆభరణాలకు ఏ మాత్రం తీసిపోవు. అందుకు మట్టిగాజులే ఆధారం. మట్టి గాజులకు సిల్క్ దారాన్ని చుట్టి పైన రంగురంగుల పూసలు అంటిస్తే చాలు, మహాముచ్చటగా కనిపిస్తాయి. రెండు మూడు గాజులను అతికించి, వాటికి సిల్క్ త్రెడ్ చుట్టి ఆకర్షణీయంగా తయారు చేస్తున్నా. పట్టు, ఫ్యాన్సీ చీరలకు కొంచెం హుందాగా కనిపించేలా నాలుగు నుంచి ఆరు గాజులు అతికించి, పైన వరుసలు వరుసలుగా పూసలు, కుందన్లు అమర్చి గ్రాండ్ లుక్‌ని తెస్తున్నా. మోడ్రన్ డ్రెస్సులకూ నప్పేలా చాంద్‌బాలీ హ్యాంగింగ్స్, బుట్టల కమ్మలు, గొలుసు లాకెట్లు, ఫంకీ జువెలరీ ఇలా పలు రకాల ఆభరణాలను అలంకరించుకోవచ్చు.

ఫ్రెండ్స్! ఈ నగలు ప్రతిఒక్కరూ చేయగలరు. సొంతంగా మీ ఇంట్లో కూడా చేసుకోవచ్చు. బంధువులూ స్నేహితులకు బహుమతిగా ఇచ్చేందుకూ ఇవి చక్కగా ఉంటాయి. ఎంతో చౌక కూడా. కాకపోతే, ఈ నగలను వేరుగా భద్రపరచాలి. నీళ్లు తగులకుండా జాగ్రత్తగా వాడుకుంటే మెరుపు తగ్గకుండా, మన్నికగా ఉంటాయి. ట్రెండీగానూ కనిపిస్తాయి.



- షేక్ షేక్ కరిష్మా
షాజిద బేగం,
యర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా .

నేను గీసిన బొమ్మ





-చింతోజు సహస్ర,
6వ తరగతి,
కామవరపు కోట,
ఏలూరు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

గోదావరిలో ప్లాస్టిక్ తొలగిస్తూ...



గోదావరి నది ఒడ్డున గ్రామాల ప్రజలు ఆ నీరే తాగుతారు. ఒకప్పుడు ఎంతో స్వచ్ఛంగా, తీయగా ఉండే నీరు రాను రాను ఆ రుచి ఉండటం లేదు. అంతేకాదు... కొన్ని ప్లాస్టిక్ పదార్థాలు, రసాయనాలు కలుస్తున్నట్లు నీటి పరీక్షలో తేలాయి. దాంతో 15 ఏళ్ల ఉమశ్రీ ఆ నది జలాలను శుభ్రం చేయాలనుకుంది. చదువుకుంటూనే ఓ వైపు రెండేళ్లుగా గోదారి నదీజలాల శుభ్రత కోసం కృషి చేస్తోంది.

అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం, పొన్నమండ గ్రామానికి చెందిన ఉమాశ్రీ తొమ్మిదవ తరగతి చదువుతోంది. ఆమె తల్లిదండ్రులు విజయ్ కుమార్, సుగుణ దేవి అమెరికాలో నివసిస్తున్నారు. కూతురుకు అన్ని విధాలా సహకరిస్తుంటారు. వారి మద్దతుతో 'యూత్ ఎగైనెస్ట్ వాటర్ పొల్యూషన్' అనే సంస్థను రెండేళ్ల క్రితం స్థాపించారు. దీని ద్వారా ఆమె కోనసీమ ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యలను స్థానిక అధికారులకు తెలియజేస్తుంది. నీటి కాలుష్యం వల్ల తలెత్తే దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తుంది. నీరు కలుషితం చేయొద్దు అంటూ సూచనలు చేస్తుంది. ప్రజలను ఆ దిశగా చైతన్య పరుస్తూ కరపత్రాలు పంచుతోంది. దాంతో పాటు 100 రోజుల నుంచి నది తీరంలో ఉన్న ప్లాస్టిక్ బాటిళ్లను, వ్యర్థాలను తొలగిస్తుంది. అంతేకాదు.. దేశంలో నీటి వనరులు కలుషితం అవుతున్నాయని, వాటిని తాగిన ప్రజలు రకరకాల రోగాల బారిన పడుతున్నారని గ్రహించి.. వాటి శుభ్రం చేయడమే తన భవిష్యత్తు లక్ష్యంగా పెట్టుకుంది.

గోదావరి నది దగ్గర్లోనే ఉన్నా తన ఊరిలోకి తీవ్రమైన నీటి కొరత సమస్య ఉంది. దాంతో నీరు కొనుగోలు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. దీనిని నుంచి బయటపడేందుకు ఆమె ఈ కార్యాచరణకు పూనుకుంది. అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పరిష్కారం చూపలేదు. చివరికి ఉమాశ్రీనే ఊరిలో అక్కడక్కడ నీటి గుంతలు తవ్వించింది. గోదావరి నదిపై 100కి పైగా క్లీనప్ డ్రైవ్‌లను నిర్వహించింది. సామాజిక, పర్యావరణ న్యాయం కోసం ఆమె చేస్తున్న ఈ కృషి- తోటి పిల్లలు, యువతలో బాధ్యతాయుత స్ఫూర్తిని నింపుతుంది. పర్యావరణ పట్ల తనకు ఉన్న అభిరుచితో భవిష్యత్తులో ఇంజినీరింగ్ కావాలనుకుంటుంది. దాంతో వినూత్నమైన పద్ధతులతో, మురుగునీటిని సమర్థవంతంగా శుద్ధి చేసే మిషనరీస్ తయారీకి పూనుకుంటానని చెబుతోంది.



కాటన్ దుస్తులే హాయి

వేవికాలంలో ఎండ బారి నుంచి తట్టుకునేందుకు కాటన్ దుస్తులు ఎంతో అనువైనవి. నైలాన్, సింథటిక్, సిల్కు, నల్లని దుస్తులు చెమటను పీల్చుకోవు. దీంతో ఉష్ణోగ్రత అధికమై చర్మవ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉంది. చిన్నారులపై ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. పిల్లల ఆరోగ్యరీత్యా జాగ్రత్తలు తీసుకుంటూ.. కాటన్, ఖద్దర్, పలచగా ఉండి శరీరానికి గాలి తగిలే దుస్తులు వాడాలి. ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలి.

- బయట పనులకు వెళ్లే వారు వదులుగా ఉండే దుస్తులు ధరించడం మంచిది. పిల్లలకు వేసే జుబ్బాలు, లంగోటీలు కూడా రోజు ఆరవేస్తూ ఎప్పటికప్పుడు మారుస్తూ ఉంటే చంటి పిల్లలు చక్కగా ప్రశాంతంగా ఉంటారు.
- మనం వేసుకోబోయే దుస్తుల్లో ముందుగా టాల్కం పౌడర్ చల్లుకుని వేసుకుంటే చెమట వల్ల కలిగే దుర్వాసన రాదు. సాధ్యమైనంత వరకు ఖద్దరు, పైజామా, కుర్తాలు దుస్తుల్ని వాడటం మంచిది. ఖద్దరు ప్రకృతి సహజమైనవి. కాబట్టి చర్మానికి మేలు. చెమట పోయదు. గాలి బాగా తగులుతుంది. శరీరం నుంచి వాసన రానివ్వదు.
- గర్భిణులు వీలైనంత మేరకు వదులు దుస్తులనే ధరించాలి. అవి కూడా మెత్తగా, సౌకర్యవంతంగా ఉండేలా చూసుకోవాలి. ఈ దుస్తుల్లో లైట్ కలర్ దుస్తులు అయితే ఎంతో మంచిది. డార్క్ కలర్ దుస్తులు త్వరగా వేడిని గ్రహిస్తాయి.
- ఎండలో వెళ్ళడం తప్పదు అనుకున్నప్పుడు తప్పనిసరిగా స్కార్ఫ్‌ను కానీ, గొడుగు కానీ ఉపయోగించాలి. వేసవి దుస్తులు మరీ వదులుగా లేక బిగుతుగా లేకుండా తగినట్లు ఉండాలి. దీనివల్ల శరీరానికి గాలి తగిలి చెమట పట్టటం తగ్గటమే గాక పట్టిన చెమటను దుస్తులు ఎప్పటికప్పుడు పీల్చుకోవటం సాధ్యమవుతుంది.
- పగటి ఉష్ణోగ్రతలను తట్టుకోవాలంటే లేత రంగు దుస్తులు మంచిది. వీటిలో లేత నీలం, లేత గోధుమ రంగు, లేత గులాబీ రంగులైతే మరీ మంచిది. సాయంత్ర వేళలో నారింజ, ముదురు నీలం, చాక్లెట్ బ్రౌన్ రంగులు ఎంపిక చేసుకోవచ్చు.
- మహిళలు లైట్ ప్రింటెడ్ కాటన్ దుస్తులు అయితే బాగుంటాయి. పగటి ఎండధాటికి నిలిచి, చెమటను పీల్చుకొనే లినన్ కాటన్, ఆర్గంజ, వంటివి మంచివి. సాయంత్రం వేళ కశ్మీరీ సిల్క్, మట్కా సిల్క్, క్రేప్ సిల్క్ వంటివైతే సౌకర్యంగా ఉండటంతో బాటు అందంగానూ కనిపిస్తారు.





'ఖుషీ' ఫస్ట్ సింగిల్ రిలీజ్

హీరో విజయ్ దేవరకొండ, సమంత నటిస్తున్న చిత్రం 'ఖుషీ'. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. రోమ్-కామ్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా సెప్టెంబర్‌లో విడుదల కానుంది. తాజాగా మేకర్స్ ఈ సినిమా ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. 'నా రోజా నువ్వే..' అంటూ సాగే బ్యూటిఫుల్ మెలోడీ ప్రేక్షకులను తెగ ఆకట్టుకుంది. హేషమ్ అబ్దుల్ స్వర పరిచిన ఈ పాట కొత్తగా ఉంది. హేషమ్ పాటను ఆలపించాడు. ఈ పాటకు శివ నిర్వాణ సాహిత్యం అందించడం విశేషం. ముస్లింగా సమంత ఆకట్టుకుంటుంది. ఇక కాశ్మీర్ అందాలను కూడా ఈ పాటలో చూపించారు. కాశ్మీర్ బ్యాక్‌గ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తుంది. ఈ చిత్రం పాన్ ఇండియా లెవల్లో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

జూన్ 2న 'అహింస'




ప్రొడ్యూసర్ సురేష్ బాబు రెండో కొడుకు, రానా దగ్గుబాటి తమ్ముడు అభిరామ్ 'అహింస' సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తున్నాడు. తేజ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తయి సంవత్సరం అయ్యింది. కారణాలేంటో తెలియదు కానీ, రిలీజ్ వాయిదా పడుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ సినిమా విడుదల తేదిని ప్రకటించారు. మంగళవారం అభిరామ్ బర్త్‌డే సందర్భంగా మేకర్స్ కొత్త రిలీజ్ డేట్‌ను వెల్లడించారు. జూన్ 2న విడుదల చేస్తున్న పోస్టర్ విడుదల చేశారు. యాక్షన్ లవ్‌స్టోరీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా టీజర్‌లు, ట్రైలర్లు ఎప్పుడో విడుదలయ్యాయి. ఇప్పటి నుంచే ప్రమోషన్‌లు స్టార్ట్ చేయాలనుకుంటున్నారు. హీరోయిన్‌గా గీతికా తివారి నటించింది. ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్ పతాకంపై పి. కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మించాడు. ఆర్. పీ పట్నాయక్ సంగీంత అందించిన ఈ సినిమాను సురేష్ బాబు రిలీజ్ చేయబోతున్నాడు.



మే 15న మూడో సాంగ్

ఆనంద్ దేవరకొండ హీరోగా నటిస్తోన్న సినిమాల్లో ఒకటి 'బేబి'. హృదయ కాలేయం ఫేం సాయిరాజేశ్ డైరెక్ట్ చేస్తున్నాడు. వైష్ణవి చైతన్య ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. విరాజ్ అశ్విన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన రెండు పాటలకు మంచి స్పందన వస్తోంది. కాగా ఇప్పుడు 'ప్రేమిస్తున్నా...' అంటూ సాగే మూడో సాంగ్‌ను మే 15 లాంచ్ చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రానికి విజయ్ బల్గానిన్ సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే విడుదలైన బేబి టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రాన్నిమాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్‌కేఎన్ నిర్మిస్తున్నారు.

పరుశురాం, విజయ్ కాంబోలో



ఐదేళ్ల క్రితం వచ్చిన 'గీతా గోవిందం' చిత్రం గొప్ప ప్రేక్షకాదరణ పొందింది. విజయ్ దేవరకొండ ఈ సినిమాతో ఫ్యామిలీ ఆడియెన్స్‌కు దగ్గరయ్యాడు. దర్శకుడు పరుశురాం పెట్ల కాంబోలో మరో చిత్రం తీయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. మంగళవారం విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఈ విషయాన్ని దర్శక నిర్మాత దిల్ రాజు వెల్లడించాడు. ఇది గీతా గోవిందం సీక్వెలా.. లేదంటే కొత్త కథా అనేది తెలియాల్సి ఉంది. ఈ సందర్భంగా ఓ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశాడు. 'VD13' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కబోయే ఈ సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులలో బిజీగా ఉంది. త్వరలోనే షూటింగ్ మొదలు పెట్టనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

చిరంజీవితో నటించాలని..



నటి ప్రియమణి, హీరో నాగ చైతన్య సినిమాలో కీలకపాత్రలో నటించింది. వెంకట్ ప్రభు దర్శకత్వంలో తీసిన 'కస్టడీ'లో ప్రియమణి ముఖ్యమంత్రి పాత్రలో కనిపించనుంది. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడారు. 'కస్టడీ లాంటి సినిమాలో నటించడం ఆనందంగా ఉంది. వెంకట్ ప్రభు చాలా టాలెంటెడ్ దర్శకుడు. ప్రతి సన్నివేశాన్ని వివరంగా చెబుతారు. చైతన్యతో మొదటిసారి కలిసి నటించా. మా కాంబినేషన్ కచ్చితంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇక తెలుగులో ఉన్న అగ్ర హీరోలందరితో నేను వర్క్ చేశాను. బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున అందరి సినిమాల్లోనూ నటించాను. కానీ చిరంజీవి గారితో ఒక్క సినిమా కూడా చేయలేదు. ఆయనతో కలిసి నటించాలని ఉంది' అంటూ తన మనసులో కోరికను బయట పెట్టింది ప్రియమణి. ఇక ఈ సినిమా మే 12న ప్రేక్షకుల ముందుకు రానుంది.

శివాలెత్తిన సూర్యకుమార్

- బెంగళూరుపై ఏడు వికెట్ల తేడాతో ముంబయి గెలుపు
- ప్లే-ఆఫ్ ఆశలు సజీవం



ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సూర్యకుమార్ యాదవ్

ముంబయి: ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్-16లో ముంబయి ఇండియన్స్ ప్లే-ఆఫ్ ఆశలు సజీవం చేసుకుంది. మంగళవారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)పై ఆరు వికెట్ల తేడాతో గెలిచి 12 పాయింట్ల పట్టికలో మూడోస్థానానికి ఎగబాకింది. వాంఖడే వేదికగా జరిగిన మ్యాచ్‌లో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 199పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. ఛేదనలో ముంబయి జట్టు 16.3ఓవర్లలో కేవలం 4వికెట్లు కోల్పోయి 200పరుగులు చేసి ఘన విజయం సాధించింది. తొలుత బెంగళూరు 13పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో డుప్లెసిస్, మ్యాక్స్‌వెల్ అర్ధసెంచరీలతో కదం తొక్కారు. డుప్లెసిస్ 41 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 65 పరుగులు చేయగా... మ్యాక్స్ వెల్ 33 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లతో 68 పరుగులు కొట్టాడు. వీరిద్దరూ అవుటయ్యాక దినేశ్ కార్తీక్ 18 బంతుల్లో 4 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 30 పరుగులు చేశాడు. ఓసారి లైఫ్ లభించడంతో దాన్ని సద్వినియోగం చేసుకున్న ఈ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ వీలైనన్ని పరుగులు జోడించాడు. ముంబయి ఇండియన్స్ బౌలర్లలో జాసన్ బెహ్రెన్‌డార్ఫ్‌కు మూడు, కామెరాన్ గ్రీన్, క్రిస్ జోర్డాన్, కుమార్ కార్తికేయకు ఒక్కో వికెట్ దక్కాయి. ఛేదనలో ముంబయి జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ(7) నిరాశపరిచినా.. ఇషాన్ కిషన్(42), సూర్యకుమార్ యాదవ్(83; 35బంతుల్లో 7ఫోర్లు, 6సిక్సర్లు) రాణించాడు. వధేరా(52నాటౌట్; 34బంతుల్లో 4ఫోర్లు, 3సిక్సర్లు) ముంబయి గెలుపులో కీలకపాత్ర పోషించారు. హసరంగ, వ్యాషక్‌కు రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సూర్యకుమార్ యాదవ్‌కు లభించింది.

ఆర్చర్ ఔట్.. జోర్డాన్ ఇన్..

ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పేస్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ ఆ జట్టుకు దూరం అయ్యాడు. ఈ సీజన్‌లోని మిగతా మ్యాచ్‌లకు అతను అందుబాటులో ఉండడం లేదని ముంబయి ఇండియన్స్ ట్వీట్ చేసింది. ఆర్చర్ స్వదేశానికి వెళ్తున్నట్లు, ఈసిబి పర్యవేక్షణలో ఆర్చర్ గాయానికి చికిత్స కొనసాగుతుందని ఆ ట్వీట్‌లో పేర్కొంది. ముంబయి ఇండియన్స్ రూ.2 కోట్లు కొనుగోలు చేసింది.

పాయింట్ల పట్టిక

ఫ్రాంచైజీ	మ్యా	గె	ఓ	ర	పా	నె.ర.
గుజరాత్	11	8	3	0	16	+0.95
చెన్నై	11	6	4	1	13	+0.40
ముంబయి	11	6	5	0	12	-0.25
లక్నో	11	5	5	1	11	+0.29
రాజస్తాన్	11	5	6	0	10	+0.38
బెంగళూరు	11	5	6	0	10	-0.34
పంజాబ్	10	5	5	0	10	-0.47
కోల్‌కతా	10	4	6	0	8	-0.10
హైదరాబాద్	10	4	6	0	8	-0.47
ఢిల్లీ	10	4	6	0	8	-0.52

మ్యా:మ్యాచ్‌లు; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర: నెట్‌రన్‌రేట్

ఐపిఎల్‌లో నేడు..
ముంబయి × బెంగళూరు
(వేదిక: ముంబయి; రా.7.30గం॥లకు)

క్వార్టర్స్‌కు నిషాంత్, దీపక్

ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్



తస్కెంట్(ఉజ్బెకిస్తాన్): ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌లో మరో ఇద్దరు బాక్సర్లు క్వార్టర్‌ఫైనల్లోకి దూసుకెళ్లారు. మంగళవారం జరిగిన ప్రి క్వార్టర్‌ఫైనల్ 51కిలోల విభాగంలో దీపక్ భోరియా, 71కిలోల విభాగంలో నిషాంత్ దేవ్ ప్రత్యర్థులను చిత్తుచేశారు. దీపక్ భోరియా 5-0పాయింట్ల తేడాతో చైనాకు చెందిన జీమో జంగ్‌పై విజయం సాధించాడు. దీపక్ తొలిరౌండ్‌నుంచే ప్రత్యర్థిపై బలమైన పంచ్‌లతో ఎదురుదాడికి దిగాడు. ఇక రెండోరౌండ్ ప్రారంభంలో కొంత డిఫెన్స్ మోడ్‌లోకి వెళ్లినా.. చివర్లో ఎడమచేతి హుక్స్‌ను ఉపయోగించాడు. ఇక మూడోరౌండ్‌లో దీపక్.. జంగ్‌పై మరింత దూకుడు పెంచి పాయింట్లను రాబట్టాడు. ఇక నిషాంత్ దేవ్ ప్రి క్వార్టర్స్‌లో పాలస్తీనాకు చెందిన ఫొఖాహ్‌పై సునాయాసంగా విజయం సాధించాడు. బుధవారం జరిగే క్వార్టర్‌ఫైనల్లో నిషాంత్ దేవ్.. క్యూబాకు చెందిన ఫోర్జ్ కూలర్‌తో తలపడనున్నాడు. ఇక 54కిలోల విభాగంలో సచిన్ సివాచ్ టాప్‌సీడ్, కజకిస్తాన్‌కు చెందిన ముఖమ్మద్ సబైర్ఖాన్ చేతిలో 0-5పాయింట్లతోతో ఓటమిపాలయ్యాడు.

సౌదీ అరేబియా క్లబ్‌తో మెస్సీ ఒప్పందం



దుబాయ్: అర్జెంటీనాకు ఫిఫా ప్రపంచకప్ అందించిన లియోనల్ మెస్సీతో కాంట్రాక్టు కుదుర్చుకునేందుకు క్లబ్స్ పోటీ పడుతుంటాయి. సౌదీ అరేబియాకు చెందిన ఓ క్లబ్‌తో మెస్సీ ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. సౌదీ ఫుట్‌బాల్ క్లబ్, మెస్సీ మధ్య కాంట్రాక్టు కుదిరిందని అతడి సన్నిహితులు ఏజెన్సీ ఫ్రాన్స్ ప్రెస్(ఏఎఫ్‌పి) వార్తా సంస్థతో చెప్పారు. అదే నిజమైతే మెస్సీ ఏడాదికి రూ.3,300 కోట్లు సంపాదించనున్నాడు. ప్రస్తుతం మెస్సీ జర్మనీకి చెందిన పీఎస్‌జీ క్లబ్ తరఫున ఆడుతున్నాడు. ఈ ఏడాది జూన్ 30 అతడి కాంట్రాక్ట్ ముగియనుంది. దాంతో, ఈసారి కొత్త క్లబ్‌కు ఆడాలని మెస్సీ అనుకుంటున్నాడట. ఖతార్ వేదికగా జరిగిన ఫిఫా ప్రపంచకప్ తర్వాత మెస్సీ, రొనాల్డో, ఎంబాపే, నెయ్‌మర్ వంటి స్టార్లంతా సౌదీ అరేబియాలో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడారు. మెస్సీ, ఎంబాపే, నెయ్‌మర్ పీఎస్‌జీ తరఫున, రొనాల్డో అల్ నస్రీ క్లబ్ తరఫున బరిలోకి దిగిన విషయం తెలిసిందే.

నితీశ్ రాణాకు జరిమానా

కోల్‌కతా: కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు కెప్టెన్ నితీశ్ రాణా జరిమానాకు గురయ్యాడు. సోమవారం పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్ సందర్భంగా స్లో ఓవర్ రేట్‌కుగాను రూ.12 లక్షల జరిమానా విధించారు. దాంతో కలిపి ఈ సీజన్‌లో ఇప్పటివరకు బిసిసిఐకి వచ్చిన స్లో ఓవర్ రేట్ జరిమానాల మొత్తం రూ.1.08 కోట్లకు చేరింది. నితీశ్ రాణా కంటే ముందు ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్, బెంగళూరు మూడుసార్లు రూ.12 లక్షల చొప్పున జరిమానాలు చెల్లించారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68